ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
18-1-2023 బుధవారం సంపుటి : 28 సంచిక : 348, పేజీలు : 12 వెల : 6.50

ఆర్టీసీకి లాభాల పండుగ 3లో
నకిలీ డాక్యుమెంట్లతో మోసం చేసే ముఠా గుట్టురట్టు 6లో



## నడ్డా సారధ్యంలోనే లోక్‌సభ ఎన్నికలకు..

**నడ్డా పదవీకాలం యేడాది పొడిగించిన బిజెపి జాతీయ కార్యవర్గం తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదం**

న్యూఢిల్లీ, జనవరి 17: భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడుగా జెపి నడ్డానే కొనసాగిస్తూ బిజెపి కార్యవర్గ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. 2024 జూన్‌వరకూ అధ్యక్షుడుగా జెపి నడ్డానే కొనసాగుతారని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. పార్టీ జాతీయ కార్యవర్గసమావేశం రెండోరోజుసందర్భంగా షా మాట్లాడుతూ రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఈప్రతిపాదనను తీసుకురాగా నడ్డా పదవీకాలాన్ని పొడిగించేందుకు పార్టీ కార్యవర్గ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. రానున్న తొమ్మిదిరాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు, వచ్చే యేడాది రానున్న పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఇప్పటికిప్పుడు ≫2

# అన్ని గ్రామాలకు ఇంటర్నెట్

## పట్టణాలకు దీటుగా సాంకేతిక సదుపాయాలు

## దాదాపు 13 వేల పంచాయతీల్లో వైఎస్సార్ విలేజి డిజిటల్ లైబ్రరీలు: సీఎం జగన్



**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు ఇంటర్నెట్, పట్టణాలకు దీటుగా సాంకేతిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.సాంకేతికంశాలపై ఇకపై గ్రామాలు పటణాలపై ఆధారపడే పరిస్థితి ఉండదన్నారు.అనుకున్న నిర్దేశిత వ్యవధిలో డిజిటల్ లైబ్రరీలను పూర్తి చేయాలని అధికారులకు సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.డిజిటల్ లైబ్రరీల నిర్మాణంతో వర్క్ ఫ్రమ్ హోమ్ సాధ్యమగుతుందన్నారు.అవసరమైన చోట్ల డిజిటిల్ లైబ్రరీలను నిర్మించాలని సూచించారు.వైఎస్సాఆర డిజిటల్ లైబ్రరీలపై సీఎం జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.సంబంధిత అధికారులతో ఆయన మాట్లాడి వివరాలు తీసుకున్నారు. వివిధ.సంక్షేమ కార్యక్రమాలపై సంబంధిత అధికారులతో సమీక్షలు నిర్వహించడమే కాకుండా తరచు వారితో సీఎం జగన్ సమన్వయం అవుతారు.ఈ సందర్భంలో సీఎం జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ సాంకేతికం ఇబ్బందులుంటే వాటిని వెంటనే సరి చేసుకోవాలన్నారు.డిజిటలక్ష లైబ్రరీల నిర్మాణ పనుల్లో పురోగతిని సీఎం ఆరా అనుసరించి అధికారుల గ్రామీణగ్రంథాలయాల్లో డిజిటలైజేషన్‌పై సమాచారం వివరించారు. ఫేజ్-1లో 4,530 గ్రామాల్లో లైబ్రరీల ఏర్పాటు లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు వెల్లడించారు. అంతవరకు బాగానే ఉందని వీటి ప్రగతి ఎంతవరకు వచ్చిందని అధికారులను సీఎం జగన్ కోరారు. తొలిదశలో నిర్మిస్తున్న లైబ్రరీలకు అవసరమైన నెట్ కనెక్టవిటీ చివరి దశకు వస్తుందని అధికారుల నివేదికనే ఉటంకిస్తూ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.తొలి దశలో నిర్మిస్తున్న లైబ్రరీలకు అవసరమైన నెట్ కనెక్టివిటీ ఫిబ్రవరి 2022 నాటికి పూర్తవుతుందన్నారు.ఈ ఏడాది జూన్ నాటి కల్లా తొలిదశ పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులు సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.డిజిటల్ లైబ్రరీల నిర్మాణంతో వర్క్ ఫ్రమ్ హోం సాధ్యమగుతుందన్నారు.ప్రతి డిజిటల్ లైబ్రరీలో డెస్క్‌టాప్.యూపీఎస్, ఇంటరె్నట్ కనెక్షన్‌తో పాటుగా డెస్క్‌టాప్ టెబుల్స్,సిస్టం చెయిర్స్,ఫ్యాన్లు ,ట్యూబ్‌లైట్లు, ఐరన్ ర్యాక్స్ ఏర్పాటు చేయాలన్నారు.ఫేజ్-1లో మిగిలిపోయిన డిజిటల్ లైబ్రరీలు నిర్మాణాలను పేజ్-2లో నిర్మిస్తారన్నారు,సీఎం జగన్మోహనరెడ్డి అధికారులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 12.979 పంచాయతీల్లో వైఎస్సార్ విలేజీ డిజిటల్ లైబ్రరీలు నిరా్మణం చేపడుతున్నామన్నారు. తొలివిడతలో 4530 విలేజీ డిజిటల్ లైబ్రరీల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.వీటి ఏర్పాటు,నిర్మాణ ప్రగతి గురించి అధికారుల నుంచి సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.విలేజీ డిజిటల్ లైబ్రరీకి బ్యాండ్ విడ్త్ ఇంటర్నెట్ వ్యవస్థను ఏర్పాటు చేయడం వలన తాజా వస్తున్న టెక్నాలజీని వినియోగించవచ్చునన్నారు. అనంతపురం, చిత్తూరు, విశాఖపట్టణంతో పాటుగా తూర్పుగోదావరి జిల్లాలో డిజిటల్ లైబ్రరీల నిర్మాణంపై దృష్టి పెట్టాలని అధికారులకు సీఎం జగన్ సూచనలు చేసారు.ఈ నాలుగు జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక దృష్టిని పెట్టాలన్నారు. జనవరి ఆఖరు నాటికి తొలిదశ డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటుకు నిర్మాణాలు పూర్తవుతాయనే నివేదికను ఇచ్చిన అధికారులుకు ఆయన పలు సూచనలు చేసారు.లైబ్రరీలు పూర్తయ్యే సమయంలో కంప్యూ టర్లు, ప్రింటర్లు,స్కానరులతో పాటుగా ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలన్నారు.ప్రతి డిజిటల్‌లైబ్రరీలో డెస్క్‌టాప్ కంప్యూటర్ పరికరాలతోను,సిస్టం,ప్లాస్టిక్ చైర్లు.ఫ్యాన్లు, ట్యూబులైట్లు,ఐరన్ రాక్స్,పుస్తకాలు, మేగజైన్లు తప్పని సరి అంశంగా ఉండాలన్నారు. గామీణ సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు.సచివాలయ వ్యవస్థ ఉత్తమ సేవలందిస్తున్న ఇతర ఉద్యోగులను ప్రభుత్వం గుర్తించి తగిన రీతిలో ప్రోత్సహిస్తుందన్నారు.పల్లెల ప్రగతికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ చేపడుతున్న ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులకు కచ్చితంగా అందించే దిశలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తోందన్నారు.ఇందులో భాగంగానే క్షేత్రస్థాయి కార్యచరణ ప్రణాళికనుఅమలుచేస్తోంది. ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రతిసంక్షేమ కార్యక్రమాలపై అమలు, ≫2

# 'షార్'లో ఏం జరుగుతోంది?

## ఒకవైపు ఎన్నెన్నో గ'ఘన' విజయాలు
## మరోవైపు అంతుచిక్కని ఆత్మహత్యలు
## భద్రతా దళాల్లో భయంభయం
## వరుస సంఘటనలతో పోలీసులకు సవాల్



**శ్రీహరికోట (తడ), జనవరి 17 ప్రభాతవార్త:** అంతరిక్ష ప్రయోగాలు, పరిశోధనలతో అంతర్జాతీయ ఖ్యాతి పొందిన షార్ కేంద్రంలో అసలు ఏం జరుగుతోంది. షార్‌ను కంటికి రెప్పలా చూసుకునే కేంద్ర పారిశ్రామిక భద్రత దళాలలో వరుస ఆత్మహత్యలు పలు అనుమానాలు కలిగిస్తున్నాయి. శ్రీహరికోటలో రాకెట్ ప్రయోగ కేంద్రం ఏర్పడిన తర్వాత రెండురోజుల్లో ఇద్దరు జవాన్లు వేర్వేరు సంఘటనలలో ఆత్మహత్యలు చేసుకున్నారు. వీరిలో ఒకరు చెట్టుకు ఉరేసుకోగా, మరొకరు సర్వీసు రివాల్వర్‌తో కాల్చుకొని చనిపోయారు. ఈ రెండు సంఘటనలు షార్ నిషిద్ధ ప్రాంతంలో కాకుండా అంతో ఇంతో జనసంచారం ఉన్న చోటే జరగడం పలువురిని భయభ్రాంతులకు గురిచేస్తోంది. షార్‌లోని రద్దీ ప్రాంతం జీరోపాయింట్‌కు సమీపంలో చత్తీస్‌ఘడ్‌కు చెందిన చింతామణి అనే యువకుడు చెట్టుకు ఉరేసుకొని మృతిచెందాడు. ఆ శవాన్ని శ్రీహరికోట పోలీసులు స్వాధీనం చేసుకొని పోస్టుమార్టంకు తరలించేలోగానే మరో సంఘటన దిగ్భ్రాంతి కలిగించింది. సిఐఎస్‌ఎఫ్ ఎస్‌ఐ వికాస్‌సింగ్ షార్ మెయిన్‌గేటు వద్ద రివాల్వర్‌తో కాల్చుకొని చనిపోయాడు. ఈ సంఘటనలలో ఒకటి సంక్రాంతి పండగ రోజు జరగ్గా, మరొకటి కనుమ రోజు జరిగింది. మంగళవారం షార్‌తో పాటు సమీప గ్రామాలు, సూళ్లూరుపేట పట్టణంలో ఈ ఆత్మహత్యల సంఘటనలపై చర్చోపచర్చలు సాగుతున్నాయి. ఆత్మహత్య చేసుకున్న వికాస్‌సింగ్ శవానికి ఇంకా పోస్టుమార్టం జరగలేదు. ఉత్తరప్రదేశ్ నుంచి ఆయన కుటుంబ సభ్యులు వచ్చిన తర్వాత పోస్టుమార్టం చేసి శవాన్ని అప్పగించే అవకాశం ఉంది. అంతకుముందు చెట్టుకు ఉరేసుకున్న సిఐఎస్‌ఎఫ్ జవాన్ చింతామణి కుటుంబ సమస్యలతోనే మరణించాడని కొందరు అంటున్నారు. ఈ జవాన్ తల్లిదండ్రులు గత నెలలోనే మృతిచెందారని, సోదరుడు రోడ్డు ప్రమాదానికి గురయ్యాడని సహచరులు అంటున్నారు. ఇటీవలే పెళ్లిసంబంధం కూడా కుదిరినట్లు చెపున్నారు. కుటుంబ సభ్యులు క్రమేణా దూరమవడం, బాధలు ఎవరితోనూ పంచుకునే అవకాశం లేని కారణంగా చింతామణి మనోవ్యథతో ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని షార్‌లో కథనాలు వినిపించాయి. అయితే అదే సమయంలో ఎస్‌ఐ క్యాడర్‌లో కొంత ఉన్నత స్థితిలో ఉద్యోగం చేస్తున్న వికాస్‌సింగ్ మరణం అందరినోటా సస్పెన్స్‌గా ఉంది. కేవలం 33 ఏళ్ల వయస్సు ఉన్న ఈ ఎస్‌ఐ నవంబర్‌లోనే షార్‌కు బదిలీపై వచ్చారు. అంతకుముందు పనిచేసిన చోట కొన్ని సమస్యలు ఉన్నాయని, ఈ కారణంగానే షార్‌కు కుటుంబ సభ్యులు ఇప్పటిదాకా రాలేదని సమాచారం. భార్య, ముగ్గురు పిల్లలు ఉన్న వికాస్ సింగ్ సైతం కుటుంబ సమస్యలతోనే మృతి చెంది ఉంటారని కొందరు అంటున్నప్పటికీ దాన్ని ఖండిస్తున్న వారూ లేకపోలేదు.

**షార్ లోపల సకల సౌకర్యాలు:** శ్రీహరికోటలో కేంద్ర పారిశ్రామిక దళాలు గత ఆరు దశాబ్దాలుగా కాపలా కాస్తూనే ఉన్నారు. ఎంతో శిక్షణ పొంది ధైర్య సాహసాలతో ఇక్కడ విధులు నిర్వహించడానికి వస్తుంటారని అందరూ నమ్ముతున్నారు. శ్రీహరికోటలో వివిధ ప్రయోగ, పరిశోధన కేంద్రాలతో పాటు విశాలమైన షార్ అడవులు, అటు సముద్ర తీరం, ఇటు పులికాట్ తీరాలలో గస్తీ కాస్తుంటారు. ప్రత్యేకించి రాకెట్ ప్రయోగసమయాలలో మొదటి, రెండవ గేట్లలో కూడా నిశితంగా తనిఖీలు చేస్తారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ≫2



## విద్యుత్ ఛార్జీలపై ప్రజాభిప్రాయ సేకరణ

### 19నుంచి మూడు రోజుల పాటు వర్చువల్ పద్ధతిలో కార్యక్రమం

### ఎపిఇఆర్సీ చైర్మన్ జస్టిస్ సివి నాగార్జునరెడ్డి

**విశాఖపట్నం, జనవరి 17, ప్రభాతవార్త:** విద్యుత్తు ఛార్జీల ప్రతిపాదనలపై ఈనెల 19 నుంచి ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్త్ నియంత్రణ మండలి (ఏపీ ఈఆర్సీ) వర్చువల్ పద్ధతిలో నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సీవి నాగార్జునరెడ్డి తెలిపారు. ఎస్పీడీసీఎల్, సీపీడీసీఎల్, ఈపీడీసీఎల్ మూడు విద్యుత్తు పంపిణీ సంస్థలకు సంబంధించిన అధికారులు విశాఖపట్నం నుంచే పాల్గొంటారన్నారు. ఎపీఈఆర్సీ ఆధ్వర్యంలో మంగళవారం నమూనా ప్రజాభిప్రాయ సేకరణలో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డిస్కమ్‌ల సిఎండిలకు సూచించారు. ఎక్కువ ≫2

# దావోస్‌పై చంద్రబాబు మాట్లాడడమా?

## సదస్సుకు ఆహ్వానం లేదంటూ తప్పుడు ప్రచారం

### జగన్మోహన్‌రెడ్డి కార్యదీక్ష, పట్టుదల చూసే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయి

### రాష్ట్రపరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్

**విశాఖపట్నం, జనవరి 17, ప్రభాతవార్త:** దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆహ్వానం అందలేదంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు చేస్తున్న ప్రచారాన్ని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తిప్పికొట్టారు. మంగళవారం స్థానిక సర్క్యూట్ హౌస్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ దావోస్ సదస్సులో పాల్గొనాలంటూ దావోస్ సదస్సుకి నవంబర్ 25వ తేదీనే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ఆహ్వానం అందిందని అందుకు సంబంధించిన లేఖ ప్రతిని మీడియాముందుంచారు.గత ఏడాది దావోస్ సదస్సుకు హాజరైన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో వైద్య రంగంలో తీసుకువస్తున్న సంస్కరణలు గురించి ప్రపంచ దేశాలకు తెలిసేలా చేశారని అమర్నాథ్ అన్నారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్మెంట్, గ్రీన్ ఎనర్జీ గురించి కూడా వరల్డ్ ఎకానమిక్ ఫోరంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వివరించిన తీరును ప్రపంచదేశాల నుంచి వచ్చిన పలువురు పారిశ్రామిక వేత్తలు అభినందించారని ఆయన చెప్పారు. ఈ ఏడాది మార్చిలో విశాఖలో నిర్వహించనున్న



గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సుకు ప్రపంచంలోని పారిశ్రామిక దిగ్గజాలను ఆహ్వానించాలన్న ఉద్దేశ్యంతో జగన్మోహన్‌రెడ్డి ఉన్నారని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాల్సిన నేపథ్యంలోనే దావోస్ సదస్సుకు వెళ్లలేదని మంత్రి అమర్నాథ్ స్పష్టం చేశారు. దావోస్ వెళ్లి తాను చాలా ఘనత సాధించానని చెప్పుకుంటున్న చంద్రబాబునాయుడు ఆ సదస్సులో మాట్లాడమని నిర్వాహకులు ఎప్పు డైనా ఆహ్వానించారు. అని అమర్నాథ్ ప్రశ్నించారు. మన రాష్ట్రం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి పక్క రాష్ట్రాలు,పక్కదేశాలు కూడా ≫2

# జిఒ-1పై 'సుప్రీం'కు సర్కార్

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** జీవో నెం1పై ఏపీ సుప్రీం కోర్టు ఈ నెల 23 వరకు ఇచ్చిన తాత్కాలిక స్టే పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేశ అత్యున్నత న్యాయస్థానం(సుప్రీంకోర్టు)ను ఆశ్రయించింది. కందుకూరు, గుంటూరుల్లో ఓ రాజకీయ పార్టీ కార్యక్రమాల్లో జరిగిన తొక్కిసలాటలో 11మంది మృతిచెం దారు.ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం జీవో నెంబరు1నికి తీసుకుని వచ్చింది.ఈ జీవోను ≫2




విజయవాడ జంక్షన్‌లో వందేభారత్ రైలు ఆగిన దృశ్యం

# విజయవాడకు మరిన్ని వందేభారత్ రైళ్లు

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ, సికింద్రాబాద్, బెంగళూరు,తిరుపతిలకు మరిన్ని వందేభారత్ రైళ్లు అందుబాటులోకి రానున్నాయి.ఈ విషయాన్ని కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్వయంగా వెల్లడించారు. ఇప్పటికే సంక్రాంతి పండుగనాటికి ప్రధాని నరేంద్రమోడీ ప్రారంభించిన వందేభారత్ సికింద్రాబాద్ -వైజాగ్ రైలు వచ్చి చేరింది.ఈ సందర్భంగా స్టేషన్‌లో సందడి వాతావరణ నెలకొంది.ఎంపీలు కేశినేని శ్రీనివాస్(నాని),జీవీఎల్ నరసింహారావు,ఎంఎల్ఎ మల్లాది విష్ణు, విజయవాడ డీఆర్ఎం తదితరులు వందేభారత్‌కు స్వాగతం పలికారు.పెద్ద సంఖ్యలో ఈ రైలు చూసేందుకు తరలివచ్చారు. ఈ నేపథ్యంలో విజయవాడకు మరిన్ని రైళ్లను అందుబాటులో తెస్తున్నట్లు ట్విట్ చేసారు. మూడేళ్ళలో దేశంలో 475 వందే భారత్ రైళ్ళను అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.ఇప్పటికి 8 రైళ్ల పట్టాలపైకి వచ్చాయన్నారు.తొలి దశలో 75 నగరాలను అనుసంధానం చేయడం లక్ష్యమన్నారు. సికింద్రాబాద్-విశాఖ పట్టణం రైలు ఇప్పటికి 30 నగరాలకు అనుసంధానం చేయడం పూర్తయిందన్నారు.తమకు లభించిన సమాచారాన్ని అనుసరించి విజయవాడ నుంచి ఇటు సికింద్రాబాద్, అటు విశాఖలకు ≫2





మంగళవారం న్యూఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో సైనిక ట్యాంక్‌లు రిపబ్లిక్‌డే రిహార్సల్ చేస్తున్న దృశ్యం

# అన్ని గ్రామాలకు ఇంటర్నెట్

≫వాటి ఫలితాలు,లబ్ధి తదితరంశాలపై సీఎం జగన్ అధికారులకు ప్రత్యేకాదేశాలు జారీ చేసారు.ఆయా విభాగాల వారిగా పలు సూచనలు చేసారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారయంత్రాంగం ఇస్తున్న సహకారం మరువలేనిదన్నారు.రాష్ట్రంలో ఎవ్వరికి అన్యాయం జరుగకూడదనే ఉద్దేశంతో సోషల్ ఆడిట్‌ను ఏర్పాటు చేసామన్నారు.ఏ సంక్షేమ పథకమైనా ఆ పరిధిలోకి వచ్చే లబ్ధిదారుల జాబితాను గ్రామ సచివాలయాల్లో ప్రదర్శిస్తున్నామన్నారు. తద్వారా సామాజిక తనిఖీకి అవకాశం కల్పిస్తున్నామన్నారు.అర్హత ఉండి ఈ సంక్షేమపథకం ప్రయోజనం లభించలేదనే వారు లేకుండా ఈ ప్రక్రియ ద్వారా అవకాశం కల్పిస్తున్నామన్నారు.గ్రామాల్లో ఇంటర్నెట్, డిజిటల్ లైబ్రరీ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకుని వస్తున్న క్రమంలో ఆ సదుపాయాలు ఒక నిర్దిష్ట వ్యవధిలో పూర్తి కావాలన్నారు.ఈ పనులురాష్ట్రంలోని అన్ని సంక్షేమ హాస్టళ్ళలో నాడు-నేడు అమలుచేసి, వాటి పరిస్థితులను పూర్తి స్థాయిలో మార్చాలనేది ప్రభుత్వ సంకల్పం.అక్కడ విద్యార్థులకు ఆత్మీయతతో కూడిన ఇంటి వాతావరణం ఉండాలన్నారు.సంక్షేమహాస్టళ్ళ విషయంలో అధికార యంత్రాంగం కీలకంగా దృష్టి పెట్టాలన్నారు.ఆయన సంక్షేమశాఖల పరిధిలో పనిచేస్తున్న ఈ వసతి గృహాల స్థితిగతులపై అవగాహనను అధికారులు కలిగి ఉండాలన్నారు.ఆయా హాస్టల్స్ పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. నాడు-నేడులో భాగంగా హాస్టళ్ళలో పూర్తి వసతులు కల్పిస్తామన్నారు. అన్ని హాస్టళ్ళలో నాణ్య మైన ఆహారం, పరిశుభ్రత (శానిటేషన్), చక్కటి వాతావరణం, విద్యా ర్థులకు పుస్తకాలు, దుస్తులు ఉండాలన్నారు. బెల్టులు, దుప్పట్లు, అల్మ రాలు, మంచాలు,ఇతర కనీస వసతులు కల్పించాలన్నారు. ముఖ్యంగా పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించాలన్నారు.రాష్ట్రంలో సాంఘిక, గిరిజన, బిసి, మైనారిటీ సంక్షేమశాఖలకు సంబంధించి 4,472 హాస్టళ్ళలో 4,84,862 మంది విద్యార్థులున్నారన్నారు, విద్యవ్యవస్థలో అమ్మఒడి ఒక కార్యక్రమం విప్లవాత్మక మార్పులకు నాంది పలికిందన్నారు. అనేక విధాలుగా విద్యవ్యవస్థను పటిష్టం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గోరుముద్ద, కంటివెలుగు,చిరునవ్వు కార్యక్రమాలను వారి క్షేమం కోసం ఏర్పాటు చేసామన్నారు.గోరుముద్ద ద్వారా నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నామన్నారు.ప్రతి జిల్లా.పార్లమెంటు కేంద్రంలో వైద్యకళాశాలలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ సంక్షేమ పథకాలన్నింటిని గ్రామాలకు వర్తింప చేస్తున్నామన్నారు.ఇవి పారదర్శకంగా అమలు కావడంతో పాటుగా వీటి ప్రయోజనాన్ని పొందటానికి వీలుగా గ్రామాల్లో సాంకేతిక వ్యవస్థలో కీలక మార్పులు తీసుకుని వస్తున్నామన్నారు. గ్రామాల్లో వర్క్ ఫ్రం హోం కాన్సెప్ట్‌లె భాగంగా ఇంటర్నెట్,డిజిటల్ లైబ్రరీ వ్యవస్థ అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.గ్రామాల నుంచి పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న యువతకు విలేజీ లైబ్రరీలు ఉపయోగపడాలన్నారు.వీటిని సక్రమంగా నిర్వహించేందుకు అధికారులు ప్రణాళిక యుతంగా చర్యలు చేపట్టాలన్నారు.

జనవరి నాటికి డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటు చేసే భవనాల నిర్మాణం పూర్తయితే వచ్చే ఉగాది నాటికి ఫేజ్-1లో కంప్యూటర్,ప్రింటర్లు, కం ప్యూటర్లు ఇతర పరికరాలతో కూడిన పూర్తి స్థాయి డిజిటల్ లైబ్రరీలు అందుబాటులోకి వస్తాయన్నారు.



హోషియార్‌పూర్‌లో జోడోయాత్ర సందర్భంగా అభిమానులనుద్దేశించి చేయి ఊపుతున్న రాహుల్

# నడ్డా సారథ్యంలోనే లోక్‌సభ ఎన్నికలకు..

≫ నాయకత్వ మార్పు అనవసరం అని పార్టీ హైకమాండ్ భావించింది. మోడీ ఆధ్వర్యంలోని ప్రభుత్వం అన్నిరంగాల్లోప్రగతిని సాధిస్తోందని రానున్న ఎన్నికల్లో కూడా పార్టీ విజయం మరింత మెరుగుపడుతుందని లోక్‌సభ ఎన్నికల్లోను పార్టీదే విజయమని అమిత్‌షా పేర్కొన్నారు. పార్టీ అధ్యక్షుడిని గతంలో కూడా ఇదే విధానంలో పదవీకాలాన్ని పొడిగించిన సందర్భాలున్నాయి. అప్పటి అధ్యక్షుడు రాజ్‌నాథ్‌సింగ్ నుంచి అమిత్‌షాలకు కూడా ఇదేవిధంగా లోక్‌సభ ఎన్నికలు ముగిసేంతవరకూ పార్టీ అధ్యక్ష బాధ్యతలను పొడిగించారు. ఇపుడు జెపి నడ్డా పదవీకాలాన్ని కూడా ఇదేవిధంగా పొడిగించినట్లు స్పష్టమవుతోంది. 2020 జనవరి లోనే జెపి నడ్డా ఎలాంటి పోటీ లేకుండాపార్టీ జాతీయ అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. ఇప్పటి కేంద్ర హోం మంత్రి అమిత్‌షా నుంచి ఆయన పార్టీ పగ్గాలు చేపట్టారు.

# దావోస్‌పై చంద్రబాబు మాట్లాడడమా?

≫ మాట్లాడుకోవాలన్నది ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆలోచన, మన గురించి మనమే మాట్లాడుకోవాలన్నది చంద్రబాబునాయుడు ఆలోచన. దావోస్ సదస్సులో మైక్రోసాఫ్ట్ అధినేతలు కలిశానని, ఆంధ్ర ప్రదేశ్‌కు మైక్రోసాఫ్ట్ కంపెనీని ఏర్పాటు చేయడంలేదని ఆసంస్థ అధినేతలు చెప్పటం ఎంత సిగ్గు చేటని అమర్నాథ్ ప్రశ్నించారు. దేశ వ్యాప్తంగా ఐటీ రంగంలో సంస్కరణలు తీసుకవచ్చింది రాజీవ్ గాంధీ,హైదరాబాదులో హైటెక్ సిటీకి జనార్ధన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శంకుస్థాపన చేశారు. ఇవన్నీ మర్చిపోయిన చంద్రబాబునాయుడు తానే హైటెక్ సిటీ నిర్మించానని, కంప్యూటర్ కూడా తానే కనిపెట్టానని చెప్పుకోవడాన్ని చూసి రాష్ట్ర ప్రజలందరూ నవ్వుకుంటున్నారని మంత్రి అమర్నాథ్ ఎద్దేవా చేశారు. చంద్రబాబునాయుడుకి మ్యాటర్ వీక్ పబ్లిసిటీ పీక్.. అంటూ అమర్నాథ్ సెటైర్ వేశారు. చంద్రబాబునాయుడు పరిస్థితి ఇలా ఉంటే ఆయన క్యాబినెట్‌లో పనిచేసిన మరో మంత్రి దావోస్ సదస్సుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆహ్వానం రాలేదని రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి జరపడం లేదని చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పందంగా ఉన్నాయని అన్నారు. దావోస్ సదస్సు గురించి విజయవాడ దావూద్ ఇబ్రహీం మాట్లాడటం దురదృష్టకరమని అన్నారు. అనేక రకాలు కేసులతో సంబంధం ఉన్న మాజీ మంత్రి తమ ప్రభుత్వం గురించి మాట్లాడే హక్కులేదని అమర్నాథ్ అన్నారు.రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతిపై లోకేష్ శ్వేతపత్రం కోరడం దూరంగా విడ్డూరంగా వుందని మంత్రి అన్నారు. ఐదేళ్లపాటు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు తన హాయంలో ఏడాదికి 11వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు మాత్రమే తీసుకువచ్చారని కరోనా పరిస్థితులను కూడా తట్టుకొని జగన్మోహన్‌రెడ్డి సంవత్సరానికి 15వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు తీసుకు వస్తున్నారని ఆయన వివరించారు. జగన్మోహన్‌రెడ్డి కార్యదీక్ష పట్టుదల చూసి పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నారని ఆయన చెప్పారు. గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సుకు ముందే రాష్ట్ర నూతన పారిశ్రామిక విధానాన్ని అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి చెప్పారు. జనసేన నాయకుడు పవన్‌కళ్యాణ్ వారాహి వాహనాన్ని ప్రారంభిస్తున్న విషయమై విలేకరులు మంత్రి అమర్నాథ్‌ని ప్రశ్నించగా ఆ వాహనం మీద టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రచారాలు ప్రారంభిస్తే మంచిదని అన్నారు. ఇరు పార్టీలకు ఖర్చులు కలిసి వస్తాయి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ది భార్యభర్తల అనుబంధం అంటూ వ్యాఖ్యానించారు.

# విద్యుత్ ఛార్జీలపై ప్రజాభిప్రాయ సేకరణ

≫ మంది వినియోగదారులు పాల్గొనేలా విద్యుత్తు సిబ్బందితో ప్రచారం చేయాలన్నారు. సర్కిల్ డివిజన్ కారాక్యలయాల నుంచి వినియోగదారులు, అభ్యంతరదారులు తమ సలహాదాలు, సూచనలు అభ్యంతరాలు వ్యక్తం చేసేందుకు వీలుగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. గత రెండేళ్ల మాదిరిగానే ఈ ఏడాది కూడా రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లాలోని సమీప విద్యుత్ ఆపరేషన్ సర్కిల్ కార్యాలయం (ఎస్ఈఈఫీస్) లేదా డివిజన్ కార్యాలయాలు (ఈఈఆఫీస్) నుంచి ఎక్కడి నుంచైనా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తమ అభిప్రాయాలను తెలపొచ్చని సూచించారు. ప్రజాభిప్రాయసేకరణ కార్యక్రమాన్ని ప్రజలు వీక్షించేందుకు వీలుగా హెచ్‌టిటిపిఎస్://ఎన్క్యూబెస్ట్రీరింగ్స్.కమ్/ఏపిఈఆర్సిప్రబ్లిక్‌హీరింగ్ వెబ్ లింక్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు తెలిపారు.నమూనా ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఏపీ ఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జునరెడ్డితో పాటు సభ్యులు ఠాకూర్ రాంసింగ్, సె క్రటరీ కె రాజబాపయ్య,సీసీడీసీఎల్ సిఎండి జె పద్మజనార్ధన్ రెడ్డి ఎస్పీడీసీఎల్, ఈపీడీసీఎల్ సిఎండి కె సంతోష రావు మూడు విద్యుత్ పంపిణీ సంస్థల డైరెక్టర్లు, సూపరింటెండెండింగ్ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# 'షార్'లో ఏం జరుగుతోంది?

≫అందుబాటులోకి వచ్చిన తర్వాత కూడా మీడియా వారిని సైతం ప్రతి బ్యాగును శోధించి లోపలికి పంపుతారు. వీరితో పలు సందర్భాలలో విఐపిలు, మీడియా ప్రతినిధులు కూడా వాదులాటకు దిగిన సందర్భాలు ఉన్నాయి. ఒకహోదా కలిగిన బాధ్యతతో విధులు నిర్వహించే సిఐఎస్ఎఫ్ దళాలంటే డ్రస్‌కోడ్ అంటే అందరికీ హడలే. అయితే ఎక్కువమంది ఉత్తరాది వారే ఈ దళాలలో ఉన్న కారణంగా స్థానికులు సైతం వీరికి భయపడుతూనే ఉంటారు. ఇటీవల పలు ప్రైవేటు కంపెనీలు సైతం షార్‌లోపల వివిధ పనులు దక్కించుకోవడంతో అక్కడికి వెళ్లేకూలీలను కూడా సిఐఎస్ఎఫ్ దళాలు శోధించి పంపిస్తుంటారు. వీరందరికీ శ్రీహరికోటలో పలు చోట్ల బ్యారక్‌లు ఉన్నాయి. హాస్టల్‌లాంటి వసతి సౌకర్యం కూడా ఉంది. సుమారు 1300 మంది సిఐఎస్ఎఫ్ సిబ్బంది షిఫ్టులవారీగా విధులు నిర్వహిస్తుంటారు. అన్ని సౌకర్యాలు ఉన్నప్పటికీ వారిలో ఎందుకు ఆత్మహత్యలకు పాల్పడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నది ప్రస్తుత ప్రశ్న. ఇప్పటికే తిరుపతి జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ఈ వరుస సంఘటనలపై దృష్టిపెట్టారు. పలువురు పోలీసు అధికారులు షార్ పోలీసులతో మాట్లాడారు. అటు షార్ ఉన్నతాధికారులు సైతం ఈ సంఘటనల తర్వాత అప్రమత్తమైనట్లు తెలిసింది. సంఘటన స్థలాలకు వెళ్లి సిఐఎస్ఎఫ్ సిబ్బందితోనూ మాట్లాడారు. మొత్తం మీద ఈ వరుస సంఘటనలు కేవలం కుటుంబ సమస్యలేనా? అన్నదితేలాల్సి ఉంది. అప్పుడప్పుడు జరిగే సంఘటనలకు అంత ప్రాముఖ్యత ఉండదు కాని ఒకేసారి జరిగిన రెండు సంఘటనలతో విభిన్న అభిప్రాయాలు వినిపించడం సహజం. వీటికి పరిష్కారం అత్యవసరంగా చూపించాల్సిన అవసరం అటు షార్, ఇటు స్థానిక పోలీసు అధికారుల్లోనూ ఉంది.

# విజయవాడకు మరిన్ని వందేభారత్ రైళ్లు

≫ 19వ తేదీ వరకు రిజర్వేషన్లు పూర్తయ్యాయన్నారు.విశాఖ కేంద్రంగా త్వరలో కొత్త రైల్ జోన్ అందుబాటులోకి వస్తుందన్నారు.

## వారం - వర్జ్యం

18-1-2023 బుధవారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, పుష్య మాసం, కృష్ణ పక్షం, కార్తి ఉత్తరాషాఢ

ఏకాదశి ఉ.11-26; అనూరాధ మ.01-32

వర్జ్యం సా.06-54 ల 8-26

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

# జిఒ-1పై 'సుప్రీం'కు సర్కార్

≫ అనుసరించి పార్టీల రోడ్‌షోలు, సభలపై ఆంక్షలు విధిస్తూ తెచ్చిన జీవో నెంబరు1ని తాత్కాలికంగా నిలిపివేస్తూ హైకోర్టు స్టే ఇచ్చింది. హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ హైకోర్టులో ఫిల్‌దాఖలు చేసింది.రహదారులపై బహిరంగ సభలు,సమావేశాలు నిర్వహించకుండా ప్రభుత్వం తెచ్చిన జీవో సరికాదని,మృత్యుఘటనలను సాకుగా చూప డం సరికాదని కొందరు రాజకీయ నాయకులు వాధించారు.ఈ క్రమంలో సీపీఐ నాయకుడు కె.రామకృష్ణ హైకోర్టును జీవో నెంబరు1ను తప్పుపడుతూ హైకోర్టు ఆశ్రయించారు.హైకోర్టు ఈ నెల 20లోపు ప్రభుత్వాన్ని కౌంటర్ కోరింది. జీవోను ఈ నెల 23 వరకు నిలుపుదల చేసింది.దీనిపై ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది.

## SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:17/01/23

| DAY - SINGAM SERIES Dr No:170 | DAY - KUIL SERIES Dr No:170 |
|---|---|
| 1st Prize Rs.100000/- 786534 | 1st Prize Rs.100000/- 552483 |
| 2nd Prize Rs.7000/- 25013 | 2nd Prize Rs.7000/- 86326 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05267 06582 19176 19920 32983 | 00871 12448 20229 29473 40726 |
| 55195 59994 78173 78470 88532 | 43340 53094 56319 61864 86733 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0001 0772 1544 2196 2362 3628 4624 | 1766 1892 3570 4668 5167 5633 6038 |
| 4663 8390 9559 | 7355 9127 9842 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0164 0527 0589 3438 3683 4260 4412 | 0515 0841 4196 5579 5689 6661 7147 |
| 7792 9439 9750 | 7784 8117 8479 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0043 1328 3800 5452 6885 8062 9213 | 0001 1344 2923 4507 5628 8091 9185 |
| 0242 1353 3838 5454 6990 8095 9232 | 0081 1394 3062 4673 5646 8208 9200 |
| 0390 1436 3868 5695 7201 8161 9289 | 0248 1583 3102 4691 6336 8238 9241 |
| 0411 1833 3903 5706 7234 8345 9337 | 0420 1693 3297 4701 6376 8289 9280 |
| 0486 1938 4005 5761 7248 8438 9493 | 0483 1942 3419 4792 6394 8351 9637 |
| 0508 1944 4073 5771 7276 8482 9602 | 0514 1946 3476 4877 6742 8366 9668 |
| 0593 2113 4367 5832 7326 8573 9700 | 0679 2224 3633 5017 6815 8409 9678 |
| 0806 2164 4592 6095 7343 8617 9765 | 0709 2329 3667 5041 6920 8641 9781 |
| 0871 2505 4664 6115 7390 8777 9784 | 0725 2339 3668 5155 7061 8669 9853 |
| 0912 2576 4691 6142 7502 8799 9935 | 0894 2382 3682 5243 7115 8706 9973 |
| 1065 2880 4781 6404 7768 8920 | 0938 2547 3818 5311 7132 8770 |
| 1127 2893 4837 6428 7798 8922 | 0965 2659 3992 5316 7161 8954 |
| 1156 3084 5283 6451 7837 8962 | 1050 2805 4342 5412 7684 8987 |
| 1254 3222 5285 6543 7874 9006 | 1195 2807 4389 5449 7828 9146 |
| 1255 3568 5434 6549 8018 9141 | 1297 2901 4419 5570 8019 9175 |

## ROSA DEER SUPER TUESDAY
DrawDate on:17/01/23

| DAY - ROSA SERIES Dr No:170 | DAY - DEER SERIES Dr No:170 |
|---|---|
| 1st Prize Rs.100000/- 936827 | 1st Prize Rs.100000/- 253139 |
| 2nd Prize Rs.7000/- 63677 | 2nd Prize Rs.7000/- 30241 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07386 11290 13989 22512 23910 | 11543 14981 22916 33321 36522 |
| 41162 45241 66592 70048 77473 | 37780 56899 82714 85915 86975 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0724 1622 3256 5570 5968 6836 7027 | 1082 3497 5747 5849 6333 6342 7504 |
| 7397 9716 9918 | 8185 8264 9824 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0837 0997 1331 3997 4885 5843 6264 | 0416 0899 2903 3020 4338 4352 5516 |
| 6617 8100 9294 | 5528 6634 9700 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0254 1481 2632 4167 5443 6781 8312 | 0116 1902 3466 4436 5782 8162 9391 |
| 0379 1517 2664 4300 5520 6815 8372 | 0145 2088 3484 4537 5918 8194 9427 |
| 0431 1534 2692 4352 5521 7047 8401 | 0185 2093 3493 4546 6142 8524 9562 |
| 0498 1690 2974 4447 5555 7204 8410 | 0305 2301 3566 4552 6237 8539 9716 |
| 0704 1766 3054 4601 5755 7210 8447 | 0762 2528 3620 4653 6283 8563 9754 |
| 0730 1838 3307 4671 5839 7352 8565 | 0808 2533 3792 4973 6370 8719 9792 |
| 0754 1853 3365 4799 5870 7447 8720 | 1053 2542 3817 5274 6444 8958 9865 |
| 1032 1873 3384 4888 5873 7534 9205 | 1063 2579 3905 5281 6682 8969 9881 |
| 1052 1910 3729 5034 5921 7550 9209 | 1190 2694 4076 5324 6844 9029 9951 |
| 1302 1964 3777 5128 5950 7619 9937 | 1224 2874 4117 5349 6969 9053 9973 |
| 1355 2065 3803 5176 5953 7641 | 1444 2963 4138 5509 7082 9054 |
| 1374 2110 3924 5301 6047 7760 | 1606 3067 4293 5561 7098 9089 |
| 1375 2259 3984 5328 6210 8056 | 1683 3149 4314 5671 7167 9102 |
| 1471 2450 4020 5411 6478 8064 | 1725 3190 4382 5676 7874 9249 |
| 1480 2523 4063 5432 6692 8122 | 1830 3454 4400 5697 7981 9349 |

## THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:17/01/23

| DAY - THANGAM SERIES Dr No:170 | DAY - VAIRAM SERIES Dr No:29 |
|---|---|
| 1st Prize Rs.100000/- 389576 | 1st Prize Rs.50000/- 173245 |
| 2nd Prize Rs.7000/- 45765 | 2nd Prize Rs.7000/- 18007 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01504 09422 17452 40760 42176 | 00973 08981 22951 25371 32158 |
| 48845 58883 59045 75145 93833 | 34448 49633 89110 91401 97596 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0799 1177 2348 3302 4845 6487 6523 | 2049 6173 6207 7517 7643 7798 7903 |
| 7211 8807 9881 | 8843 9370 9952 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0396 0488 2308 3991 4500 4557 7374 | 1375 2157 3412 4394 4962 5132 7166 |
| 7527 7665 9957 | 8345 8532 8665 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0096 1502 2825 4295 5715 7670 8998 | 0024 1424 3498 4607 5700 7309 8758 |
| 0206 1741 2897 4446 5764 7683 9024 | 0185 1612 3590 4650 5934 7368 8761 |
| 0399 1856 3184 4448 5785 7692 9027 | 0186 1752 3676 4835 5936 7434 9131 |
| 0415 2161 3187 4606 5867 7759 9041 | 0330 1835 3677 4891 5954 7510 9172 |
| 0503 2190 3204 4725 6199 7962 9284 | 0353 1852 3738 4977 6018 7519 9239 |
| 0541 2232 3379 4839 6224 8084 9368 | 0454 1985 3822 5062 6133 7590 9364 |
| 0593 2282 3416 4920 6264 8210 9376 | 0508 2165 4164 5115 6509 7695 9662 |
| 0756 2283 3556 5156 6390 8217 9438 | 0548 2199 4201 5196 6538 7738 9698 |
| 0827 2310 3580 5161 6607 8256 9442 | 0681 2291 4207 5400 6834 7853 9890 |
| 0861 2361 3732 5221 6763 8411 9993 | 0809 2498 4343 5408 7027 7885 9951 |
| 0877 2399 3891 5310 6967 8439 | 0813 2529 4347 5518 7104 7930 |
| 0928 2523 3971 5337 7091 8716 | 0859 2770 4415 5553 7113 8053 |
| 1008 2582 4148 5457 7289 8748 | 1131 2968 4439 5561 7124 8129 |
| 1226 2771 4151 5508 7381 8909 | 1206 2984 4549 5659 7129 8143 |
| 1329 2776 4181 5654 7434 8985 | 1396 3252 4594 5668 7180 8393 |

## NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:17/01/23

| DAY - NALLANERAM SERIES Dr No:170 | DAY - MANI SERIES Dr No:29 |
|---|---|
| 1st Prize Rs.50000/- 514473 | 1st Prize Rs.50000/- 396965 |
| 2nd Prize Rs.7000/- 52318 | 2nd Prize Rs.7000/- 44548 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05393 20735 46658 50367 62370 | 01495 04387 17602 27862 35835 |
| 69965 71257 87464 88229 88298 | 50333 57828 68207 74178 93224 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0344 1554 2055 2101 2276 4620 4820 | 0019 0351 2299 3748 5194 5915 6273 |
| 4939 6753 7612 | 8803 9116 9194 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0390 2248 3000 3510 4436 5460 6348 | 0006 1733 1774 2709 3910 4271 4736 |
| 7177 7518 9707 | 6476 9245 9750 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0059 1117 2890 4367 5672 7090 8581 | 0207 1206 2481 4110 5717 7341 9024 |
| 0079 1321 3030 4379 5733 7169 8875 | 0293 1261 2507 4241 5808 7358 9033 |
| 0110 1551 3425 4419 5796 7319 8943 | 0364 1338 2556 4247 5944 7448 9211 |
| 0153 1827 3431 4582 6057 7355 9078 | 0436 1408 2717 4391 5977 7473 9361 |
| 0166 1833 3462 4610 6075 7413 9324 | 0451 1749 2893 4392 6314 7554 9466 |
| 0409 2049 3504 4826 6393 7448 9402 | 0459 1765 2908 4418 6352 7680 9484 |
| 0418 2138 3608 4857 6438 7466 9474 | 0475 1769 3118 4434 6404 7743 9615 |
| 0471 2157 3727 4893 6456 7577 9562 | 0605 1772 3158 4478 6490 7905 9669 |
| 0704 2162 3794 5098 6501 7742 9595 | 0666 1773 3204 4801 6700 8003 9803 |
| 0720 2363 3809 5172 6532 7932 9620 | 0704 2055 3249 4833 6748 8431 9946 |
| 0783 2435 3883 5299 6691 7963 | 0844 2173 3254 5061 6760 8565 |
| 0786 2438 3955 5372 6695 8248 | 0968 2176 3283 5283 6944 8686 |
| 0869 2549 4074 5411 6894 8335 | 1075 2196 3340 5355 7001 8765 |
| 0937 2754 4220 5564 6900 8357 | 1157 2283 3593 5472 7063 8821 |
| 1031 2835 4324 5640 6911 8443 | 1201 2324 3909 5497 7265 9012 |

## KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:17/01/23

| DAY - KUMARAN SERIES Dr No:170 | DAY - VISHNU SERIES Dr No:170 |
|---|---|
| 1st Prize Rs.50000/- 662515 | 1st Prize Rs.50000/- 237575 |
| 2nd Prize Rs.7000/- 79103 | 2nd Prize Rs.7000/- 46583 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04178 15862 16967 31286 36890 | 00599 09821 21643 32673 39337 |
| 48804 68442 69120 89259 99542 | 64467 71211 74770 81469 86142 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1874 3232 3376 3416 3443 6947 7803 | 1796 4632 4883 4919 5731 7082 7243 |
| 7963 8827 9521 | 7363 8538 9455 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1598 1804 4502 4997 5476 5670 6075 | 0031 0668 2327 2557 3640 4276 4696 |
| 6174 8674 9596 | 6636 6756 8305 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0536 2843 3760 5444 6510 8288 9197 | 0033 1971 3930 5169 6079 7414 9259 |
| 0752 2891 4024 5445 6580 8315 9335 | 0227 2142 3937 5254 6084 7419 9275 |
| 0956 2914 4165 5522 6652 8334 9379 | 0476 2174 3945 5299 6144 7438 9351 |
| 1013 2963 4292 5632 6903 8350 9446 | 0806 2177 4019 5385 6438 7638 9436 |
| 1374 3023 4335 5678 7476 8376 9496 | 0807 2596 4043 5489 6482 7700 9489 |
| 1456 3028 4495 5724 7501 8396 9503 | 0939 2727 4240 5556 6522 7747 9518 |
| 1458 3040 4810 5749 7554 8397 9626 | 1090 2920 4296 5567 6549 7810 9549 |
| 1585 3105 4874 5888 7671 8410 9645 | 1116 2922 4363 5590 6563 7882 9569 |
| 1594 3127 4993 5989 7729 8562 9938 | 1177 2924 4426 5625 6632 8018 9777 |
| 1830 3131 5129 6084 7738 8749 9957 | 1202 2961 4539 5890 6658 8302 9837 |
| 2339 3147 5208 6188 7778 8908 | 1298 2983 4592 5945 6724 8335 |
| 2418 3224 5250 6224 7890 8917 | 1374 3041 4621 5954 6824 8701 |
| 2500 3292 5299 6242 7928 9056 | 1603 3151 4771 6019 6855 8770 |
| 2565 3563 5301 6251 8014 9098 | 1692 3254 5012 6029 6926 8942 |
| 2744 3735 5398 6508 8038 9142 | 1819 3746 5013 6033 7202 9021 |

## SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:17/01/23

| SWARNALAXMI SERIES Dr No:170 | DAY - LION SERIES Dr No:29 |
|---|---|
| 1st Prize Rs.50000/- 173405 | 1st Prize Rs.50000/- 315971 |
| 2nd Prize Rs.7000/- 73107 | 2nd Prize Rs.7000/- 37873 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16529 27208 38349 38904 49239 | 15702 26474 37193 48303 59835 |
| 51182 62419 73717 84839 95632 | 61954 72970 83373 83970 94305 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0413 1031 2008 2075 2130 2276 3088 | 0278 0521 1675 2863 3350 7377 7647 |
| 4457 8238 9685 | 7735 9152 9253 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0084 1283 4612 6733 7537 7989 8255 | 0479 1240 3817 5084 5512 6267 6468 |
| 8613 8849 9399 | 7185 7812 9025 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0027 1454 3381 4798 6302 7457 8822 | 0045 1711 2991 4441 5884 7670 9087 |
| 0355 1541 3430 4966 6402 7486 8830 | 0091 1842 3016 4445 5951 7804 9166 |
| 0391 1574 3919 4969 6477 7547 8956 | 0202 1854 3090 4452 6114 7837 9287 |
| 0526 1578 3924 5119 6485 7641 8997 | 0211 1966 3156 4472 6199 7846 9291 |
| 0556 1603 3957 5165 6584 7675 9097 | 0685 1967 3160 4478 6286 7854 9528 |
| 0565 1731 3966 5209 6633 7738 9136 | 0745 1998 3512 4495 6293 8045 9657 |
| 0780 1874 3967 5252 6634 7874 9196 | 0777 2128 3515 4597 6302 8146 9697 |
| 0822 2145 4064 5352 6653 7960 9349 | 0854 2426 3525 4726 6470 8187 9726 |
| 0846 2239 4131 5358 6964 7976 9632 | 0908 2479 3680 5037 6817 8199 9731 |
| 0893 2527 4170 5467 6969 8111 9957 | 1000 2510 3788 5187 6848 8331 9931 |
| 0969 2661 4370 5664 7141 8221 | 1156 2534 3835 5349 7133 8679 |
| 1074 2762 4549 5797 7181 8341 | 1419 2641 4016 5384 7194 8773 |
| 1231 2839 4645 5919 7364 8392 | 1483 2667 4102 5672 7237 8856 |
| 1339 2964 4678 6063 7386 8719 | 1562 2946 4277 5720 7248 8899 |
| 1374 3201 4734 6195 7403 8817 | 1703 2956 4324 5776 7584 8909 |

# ఖమ్మంలో బిఆర్ఎస్ మహాసభకు అంతా సిద్ధం

## హాజరుకానున్న నలుగురు ముఖ్యమంత్రులు

## 5వేలమంది పోలీసులతో భారీ బందోబస్తు

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:**భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ సభకు పోరాటాల పురిటిగడ్డ ఖమ్మం వేదికగా మారింది. టీఆర్ఎస్ ఆవిర్భావ సభకు కరీంనగర్ వేదికవగా నాటి సింహగర్జనను తలపించే రీతిలో బీఆర్ఎస్ ఆవిర్భావ సభ నిర్వాహణకు ఏర్పాట్లు పూర్తి చేశారు. బుధవారం ఖమ్మంలో జరగబోతున్న బహిరంగ సభకు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, కేరళ, ఢిల్లీ, పంజాబ్ ముఖ్యమంత్రులతో పాటుగా జాతీయస్థాయిలో బీజేపీ యేతర పార్టీల నేతలు హాజరుకానున్నారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ నేరుగా ఖమ్మం సభా వేదికకు రానుండగా, ఢిల్లీ, పంజాబ్ సీఎంలు కేసీఆర్‌తో కలిసి యాదాద్రి దర్శనం అనంతరం ఖమ్మం చేరుకోనున్నారు. పార్టీ వర్గాల నుండి అందుతున్న సమాచారం ప్రకారం 2001మే 17న కరీంనగర్ సింహగర్జన సభ నుండి కేసీఆర్ చేసిన నీళ్లు, నిధులు,నియామకాలు నినాదాన్నే జాతీయ స్థాయిలో వినిపించబోతున్నట్లు తెలుస్తోంది. మరో వైపు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే అజెండాగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న తొలి సభలో దేశ ప్రజల ముందు పెట్టబోతున్నట్లు తెలుస్తోంది. ప్రకృతి వనరుల సద్వినియోగంలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంతో పాటు విపక్ష పార్టీలపై జరుగుతున్న సిబిఐ,ఈడీ దాడులను ప్రధాన అంశంగా ముఖ్యమంత్రులు ప్రసంగించనున్నట్లు తెలుస్తోంది. అదలా ఉండగా బీఆర్ఎస్ ఆవిర్భావ సభ విజయవంతాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆపార్టీ నేతలు జన సమీకరణపై ప్రధానంగా దృష్టి సారించారు. ఖమ్మంకు చుట్టు ప్రక్కల ఉన్న నియోజకవర్గాలకు జన సమీకరణపై నేతలకు ఇప్పటికే టార్గెట్లు ఇచ్చిన నేతలు ఈ సభకు 4 లక్షల మంది వరకు హాజరవుతారని భావిస్తున్నారు. సభకు హాజరయ్యే ప్రజలకు, ప్రజాప్రతినిధులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు పర్యవేక్షణలో భారీ ఏర్పాట్లు చేశారు.

వంద ఎకరాలలో ఇప్పటికే బహిరంగ సభకు ఏర్పాట్లు జరిగినప్పటికి ముందు చూపుతో మంగళవారం ఆగమేఘాల మీద మరో 20 ఎకరాలను సభకు సిద్ధంగా ఉంచారు. సభా స్థలికి దగ్గరగా 480 ఎకరాల విస్తీర్ణంలో పార్కింగ్ ఏర్పాటు చేయడంతో పాటు జిల్లాల, నియోజకవర్గాల వారీగా స్థలం కేటాయిస్తూ బోర్డులు ఏర్పాటు చేశారు. ఇటు పార్కింగ్ స్థలాల్లోనూ, అటు బహిరంగ సభ ప్రాంగణంలోనూ అందుబాటులో ఉండే విధంగా వెయ్యి మంది వాలంటీర్లకు ప్రత్యేకమైన డ్రెస్‌కోడ్‌తో పాటు శిక్షణ కూడా ఇచ్చారు. సభకు వచ్చిన వారందరికీ త్రాగునీరు అందేలా ఏర్పాట్లు చేశారు.

**ముఖ్యమంత్రుల పర్యటన ఇలా:** యాదాద్రి లక్ష్మి నరసింహస్వామి దర్శనం అనంతరం 12.30 గంటలకు రెండు హెలికాప్టర్లలో తెలంగాణ, ఢిల్లీ, పంజాబ్ సిఎంలతో పాటు అఃలేష్ యాదవ్‌లు ఖమ్మం రానున్నారు. ఖమ్మం నూతన కలెక్టరేట్ కార్యాలయం ప్రారంభం అనంతరం కలెక్టర్ కార్యాలయంలోనే ఏర్పాటు చేసిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రులు ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు కంటి వెలుగు ద్వారా లబ్ధి పొందిన వారి వివరాలను సీఎం కేసీఆర్ మిగిలన ముఖ్యమంత్రులకు వివరించనున్నారు. కంటి వెలుగు పరీక్షలకు గాను తొలుత ఆరుగురును ఎంచుకున్న అధికారులు వారికి ముఖ్యమంత్రుల చేతుల మీదుగా కళ్ళద్దాలు కూడా అందజేయనున్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలోనే భోజనాల అనంతరం వెనుకనే ఉన్న బహిరంగ సభకు నేతలు చేరుకుంటారు. 2.30గంటలకు ప్రారంభం కానున్న ఈసభ 4.30 గంటలకు ముగియనుంది. తొలుత ఆహ్వానిత నేతలంతా ప్రసంగించిన అనంతరం చివరిలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగించనున్నారు.

**ఖమ్మంలోనే ఎందుకు ?:** బీఆర్ఎస్ ఆవిర్భావ సభకు ఖమ్మంను వేదికగా ఎంచుకోవడం వెనుక ప్రధాన కారణాలు కనిపిస్తున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా టీఆర్ఎస్ ఎదురులేని రాజకీయ శక్తిగా ఎదిగినప్పటికీ ఖమ్మంలో మాత్రం ఆది నుండే ఆ పార్టీ ఆశించిన స్థాయిలో ఫలితాలు రాబట్టలేకపోయింది. గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సైతం నాలుగు అసెంబ్లీ, ఒక పార్లమెంట్ స్థానాన్ని గెలుచుకునప్పటికీ టీఆర్ ఎస్ ఆస్థాయిలో కూడా తన బలాన్ని నిరూపించుకోలేకపోయింది. గత శాసనసభ ఎన్నికల్లో కేవలం ఖమ్మం నియోజకవర్గంతోనే ఆపార్టీ సరిపెట్టుకోవాల్సి వచ్చింది. వివిధ పార్టీల నుండి వచ్చిన వలసలు తప్ప స్వతహాగా టీఆర్ఎస్‌కు ఎక్కడ బలం లేకపోవడంతో మిగిలిన పార్టీలు ఖమ్మం జిల్లాపై దృష్టి సారించాయి. ఇటీవల తెలుగుదేశం పార్టీ ఖమ్మంలో బహిరంగ సభను ఏర్పాటు చేయగా, వైఎస్ఆర్ టిపి అధ్యక్షురాలు పాలేరు నుండి పోటీ చేయబోతున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. ఈ నేపథ్యంలో 10 అసెంబ్లీ సీట్లున్న ఉమ్మడి ఖమ్మంజిల్లా ఇప్పుడు బీఆర్ఎస్‌కు కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో ఖమ్మంలో సభ నిర్వహించడం ద్వారా ఖమ్మం కూడా మాదేనన్న స్పష్టమైన సంకేతాలిచ్చేలా ఇక్కడ ఎంచుకున్నట్లు తెలుస్తోంది. మరో వైపు ఖమ్మం ఆంధ్రప్రదేశ్‌కు పక్కనే ఉండటం, ఈ సభకు ఏపీ నుండి కూడాజనాన్ని తరలిస్తుండటం వంటికారణాలతోపాటు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేడో రేపో బీజేపీలో చేరబోతుండటంవెరసి బీఆర్ఎస్ ఆవిర్భావసభకు ఖమ్మంనువేదికగా చేసుకున్నట్లు కనిపిస్తోంది.

**భారీ బందోబస్తు:** నేటి బీఆర్ఎస్ బహిరంగ సభకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. 4198 మంది పోలీసు భద్రతా బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశారు.అడిషనల్ డిజీ విజయ్‌కుమార్, ఐజీపీ షానవాజ్ ఖాసీం, ఐజీపీ చంద్రశేఖర్‌రెడ్డి, వరంగల్ పోలీస్‌కమిషనర్ ఏవీ. రంగనాథ్, డీఐజీ కె.రమేష్ నాయుడు, డీఐజీ ఎల్ఎస్ చౌహాన్,ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణుయస్‌వారియర్,భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ వీనిత్, మహబూబాబాద్ ఎస్పీ శరత్ చంద్రతో పాటు 10 మంది అడిషనల్ ఎస్పీలు,39మంది ఏసీపీలు, 139మంది సీఐలు, 409మంది ఎస్ఐలు, ఆర్ ఎస్ఐలు,530మంది ఏఎస్ఐలు,హెడ్‌లు, 1772 మంది కానిస్టేబుల్‌లు, 169మంది మహిళా కానిస్టేబుళ్లు,1005మంది హోంగార్డులు, 120 మంది స్పెషల్‌పార్టీలతోబందోబస్తును ఏర్పాటు చేయనున్నారు.

## వార్తాఫలం

**మేషం:** విందు, వినోదాల్లో పాల్గొంటారు. ప్రయాణం లాభిస్తుంది. ఖర్చులధికం.

**వృషభం:** గృహ రుణాలు తీరుస్తారు. దేశాంతర ప్రయాణం చేస్తారు.

**మిథునం:** ఉద్యోగులకు పదోన్నతి సూచన. క్రీడాకారులకు సన్మానం.

**కర్కాటకం:** క్రయ-విక్రయాలు సామాన్యం. ఊహించని వార్తలు వింటారు.

**సింహం:** సాహస నిర్ణయాలు అమలు. స్త్రీలకు శుభ యోగం. ధన వృద్ధి.

**కన్య:** కోర్టు తీర్పులు అనుకూలం. అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరిస్తారు.

**తుల:**సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. అకారణంగా మానసిక ఆందోళనకు లోనవుతారు.

**వృశ్చికం:** స్త్రీలకు ఖర్చులధికం. ఆరోగ్య సమస్యలుంటాయి. వాహన యోగం.


**వృశ్చికం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. దేవాలయాలు సందర్శిస్తారు.

**మకరం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. ముఖ్యమైన పనులు వాయిదా.

**కుంభం:** అనాథాశ్రమాలకు ఆర్థిక చేయూతనిస్తారు. అదనపు పని భారం.

**మీనం:** సాహస యాత్రలు చేస్తారు. విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 67.17 కోట్లు

మరణాలు-67.32 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 79

మరణాలు -0

**తెలంగాణలో**

తాజా కేసులు- 3

మృతులు -0

# ఏనుగుల దాడిలో వ్యక్తి మృతి!

**పార్వతీపురం, విజయనగరం, ప్రభాతవార్త:** పార్వతీపురం మన్యం జిల్లాలో ప్రజలు ఏనుగుల దాడుల పట్ల ఆందోళన చెందుతున్నారు. ఏనుగుల బెడద వల్ల ఒంటరిగా బయటకు రావాలంటే ఆలోచించాల్సిన పరిస్థితి నెలకొందని అంటున్నారు. ఏనుగుల ఎప్పుడు దాడి చేస్తాయో తెలియటడం లేదని వాపోతున్నారు. అయితే ఇక్కడ ఏనుగుల దాడులు పెరుగుతూనే ఉన్నాయి. దాడులు పెరగడమే కాకుండా దాడులలో గాయపడి మృత్యువాత పడుతున్న వారి సంఖ్య అదేస్థాయిలో ఉంటోంది. తాజాగా ఏనుగుల దాడిలో ఓ వ్యక్తి మృతి చెందాడు. బామిని మండలం తాలాడకు చెందిన చిన్నా రావు అనే రైతు ఏనుగులు దాడిలో మృత్యువాత పడ్డాడు. స్థానికులు తెలిసిన వివరాల ప్రకారం. చిన్నారావు పొలం వద్ద ఉన్న ధాన్యం కపలా కోసం ఆదివారం సాయంత్రం పొలం దగ్గరికి వెళ్ళాడు. దాన్యాన్ని ఏవైనా జంతువులు నాశనం చేస్తాయనే భయంతో అక్కడే ఉండిపోయాడు. ఈ



ఏనుగుల సమూహాం , మృతి చెందిన చిన్నారావు (ఫైల్)

క్రమంలో ఏనుగుల గుంపు అక్కడికి వచ్చి అతనిపై దాడి చేశాయి. తీవ్రంగా గాయపడిన చిన్నారావును స్థానిక రైతులు శ్రీకాకుళంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అతను మంగళవారం ఉదయం ప్రాణాలు కోల్పోయాడు. చిన్నారావు మృతితో అతని కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రభుత్వం ఇప్పటికైనా చర్యలు తీసుకుని ఏనుగుల బెడద నుంచి తమను కాపాడాలని గ్రామస్థులు కోరుతున్నారు. గతంలో కూడా ఇలాంటి దాడులు జరిగాయని, ఈ దాడులు వల్ల ప్రాణహాని ఉందని వారు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం జరిగిన దాడివల్ల వారు మరింత ఆందోళన చెందుతున్నారు.

**ఏనుగులను తరలించాలని ఆందోళన :** ఏనుగుల దాడిలో గాయపడిన చిన్నారావు మృతితో పామిడి మండలంలోని ప్రజలు రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. ఏనుగులను బందించి తరలించాలని పామిడి మండలం ఘనపర వద్ద రహదారిపై ఆందోళనకు దిగారు. ఏనుగుల సంచారం వల్ల ఆస్థి నష్టంతో పాటు, ప్రాణనష్టం జరుగుతుందన్నారు. తరుచూ ప్రాణ నష్టం జరుగుతుండటం వలన ఏనుగులను తరలించాలని డిమాండ్ చేశారు. గతంలో అధికారులకు విన్నవించకున్నా పట్టించుకోవటం లేదని వాపోయారు. ఉన్నతాధికారులు చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. ఘటనా స్థలానికి పోలీసుల చేరుకుని నచ్చజెప్పి ప్రయత్నం చేశారు. రహదారిపై ఆందోళన చేపట్టడం వల్ల ట్రాఫిక్ నిలిచిపోయి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

## తానా ప్రపంచ స్థాయి కార్టూన్ల పోటీల ఫలితాలు

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు భాష-సంస్కృతిపై అమెరికాకు చెందిన తానా సంస్థ ఇటీవల నిర్వహించిన కార్టూన్ పోటీల ఫలితాలను వెల్లడించారు.ఈ ఫలితాల వివరాలను నిర్వాహక కమిటీ సభ్యులు తానా ప్రపంచ తెలుగు సాహిత్య వేదిక అధ్యక్షులు ప్రసాద్ తోటకూర, తెలుగుకార్టునిస్టుల సంఘం నాయకులు కలిమిశ్రీ,కళాసాగర్‌లు మీడియాకు వివరించారు.ఈ కార్టన్‌లకు సంబంధించి విజేతలకు మొత్తంగా రూ.లక్ష వరకు బహుమతులను నగదుగా ప్రకటించారు.అత్యుత్తమ కార్టూన్ల విభాగంలో ధర్, నాగిశెట్టి(విజయవాడ),పైడి శ్రీనివాస్(వరంగల్), హైదారాబాద్‌కు చెందిన ప్రసిద్ధి. సముద్రాల, వర్చస్వీ, ఎస్‌వి రమణ, తోపల్లి ఆనంద్‌లకు, సుధాకర్(ఒడిశా),హరికృష్ణ(కలువపాముల), ప్రేమ్(విశాఖ),పిస్క వేణుగోపాల్(జగిత్యాల) నిలిచారు. వీరికి రూ.అయిదువేల నగదు బహుమతి అందిస్తామన్నారు.వీలైతే ప్రశంసా పత్రం ఇస్తామన్నారు. ఉత్తమ కార్టున్‌ల విభాగంలో బాల(విజయవాడ), కామేష్ లేపాక్షి(హైదారాబాద్), ఎం.ఎ.రవూఫ్, డి.శంకర్(కోరుట్ల), గోపాలకృష్ణ(పెనుగొండ), దొరశ్రీ(నెల్లూరు), శేఖర్(రాజమహేంద్రవరం), కశ్యం (విశాఖ), ఆనంద్ గడి( రాజుపాలెం), బొమ్మన్(కంకిపాడు),భూపతి(కరీంనగర్), అంతోటి ప్రభా కర్ లకు(కొత్తగూడెం) రూ.3వేల నగదు బహుమతి అందిస్తారు.అందుబాటులో ఉంటే ప్రశంసా పత్రాలు ఇస్తారు. విజేతలకు ఈ నెల 22న బహుమతులను అందిస్తారు. న్యాయనిర్ణేతలుగా కిరణ్‌ప్రభు (అమెరికా), అరవిందరావు(లండన్), ప్రశాంతి చోప్రా (దుబాయ్)లు వ్యవహరించారు.

# పర్యాటకరంగం అభివృద్ధికి కృషి: మంత్రి రోజా

## సహనం కోల్పోయిన వారే విషప్రచారం చేస్తారు

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** పర్యాటకరంగం అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ఆర్కె రోజా తెలిపారు .రాజకీయాల్లో సహనం కొల్పోయిన వారే విషప్రచారంతో జనాన్ని రెచ్చగొట్టాలని ఆలోచన చేసే నాయకులకు ప్రజలు గట్టిగానే గుణపాఠం చెబుతారన్నారు.భవానీ ద్వీపంలో నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలు ముగిసాయి.ఈ సందర్భంగాను, వర్తమాన రాజకీయాంశాలపైన ఆమె మీడియాతో మాట్లాడుతూ చూస్తుండండి రాష్ట్రంలో రాబోయే రోజుల్లో పర్యాటక,సాంస్కృతిక రంగాల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటాయన్నారు. దేశంలో పర్యాటకరంగంలో రాష్ట్రం మూడో స్థానంలో ఉందన్నారు.మంత్రిగా తనకు మరో 18 నెలలు సమయం ఉందన్నారు.ఈ రంగాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. కళాసాంస్కృతిక ఉత్సవాలను నిర్వహించిన వృద్ధ కళాకారులకు అండగా నిలుస్తున్నామన్నారు.భవాని దీపంలో మంత్రి రోజా పిల్లలతో సందడి చేసారు. ఊయలు ఊగుతూ, కోలాటం ఆడుతూ కుండలను చేస్తూ సందడి చేసారు. అమ్మవారికి, గంగిరెద్దులకు పూజలు చేసారు. కళాకారులను సన్మానించి బహుమతులు అందజేసారు.స్టాళ్ళను పరిశీలించారు.చిలక జోస్యం చెప్పించుకున్నారు.రాజకీయాల్లో రెచ్చగొట్టేందుకు అనేక రకాలుగా వ్యవహరిస్తారన్నారు. విధాన పరంగా ఎదుర్కొలేక అసభ్య,అశ్లీల పదాలు వాడతారన్నారు.తనపై ఎవ్వరైనా అనుచితంగా మాట్లాడినా, సీఎం జగన్‌పై విప్షచారం చేసినా ఊరుకొనన్నారు.అయినప్పటికి తాము సీఎం ఆదేశాలను అనుసరించి సహనంతో ఉంటామన్నారు.జబర్దస్త్ కళాకారులు చిన్న ఆర్టిస్టులని వాళ్ళు ఎదో అన్నారని తాను ఏమీ మాట్లాడాలన్నారు.హైపర్ ఆది విషయాన్ని ప్రస్తావిస్తూ అతనో పిల్ల పిత్తర కాయ అన్నారు.పెద్ద పిల్ల పిత్తర కాయ మెప్పుకోసం మాట్లాడారన్నారు.పవన్‌కే వ్యక్తిత్వం లేదు,ఉంటే ప్రజలు చీకొట్టినా,రాజకీయాల్లో వెన్నుపోటుతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు చంకలో ఎందుకు చేరతాడన్నారు.ప్యాకేజీ స్టార్,కన్నింగ్ స్టార్ వచ్చే ఎన్నికలే చివరివన్నారు.జగన్ ఎన్ని శక్తులు కలిసినా ఏమీ చేయలేరన్నారు.లోకేష్ పాదయాత్ర చేసుకుంటే చేసుకోమనండన్నారు.తమ పార్టీ విజయావకాశాలను ఎవ్వరు దెబ్బతీయలేరన్నారు. పవన్, చంద్రబాబు ఎన్నితప్పుడు ప్రచారాలు చేసినా వారి సభలకు జనం రావడం లేదన్నారు. అందుకే ఇరుకు స్థలాల్లో పెట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారన్నారు.జనం కోసం ఇంతగా శవ రాజకీయాలు చేయాలా ? అనిప్రశ్నించారు, ప్రజలు తమను నమ్మడంలేదని తెలిసినందునే పవన్ సహనం కోల్పోతున్నా రన్నారు. పవన్,చంద్రబాబుకు స్త్రీల పట్ల ఎంత గౌరవం ఉందో తనకు తెలుసునన్నారు. ఎన్నికల్లో టీడీపీ తరపున తాను శాసనసభకు పోటీ చేసి ఒడి పోయానన్నారు.తాను దివంగత వైఎస్సార్ స్ఫూర్తి తోను,చంద్రబాబు కుట్ర రాజకీయాలకు విసిగి వైకాంగ్రెస్‌లో చేరానన్నారు. తన పట్ల ఆ సందర్భంలో టీడీపీ వాళ్ల తనను ఎంత దిగజారి అవమానపరిచారో జనం మర్చిపోలేదన్నారు. సీఎం జగన్ ఆశీస్సులతో రెండు సార్లు ఎంఎల్‌ఏగా గెలిచానన్నారు.ఇప్పుడు సీఎం జగన్ తనకు మంత్రి పదవి ఇచ్చారన్నారు.



పిల్లలతో కోలాటమాడుతున్న మంత్రి రోజా



## పుణ్యక్షేత్రంలో 'సంపంగి' మొక్క విశిష్టత

**తిరుమల,జనవరి 17 ప్రభాతవార్తప్రతినిధి:** చారిత్రక ఆచార వ్యవహారాల్లో ప్రాముఖ్యత ఆధారంగా తిరుమల క్షేత్రం ప్రాశస్త్యాన్ని అనుసరించి స్థల వృక్షంగా 'సంపంగి' మాగ్నోలియా చంపక విశిష్టత సంతరించుకుంది. తిరుమలలో సంప్రదాయ ఉద్యానవనాలను టిటిడి అభివృద్ధిచేస్తున్న విషయం విదితే. తిరుమలలో ప్రతిరోజూ పూజాదికాల సమయంలో శ్రీవేంకటేశ్వరస్వామిని అలంకరించే దివ్య పుష్పాలలో ,శాస్త్రీయంగా మాగ్నోలియా చంపక అని పిలిచే సంపంగి ప్రధానం. పురాణ ఆధారాలను అనుసరించి భవిష్యోత్తర పురాణంలోని 13వ అద్యాయంలోని 33,34 దశ్లోకాలు ప్రకారం శ్రీవారికి ఆలయాన్ని నిర్మించే సమయంలో సంపంగి వనాన్ని తొలగించవద్దని సాక్షాత్తు శ్రీనివాసుడే స్వయంగా తొండమాన్ చక్రవర్తికి సూచించినట్లు ఆధారాలు. నేటికీ నడిమిపడికావలి గోపురం,మహాద్వార గోపురం మధ్య 30 అడుగుల ప్రాకారం సంపంగి ప్రాకారం అని పేరు. తిరుమల ఆలయ పూజా కైంకర్యాలలో ఈ సంపంగి పుష్పం ప్రాధాన్యతను చారిత్రక ప్రాముఖ్యత దృష్ట్యా సంపంగి తిరుమలక్షేత్రం స్థల వృక్షంగా పేర్కొనబడింది. ఆలయంలోపల సంపంగి ప్రాకారంలోనే ఏడుకొండల వాడికి నిత్యకల్యాణోత్సవం జరిపిస్తున్నారు.

# రాయల పాలనను మరిపిస్తున్న 'జగనన్న' పాలన

## రాష్ట్రంలో సుపరిపాలన: ఎంఎల్ఏ బియ్యపు మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి,జనవరి 17 ప్రభాతవార్త:** రాలయ సీమను రతనాల సీమగా నాడు శ్రీకృష్ణదేవరాయాలు పరిపాలిస్తే నేడు జగనన్న నవరత్నాలతో సుపరిపాలన అందిస్తున్నారని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు.మంగళవారం పార్టీ కార్యాలయంలో ఆంధ్రభోజుడు శ్రీకృష్ణదేవరాయల జయంతిని ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో శ్రీకృష్ణదేవరాయల చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలతో నింపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయనగర సామ్రాజ్య అధినేత శ్రీకృష్ణదేవరాయల పాలన ఎంతో ప్రభావాన్ని చేపట్టిందన్నారు. దేశ భాషలందు తెలుగులెస్స అని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి శ్రీకృష్ణదేవరాయాలన్నారు. సాహిత్యానికి, శిల్పకళలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారన్నారు. తన పరిపాలనా శక్తితో సుపరిపాలన అందించటమే కాకుండా అన్ని వర్గాలను అన్ని మతాలను ఆకట్టుకుంటూ రాయలసీమను రతనాల సీమగా పరిపాలించారని వివరించారు. ఆయన పరిపాలనను ఆదర్శంగా తీసుకొని నేడు రాయలసీమ బిడ్డ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 'నవరత్నాలను' రూపకల్పన చేసి అమలు చేస్తూ 'రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి' సాధిస్తూ అందరి చేత మన్ననలను అందుకుంటున్నారన్నారు. శ్రీకృష్ణదేవరాయల జయంతిని నిర్వహించటం తన అదృష్టమన్నారు. శ్రీకాళహస్తిలో శ్రీకృష్ణదేవరాయలు తన దిగ్విజయయాత్రకు నిదర్శనంగా ఇక్కడ రాజగోపురం నిర్మించి సుమారు 500 సంవత్సరాల పాటు మనుగడ సాగించి ఈ తరానికి కను విందు చేసిందన్నారు.శ్రీకాళహస్తితో శ్రీకృష్ణదేవరాయల అనుబంధం విడదీయరానిదన్నారు. ఆయన సోదరుడు అచ్యుత దేవరాయల పట్టాభిషేకం శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించటం ఈ ప్రాంతం గుర్తింపుకు నిదర్శనంగా చెప్పవచ్చు అని శాసనసభ్యుడు వివరించారు. ఆయన విగ్రహాన్ని రాజగోపురం ఏర్పాటుకు పరిశీలిస్తామని వివరించారు. శ్రీకాళహస్తీలో ఆ సామాజిక వర్గానికి సంబంధించిన భవన నిర్మాణానికి స్థలం కేటాయించామన్నారు. తన గెలుపుకు బలిజ సామాజిక వర్గం చూపిన శ్రద్ధ ఎన్నటికి మరులేనన్నారు.

**కాపు నేస్తంతో గుర్తింపు:** రాష్ట్రాన్ని పరిపాలించిన ఆంధ్రభోజుని పాలనను ఆదర్శవంతంగా చేసుకొని పరిపాలిస్తున్న ముఖ్యమంత్రి జగనన్న కాపు సామాజిక వర్గానికి గుర్తింపు ఇస్తూ 'కాపు నేస్తం' ఏర్పాటు చేసి ఆదుకుంటున్నారన్నారు. నాడు ప్రజారంజకంగా పరిపాలించిన శ్రీకృష్ణదేవరాయలు తిరుమలేశునికి ఆందజేసిన బంగారు ఆభరణాలు నేటికి ఆకర్షణీయంగా ఉందన్నారు.ఆయన పాలనలో ఎన్నో గోపురాలు నిర్మించిన ఘనత శ్రీకృష్ణదేవరాయాలకేదక్కిందన్నారు.నేడుజగనన్న ఆయన పాలనను మరిపించే విధంగా పరిపాలిస్తున్నారన్నారు.శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డితో పాటు పలువురు పట్టణ ప్రముఖులైన కాపు సామాజిక వర్గం పాల్గొన్నారు.




శ్రీకృష్ణదేవరాయాల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి

# రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో ఆత్మహత్య ఘటనపై సిఐ సహా నలుగురు సస్పెన్షన్

## అనంతపురం రేంజ్ డిఐజి ఎం.రవిప్రకాష్

**అనంతపురం, జనవరి 17 ప్రభాతవార్త బ్యూరో:** రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో కురుబ రామాంజినేయులు అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటనలో సిఐ శ్రీనివాసులు, కానిస్టేబుళ్లు మధుబాబు, గంగన్న, హోంగార్డు రమేష్‌లను సస్పెండ్ చేస్తూ అనంతపురం రేంజ్ డిఐజి ఎం.రవిప్రకాష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లిని విచారణ అధికారిగా నియమించి ఆ ప్రాథమిక నివేదిక ఆధారంగా సస్పెండ్ చేశారు. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని రేంజ్ పరిధిలోని పోలీసు అధికారులకు డిఐజి ఆదేశాలు జారీ చేశారు. పోలీస్‌స్టేషన్‌కు ఎవర్నీ అనవసరంగా తీసుకురాకూడదని, అవసరమైన పిలిపించినా వెంటనే విచారించి 24 గంటల్లోపు కోర్టు ముందు హాజరు పరచాలన్నారు. ఇలా కాకుండా రాయదుర్గం తరహా ఘటనలకు తావిస్తే ఎస్సైలు, సిఐలనే కాదు డిఎస్పీలపై కూడా చర్యలు తప్పవని డిఐజి హెచ్చరించారు.



# ఆర్టీసీకి లాభాల పండుగ: ఆదరించిన ప్రయాణికులందరికీ ధన్యవాదాలు

**సచివాలయం. జనవరి 17, ప్రభాతవార్త:** సంక్రాంతి ప్రత్యేక బస్సులకు సాధారణ ఛార్జీలు వసూలు చేయడం వలన ప్రయాణికులు ఇతర వాహనాలను ఆశ్రయించకుండా ఏపీఎస్ఆర్‌టిసీ బస్సులకే ఎక్కువ ప్రధాన్యత చూపారని, దీంతో ఆర్టీసీకి లాభాల పండుగతో పాటు స్థూల ఆదాయం బాగా పెరిగిందని ఆర్టీసీ అధికారులు తెలిపారు. గత సంవత్సరం సాధించిన ఆదాయం రూ.7.17 కోట్లుతో పోలిస్తే ఈ సంవత్సరం 50 శాతం అదనపు ఛార్జీలు లేకుండా అదనంగా రూ.7.90 కోట్ల ఆదాయం ఆర్జించడం జరిగిందన్నారు. గత ఏడాది ఇవే రోజుల్లో సాధించిన రూ.107 కోట్ల ఆదాయం కంటే ఈ సంవత్సరం రూ.141 కోట్ల ఆదాయాన్ని ఏపీఎస్ఆర్‌టిసీ సాధించగలిగిందన్నారు. సంక్రాంతి ముందు రోజుల్లో అనగా 06.01.2023 నుండి 14.01.2023 వరకు ఏపీఎస్ఆర్‌టిసీ రికార్డు స్థాయిలో 3392బస్సులు నడిపిందన్నారు. సాధారణ ఛార్జీలకే తగిన సంఖ్యలో ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉన్నందున ఏపీ, తెలంగాణ, తదితర ప్రాంతాల ప్రజలు ప్రవేటు బస్సులు కంటే ఏపీఎస్ఆర్‌టిసీ బస్సులకే అధిక ప్రాధాన్య తనిచ్చారన్నారు. తిరుగు ప్రయాణ టిక్కెట్ ఛార్జీలపై 10 శాతం రాయితీ సౌకర్యం కూడా ప్రయాణికులను ఏపీఎస్ఆర్‌టిసీ వైపు ఆకర్షించేలా చేసిందన్నారు. గత ఏడాది హైదరాబాద్ నుండి ఏపీలోని వివిధ ప్రాంతాలకు ఏపీ ఎస్ఆర్‌టిసీ 824 బస్సులు నడపగా, ఈ సంవత్సరం 1483 ప్రత్యేక బస్సులను నడిపిందన్నారు. ముఖ్యంగా హైదరాబాద్, బెంగళూరు, చెన్నై మరియు ఇతర అంతరాష్ట్రాలకు వెళ్లే తిరుగు ప్రయాణికుల కోసం రద్దీని బట్టీ ముందుస్తు సీట్ల రిజర్వేషన్ కల్పిస్తూ, నిరంతరం బస్సులు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఏపీఎస్ ఆర్‌టిసీ సేవలను విశేషంగా ఆదరించిన ప్రయాణికులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆర్టీసీ అధికారులు ప్రకటనలో తెలిపారు.

# నేటి నుంచి నర్సాపూర్- యశ్వంతపూర్- నర్సాపూర్‌ల మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, జనవరి 17 ప్రభాతవార్త:** ప్రస్తుత పండుగ సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వేశాఖ, నర్సాపూర్- యశ్వంతపూర్- నర్సాపూరుల మధ్య ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 18న బుధవారం నర్సాపూర్ నుంచి యశ్వంతపూర్‌కు బయలు దేరే నెంబర్ 07153 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు మధ్యాహ్నం 3:30 గంటలకు నర్సాపూర్ నుంచి బయల్దేరి మరు సటి రోజు ఉదయం 10:50 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07154 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 19న గురువారం మధ్యాహ్నం 3:50గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 8:30 గంటలకు నర్సాపూర్ చేరుకుంటుంది. అలాగే నర్సాపూర్ నుంచి యశ్వంతపూర్‌కు వెళ్లే నెంబర్ 07156 మరో ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు ఈ నెల 20న శుక్రవారం మధ్యాహ్నం 2:20గంటలకు నర్సాపూర్ నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 10:30 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07157 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 21న శనివారం సాయంత్రం 5:20 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 10:30 గంటలకు నర్సాపూర్ చేరుకుంటుంది.

ఈ రైళ్లు మార్గ మధ్యంలో పాలకొల్లు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, నర్సారావుపేట, దొనకొండ, మార్కాపురం, గిద్దలూరు, నంద్యాల, ద్రోణాచలం (డోన్), అనంతపురం, ధర్మవరం, హిందూపురం, యలహంకలలో నిలుస్తాయి.

# తప్పిన పెను ప్రమాదం

## కెకె లైన్లో పట్టాలు తప్పిన ప్యాసింజర్ రైలు

## ఇబ్బందులు పడ్డ ప్రయాణీకులు, పర్యాటకులు

## యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు పనులు చేపట్టిన రైల్వే సిబ్బంది

**అనంతగిరి, జనవరి 17 ప్రభాతవార్త :** కెకె లైన్లో ప్యాసింజర్ రైలులో ఒక బోగి పట్టాలు తప్పడంతో పెను ప్రమాదం తప్పింది. అనంతగిరి మండలంలో కేకె లైన్ శివలింగపురం రైల్వేస్టేషన్ వద్ద విశాఖపట్నం నుంచి కిరండోల్ వెళ్తున్న ప్యాసింజర్ రైలు పట్టాలు క్రాస్ అవుతుండగా అందులో ఒక బోగి చక్రాలు తప్పిపోవడంతో పట్టాలు తప్పింది. లోకో పైలెట్ అప్రమత్తంగా వ్యవహరించడంతో ప్రయాణీకులకు పెను ప్రమాదం తప్పిపోయింది. దీంతో ప్రయాణీకులు అంతా ఊపిరి పీల్చుకున్నారు. ప్యాసింజర్ రైలు పట్టాలు క్రాస్ అవుతున్న సమయంలోని 10 స్పీడ్ వెళ్తుందని, రైల్వే సిబ్బంది తెలిపారు. రైల్వే సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులు చేపట్టారు. సుమారు మూడు గంటలపాటు నిలిచిపోవడంతో ప్రయాణీకులు, పర్యా టకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పట్టాలు తప్పిన బోగిని తప్పించి మిగతా బోగీలతో ప్యాసింజర్ రైలును నడిపారు. కెకె లైన్ లోని 12 గంటల నుంచి యధావిధిగా రాకపోకలు కొనసాగాయి.



# కపిలేశ్వర ఆలయంలో నవగ్రహ హోమం



**తిరుమల,జనవరి 17ప్రభాతవార్తప్రతినిధి:**తిరుమలతిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని తిరుపతిలోని ప్రముఖ శైవాలయం కపిలేశ్వరస్వామి ఆలయంలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు నిర్వహిస్తున్న హోమమహోత్సవాల్లో మంగళవారం నవగ్రహ హోమం శాస్త్రోక్తంగా జరిగింది. ఉదయం 8.30గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు పుణ్యాహవచనం, కలశస్థాపన,నవగ్రహ ఆవాహనం, అగ్నిప్రతిష్ట, హోమం, లఘుపూర్ణాహుతి, నివేదన, హారతి సమర్పించారు. కాగా ఆలయంలో ఐదురోజులుపాటు వరుసగా గణపతిహోమం, సుబ్రమణ్యస్వామిహోమం,దుర్గ,లక్ష్మీ,సరస్వతి హోమం, నవగ్రహహోమం, దక్షిణామూర్తి హోమం, రుద్ర, మృత్యుంజయ హోమాలు జరగనున్నాయి. సోమవారం నుంచి మొదలైన ఈ హోమాల్లో బుధవారం ఉదయం దుర్గా,లక్ష్మీ, సరస్వతి, సుబ్రమణ్య స్వామిహోమం నిర్వహించనున్నారు. ఈ హోమంలో కపిలతీర్థంఆలయ డిప్యూటీఇఒ దేవేంద్రబాబు, ఏఇఒ పార్థసారధిరెడ్డి, టిటిడి ఛైర్మన్ సుబ్బా రెడ్డి సతీమణి స్వర్ణలత రెడ్డి. అర్చకులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వాసుల చెంతకు వెంకన్న ఆలయం!

## త్వరలో భూమిపూజ పనులకు టిటిడి కార్యాచరణ

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని త్వరలో తెలంగాణ రాష్ట్రం కరీంనగర్‌లో నిర్మించేందుకు తిరుమల ప్రాధాన్యత ఉంది. ఈ నేపథ్యంలో అక్కడ ఇష్టదైవమ్ వెంకన్న ఆలయాన్ని నిర్మించేందుకు దృష్టి పెట్టారు. నియోజకవర్గ ప్రజల కోరిక మేరకు



తిరుపతి దేవస్థానం సిద్ధమైంది. ఇందుకు అవసరమైన కార్యాచరణ కూడా టిటిడి అధికారులు రూపొందిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఏడుకొండల వెంకన్న ఆలయాలను టిటిడి నిర్మించి ఆయా ప్రాంతాల వాసులకు స్వామివారి సేవలను దగ్గర చేస్తున్న విషయం విదితమే. ఇందులో భాగంగానే తెలంగాణా ప్రభుత్వం 10 ఎకరాల స్థలాన్ని టిటిడికి కేటాయించింది. ఈ స్థలంలో గోవిందుని ఆలయం నిర్మించి తిరుమల ఆలయంలో జరుగుతున్న తరహాలోనే అన్ని రకాల సేవలు, నిత్య కైంకర్యాలు నిర్వహించేందుకు చూస్తుంది. ఇటీవల జరిగిన డయల్ యువర్ ఇఒ కార్యక్రమానికి కరీంనగర్ నుంచి ఓ భక్తుడు శ్రీవారి ఆలయం నిర్మాణం విషయంగా ఇఒ ఏవి ధర్మారెడ్డిని కోరారు. తెలంగాణా ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కరీంనగర్ జిల్లాపై ప్రత్యేక కెసిఆర్ 10 ఎకరాల స్థలాన్ని కూడా మంజూరు చేశారు. ఈ స్థలాన్ని త్వరలోనే టిటిడి అధికారుల బృందంపరిశీలించనుంది. తిరుమల వేంకటేశ్వరస్వామి కొందరి దేవుడు కాదని, ప్రపంచంలోని కోట్లాదిమంది హిందూ భక్తుల అందరి దేవుడని నిరూపిస్తూ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు టిటిడి వేంకటేశ్వరస్వామి ఆలయాలనునిర్మిస్తోంది. ఇప్పటికేమంచుకొండలు జమ్మూనగరంలోనూ టిటిడి ఆలయాన్ని నిర్మిస్తున్న విషయంవిదితమే. త్వరలో ముంబైనగరంలో పెద్దఎత్తున వెంకన్న ఆలయాన్ని నిర్మించేందుకు టిటిడిసన్నాహాలు చేస్తోంది. ఇక తెలుగురాష్ట్రాలకు సంబంధించి కరీంనగర్‌లో దేవదేవుడి ఆలయాన్నిఅక్కడి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా 10 ఎకరాల స్థలంలో విశాలంగా నిర్మించే పనులకు శ్రీకారం చుట్టనుంది.

# రేపటి నుంచి విద్యుత్‌ఛార్జీలపై ప్రజాభిప్రాయ సేకరణ

**తిరుపతి,జనవరి 17ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణా మండలి (ఏపిఈఆర్‌సి) ఆధ్వర్యంలో ఈనెల 19వతేదీ నుంచి మూడురోజులపాటు విద్యుత్‌ఛార్జీల ప్రతిపాదనలపై వర్చువల్ పద్ధతిలో ప్రజాభిప్రాయసేకరణ జరుగుతుందని ఏపిఈఆర్‌సి ఛైర్మన్ జస్టిస్ సివి నాగార్జునరెడ్డి తెలిపారు. ఇందుకు అవసరమైన పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఎస్‌పిడిసిఎల్ , సిపిడిసిఎల్, ఈపిడిసిఎల్ మూడు విద్యుత్ పంపిణీ సంస్థలకు సంబంధించిన అధికారులు విశాఖపట్నం నుంచి పాల్గొననున్నారు. ఏపిఈఆర్‌సి ఆధ్వర్యంలో మంగళవారం మాక్‌డ్రిల్ (నమూనా ప్రజాభిప్రాయ సేకరణ) కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 19నుంచి మూడురోజులపాటు జరగనున్న ప్రజాభిప్రాయ సేకరణలో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డిస్కమ్‌ల సిఎండిలకు జస్టిస్ సివి నాగార్జునరెడ్డి సూచించారు. గత రెండేళ్ళ తరహాలోనే ఈ ఏడాది కూడా రాష్ట్రవ్యాప్తంగా ఆయా జిల్లాల్లోని సమీప విద్యుత్ ఆపరేషన్ సర్కిల్ కార్యాలయాలు ,డివిజన్ కార్యాలయాలవద్ద నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తమ అభిప్రాయాలను తెలియజేయవచ్చని సూచించారు. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని ప్రజలు వీక్షించేందుకు వీలుగా హెచ్‌టిటిపిఎస్:// ఎన్‌క్యాబ్స్‌ట్రీమింగ్స్. కామ్/ఏపిఈఆర్‌సిపబ్లిక్‌హియరింగ్ వెబ్‌లింక్ ద్వారా ప్రత్యక్షప్రసారం చేయనుంది.



వార్త


కొన్ని సందర్భాల్లో మౌనమే
భయంకరమైన విమర్శ అవుతుంది.

-చార్లెస్ బక్స్‌టన్

# పెరుగుతున్న పేదరికం

ధనిక, పేదల మధ్య వ్యత్యాసం తగ్గించి సమసమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అందుకోసం పేదల అభ్యున్నతికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నామని పాలకులు పదేపదే చెప్పుకుంటున్నా ధనికులు మరింత లక్ష్మీపుత్రులుగా ఎదిగిపోతున్నారు. పేదలు మరింత పేదలుగా దిగజారిపోతున్నారు. భారతదేశంలోనే కాదు ఈ పరిస్థితి ప్రపంచవ్యాప్తంగా పరిశీలించినా స్పష్టమవుతున్నది. ప్రపంచంలోని ఒక్కశాతం లక్ష్మీపుత్రుల సంపాదన మిగతా జనాభా మొత్తం సంపాదన కంటే రెండింతలు ఎక్కువని హక్కుల సంఘం ఆక్స్‌ఫామ్ ఇంటర్నేషనల్ తన వార్షిక అసమానతల నివేదికలో తాజాగా వెల్లడించింది. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థికవేదిక వార్షిక సదస్సులో సోమవారం ఈ నివేదికను ఆక్స్‌ఫామ్ విడుదల చేసింది. పేదలు మరింత పేదలుగా దిగజారిపోతున్నారని, కుబేరుల ఆదాయం అంతకంతకు పెరిగిపోతున్నదని పేద,ధనికుల మధ్యవ్యత్యాసం మరింతగా ఎక్కువ అవుతున్నదని అభిప్రాయపడింది.వస్తువులు, సేవల కోసం ధనికుడి కంటే పేదలే అధికమొత్తం పన్నులు చెల్లిస్తున్నారని ఆ నివేదికలో స్పష్టం చేసింది. భారతదేశంలో కూడా పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. దేశం మొత్తం సంపదలో నలభైశాతం కంటే అధిక సంపద కేవలం ఒకశాతం జనాభా ఉన్న లక్ష్మీపుత్రుల చేతుల్లో ఉంది. భారత్‌లోని అగ్రస్థానంలో ఉన్న పదిమంది కుబేరుల సంపదపై ఐదు శాతం పన్ను, లేక వందమంది కుబేరుల సంపదపై రెండువందల శాతం పన్ను విధిస్తే లభించే మొత్తంతో దేశంలోని విద్యకు దూరమైన కోట్లాది మంది పిల్లలందరిని పాఠశాలలకు పంపవచ్చునని అభిప్రాయపడింది. అంతేకాదు దేశంలోని కుబేరుల మొత్తం సంపదపై ఒక్కసారి రెండు శాతంపన్ను విధిస్తే వచ్చే మూడేళ్లపాటు దేశంలో పౌష్టికాహార లోపం లేకుండా చేయడానికి అవసరమైన నలభైవేల కోట్లకుపైగా నిధులు సమకూరుతాయని వెల్లడించింది. భారత్‌కు సంబంధించి ప్రస్తావిస్తూ 2021-22లో వసూలు అయిన మొత్తం 14.83 లక్షల కోట్ల జిఎస్టీలో ఏకంగా 62 శాతం ఆదాయసూచీలో దిగువనున్న యాభైశాతం మంది సామాన్య పౌరుల నుంచే వచ్చిందని స్పష్టం చేసింది. మొదటి పదిస్థానాల్లో ఉన్న కుబేరుల నుంచి కేవలం మూడుశాతమేనని ఆ నివేదికలో స్పష్టం చేశారు. ఇప్పటికైనా దీనిని మార్చాలని సంపద పన్ను,వారసత్వ పన్ను, తదితరాల ద్వారా సంపన్నులు కూడా తమ ఆదాయానికి తగ్గట్టుగా పన్ను చెల్లించేలా చూడాలని సలహాఇచ్చారు. ఈ లక్ష్మీపుత్రులపై మరింత పన్నులు విధించడం ద్వారానే అసమానతలు తగ్గించి ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసుకోగలరని సూచించింది. ఇప్పుడే కాదు గతంలో కూడా ఎన్నోనివేదికలు ఈవిషయంలో స్పష్టమైన అభిప్రాయాలు వెల్లడించాయి. పేదలు,ధనికుల మధ్య పెరుగుతున్న అంతరాయం సమాజంపై తీవ్రప్రభావం చూపుతున్నది.ఇటీవల కరోనా సమయంలో పేదలుపడిన అవస్థలు అన్నీఇన్నీకావు. కరోనా ప్రభావంతో ఆర్థికవ్యవస్థ చిన్నాభిన్నం కావడంతో పరిశ్రమలు మూతపడి ఎందరో కార్మికులు బజారునపడ్డారు.వారికి ఇప్పటికీ సరైన జీవనోపాధి లేదనే చెప్పొచ్చు. దేశంలో అర్థాకలితో అల్లాడుతున్న కోట్లాది మందికి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బియ్యం లాంటిపథకాలు కొంత చేయూతనిస్తున్నా వారి ఆదాయం మాత్రం పూర్తిగా తగ్గిపోవడంతో కోలుకోలేకపోతున్నారు. మరోకపక్క కొందరు సంపన్నుల ఆదాయం కరోనా సమయంలో కూడా వేలాది కోట్ల రూపాయలు పెరిగింది. దీంతో ఆర్థికఅసమానత గతంలో లేనంతగా పెరిగిపోయింది.మొత్తంమీద ఈ కరోనా సమయంలో కూడా సంపన్నుల సంపద మరింత పెరిగిపోగా,పేదల సంపాదన దారుణంగా పడిపోయింది. ఆకలితో అల్లాడిపోయే పరిస్థితులు దాపురిస్తున్నాయి.2030 నాటికి ఆకలి సమస్యను అధిగమించాలని నిర్దేశించుకున్న లక్ష్యం నెరవేరడానికి మరో ఏడేళ్ల మాత్రమే మిగిలి ఉండగా యేటా ఆకలితో అలమటించేవారి సంఖ్య తగ్గడం అటుంచి పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. 2021లో ప్రపంచవ్యాప్తంగా 82.8కోట్ల మంది ఆకలిసమస్యను ఎదుర్కొన్నారు. దీనిని తీవ్రంగా పరిగణించి ఆకలి సమస్యను ప్రపంచం నుంచి తరిమివేయాలని 2015లో ఐక్యరాజ్యసమితి నిర్దేశించుకున్నది. కాగా ఇప్పుడు అది పద్దెనిమిదికోట్ల మంది ఎక్కువ అయ్యారు. 2019లో కరోనా వచ్చిన తర్వాత పదిహేను కోట్లమంది అధికమయ్యారు. దీనికితోడు పౌష్టికాహార లోపంతో అనారోగ్యంపాలవుతున్న వారిసంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. దక్షిణాసియా,కొన్ని ఆఫ్రికా దేశాల్లో పేదరికం ఛాయలు అధికంగానేఉన్నాయి.1990తోపోలిస్తే ఆ దేశాల్లో జనాభా ఎంత పెరిగిందో పేదలసంఖ్య కూడా అంతేస్థాయిలో పెరిగిపోతున్నది. భారతదేశానికి సంబంధించి పేదరికంపై అలుపెరగని పోరాటం చేస్తున్నా, లక్షలాది కోట్ల రూపాయలతో వివిధపథకాలు రూపొందించి అమలు చేస్తున్నా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. స్వల్ప వృద్ధి సాధించడమే తప్ప పేదరికాన్ని ఆశించిన స్థాయిలో నిర్మూలించలేకపోతున్నారు. పేద కుటుంబాలకు ఆకలి బాధలు లేకుండా చేయాలనేలక్ష్యంతో ఎన్నో సబ్సిడీ పథకాలు ప్రభుత్వం నిర్వహిస్తున్నది. ప్రజాపంపిణీ వ్యవస్థ ఇందులో అతి ముఖ్యమైనది. ఎన్ని పథకాలు రూపొందించినా, మరెన్ని నిధులు వెచ్చించినా పేదరికంపై పోరాటం ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదనేది వాస్తవం. ఆర్థికాభివృద్ధితోపాటు సంపద పంపిణీ, వ్యవసాయరంగంలో సంస్కరణలు, వైద్యసేవల విస్తరణ, విద్య, తదితర అంశాలపై పాలకులు దృష్టి పెట్టాలి.

స్నేహితుని సంపాదించుకోవడానికి ఏకైక మార్గం స్నేహంగా ఉండడమే.



ఎమర్సన్

మార్పు అంటే ప్రపంచానికి గిట్టదు. కాని మార్పువల్లనే అభివృద్ధికి అవకాశం కలుగుతుంది.



శామ్యూల్ బట్లర్

## ప్రజావాక్కు



### పాల కేంద్రాల్లో తనిఖీలు చేపట్టాలి

పాలను ఎక్కువ కాలం నిలువ ఉంచేందుకు శవాలకు ఉపయోగించేఫార్మాల్డిహైడ్‌ను అందులోవాడుతున్నట్టు ఇటీవలే ఆహార భద్రత అధికారులు గుర్తించడం యధేచ్ఛగా జరుగుతున్న పాల దందాకునిదర్శనం.యాదాద్రిజిల్లా కొండమడుగులో అధికారుల తనిఖీల్లో బండారం బయటపడింది. ఇలాంటి కల్తీ ఘటనలు గతంలో వెలుగుచూశాయి.ఈ జిల్లాలోని పల్లెలనుంచి పట్నానికి అత్యధిక పాల సరఫరా జరుగుతుంది. ఇలా జరగడం ప్రజల ఆరోగ్యం, ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తుంది. రాష్ట్రంలోని ప్రతి పాలసేకరణ, శుద్ధికేంద్రాల్లో ఫుడ్‌సేఫ్టీ అధికారులు ఆకస్మికతనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలి. వాటి అనుమతులు రద్దుచేసి భారీగా జరిమానా విధించాలి. నెలలో కనీసం రెండు సార్లు చేపట్టాలి. ఒక చోట నుంచి మరోచోటికి పాలు సరఫరా చేసే వాహనాలను దారుల్లో పోలీసులు, విజిలెన్స్ అధికారులు తనిఖీ నిర్వహించాలి. ప్రజలు నేరుగా పాడి రైతుల నుంచి పాలు సమకూర్చుకొని ఆరోగ్యం కాపాడుకోవాలి.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### కేంద్ర సంస్థలు దర్యాప్తు జరపాలి!

రాష్ట్రమంత్రులు పలువురు, వారి కుటుంబ సభ్యులు అక్రమంగా వందల ఎకరాల భూముల కొనుగోలుచేస్తున్న వార్తలు నిత్యం పత్రికల్లో వస్తున్నాయి. అసలు వారికి అంత ధనం ఎలా సమకూరింది? చట్టవిరుద్ధంగా భూ పరిమితిని మించి భూములు కొనుగోలు చేయడంపై కేంద్ర దర్యాప్తు సంస్థలు, ఆదాయ పన్నుశాఖ పూర్తిస్థాయి విచారణ జరపాలి. ఇలాంటి చట్టవ్యతిరేక లావాదేవీలు అధికార దుర్వినియోగంగానే భావించాలి. రాష్ట్రగవర్నర్ ఇవేమీ తనకు పట్టనట్లు చోద్యం చూడటం విచిత్రంగాఉంది. ఇలాంటి అక్రమలావాదేవీలపై అన్ని ప్రతిపక్ష రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ఐక్యంగా ఉద్యమించాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పదోన్నతులు, బదలీల పట్ల హర్షం

రాష్ట్రవ్యాప్తంగా అన్ని మేనేజ్‌మెంట్‌లలో టీచర్లకు త్వరలోనే బదలీలు, పదోన్నతులు నిర్వహిస్తామని సంక్రాంతి పండగ కానుకగా విద్యాశాఖ మంత్రి ప్రకటించడం అభినందనీయం. ఏళ్ల నిరీక్షణ ఫలించింది. తక్షణమే విధి విధానాలు ప్రకటించి షెడ్యూల్‌ని విడుదలచేయాలి. బదలీలు, పదోన్నతుల గురించి ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఉధ్యాయులు ఈసారి అయిన నిరాశానిస్పృహలకులోనుకాకుండా,సంక్రాంతి కానుకగా ప్రకటించిన బదలీలు, పదోన్నతులను వెంటనే అమలు చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### వైకాపాలో భయాందోళనలు!

జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ప్రతిపక్షనేత చంద్రబాబుతో సమావేశమైన నాటినుంచి వైకాపా మంత్రులు ధూషణల పర్వం ప్రారంభించారు. వారి ప్రేలాపనలు చూస్తుంటే వారు పూర్తిగా నిరాశనిస్పృహలకు లోనయినట్లు సామాన్యుడికి సైతం అవగతమవుతుంది. రాజకీయ విమర్శలు, ప్రతి విమర్శలు చేసు కోవచ్చు.కానీ వైకాపామంత్రులు సభ్యత, సంస్కారం మరిచి వ్యక్తిగతధూషణలకు దిగడంసరికాదు.అదివారికే నష్టం కలిగిస్తుంది. అధినేత మెప్పుకోసం అనుచిత వ్యాఖ్యలు చేస్తే భవిష్యత్తు పరిణామాలు ఎలా ఉంటాయో ఒకసారి ఈ మంత్రులు సమీక్షించుకోవాలి.మరోవైపు పవన్‌తో కలిసి ఎన్నికల బరిలోకి దిగుతామంటున్న బిజెపి నేతలు పవన్‌కళ్యాణ్‌పై చేస్తున్న అనుచిత వ్యాఖ్యలపై స్పందించకపోవడం ఆశ్చర్యంగా ఉంది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### న్యాయం జరిగేనా?

దేశంలో హింసావాదం పెచ్చుమీరిపోతోంది. దానితో సమాజంలో భయం, వణుకు పుట్టుకొస్తున్నాయి. బతుకులకు భద్రత కరవైపోయింది.ఎప్పుడు ఎటువంటి పరిస్థితులు ఎదుర్కోవలసి వస్తుందో తెలియకుండాపోతోంది. ఒక మహిళను కారుతో ఢీకొట్టి హతమార్చి కొన్ని మీటర్ల దూరం ఈడ్చుకుపోవడం, ఒక పోలీసు అధికారినీ కారుతో ఢీకొట్టి ఈడ్చుకుంటూపోయి హతమార్చడం, వేరొకరిని కారు బానెట్‌కు కట్టేసి భయభ్రాంతుల్ని చేయడం,భయంకరంగా హత్యలుచేసి అమృతదేహాలను ముక్కలుముక్కలుగా చేసి వివిధ చోట్లలో విసిరివేస్తూ పైశాచికంగా వ్యవహరిస్తుండడం, నేరంచేయడానికికాని, శిక్షలు అనుభవించడానికి నెరవకపోవడం ఆందోళనకలిగిస్తుంది.క్రూరమైన నేరాలు చేసే నేరగాళ్లకు నిజంగా శిక్షలు పడతాయా? బాధితులకు న్యాయం జరుగుతుందా?

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

### పెరుగుతున్న కాలుష్యనగరాలు

ప్రపంచవ్యాప్తంగా అత్యంత కాలుష్యనగరాలుగా పేరుపడిన మొదటి వంద నగరాలలో ఢిల్లీ, పూణె, అహ్మదాబాద్, హైదరాబాద్‌తోసహా అయిదు నగరాలుస్థానం సంపాదించుకొని బోలెడంత అప్రతిష్ఠ మూటగట్టుకున్నాయి. ఒకప్పుడు పచ్చని పంట పొలాలతో కళకళలాడుతుండే గ్రామాలకు నేడు పరిశ్రమలే ప్రధాన కాలుష్య కారకాలుగా మారాయి. ఏళ్ల తరబడిగా పరిశ్రమలువెదజల్లే వాయు,రసాయనికకాలుష్యంతో ప్రజలకు అంతుచిక్కనివ్యాధులు పుట్టుకొస్తున్నాయి. అభివృద్ధి అనే ముసుగులో జరుగుతున్న పర్యావరణ విధ్వంసం దీనికి తోడవుతున్నది.

-కె.శంకరయ్య, నెల్లూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అవినీతిని నియంత్రించలేమా?

**అవినీతి సమాజం, సామాజిక నైతిక నిర్మాణాన్ని దిగజార్చుతుంది. ప్రభుత్వ విశ్వసనీయతను దెబ్బతీస్తుంది. దోపిడీ,ప్రాథమిక హక్కుల ఉల్లంఘనకు దారితీస్తుంది. ఇది ఉద్యోగాలను సృష్టించే ప్రైవేట్ పెట్టుబడులను అడ్డుకుంటుంది. భారతదేశం నుండి మేధోవలసకు దారితీసే ఆవిష్కరణలకు ఆటంకం కలిగిస్తుంది. అధిక పన్ను, నల్లధనానికి, పన్ను ఎగవేతకు దారితీస్తుంది. అవినీతి కారణంగా దేశం భారీ నష్టాలను భరిస్తూ ఉన్నది.అవినీతి ఉత్పత్తి వ్యయాన్ని పెంచుతుంది. దీనిని అంతిమంగా వినియోగదారుడే భరించాలి. అవినీతి రహిత దేశంగా భారతదేశం ఇంకా చాలా దూరంలో ఉంది.**

డాక్టర్ పి. సుబ్రమణ్యచారి

ఆధునిక నాగరికత సామాజిక దురాచారాలలో అవినీతి ఒకటి. అవినీతి అనగా తమకు ఉన్న అధికారాన్ని ప్రైవేట్ (సొంత)లాభం కోసం దుర్వినియోగం చేయడమే. అవినీతి భారతదేశంలో ఎక్కువగా చర్చించే అంశం. ఇది మురికివాడల్లో నివసించే వ్యక్తి నుండి వ్యవస్థలోని అత్యున్నత స్థాయి వ్యక్తి వరకు ప్రతి మనిషిని స్పృశించినది.కౌటిల్య మాటల్లో చెప్పాలంటే 'నాలుక కొనలో దొరికే తేనెను రుచి చూడకుండా ఉండడం ఎలా అసాధ్యమో,అలాగే ప్రభుత్వ సహాయకుడు కనీసం రాజుగారి ఆదాయాన్ని కూడా తినకుండా ఉండడం అసాధ్యమే. అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ మాటల్లో అవినీతి అనేది ప్రజాస్వామ్యంపై పౌరుని విశ్వాసాన్ని తినే కేన్సరే కాక సృజనాత్మకత, ఆవిష్కరణ ప్రవృత్తిని తగ్గిస్తుంది. దేశంలో ఎక్కువైనా, తక్కువైనా అవినీతి ప్రతిరంగంలోనూ, ప్రతిస్థాయిలోనూ ఉంది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలోని వ్యక్తులు వివిధరకాల పెద్ద, చిన్న పనులను పూర్తి చేయడానికి అవినీతి పద్ధతులను, అన్యాయమైన పద్ధతులను అవలంబిస్తారు. ఎందుకంటే ఎక్కువ శ్రమలేకుండా డబ్బు సంపాదించాలని కోరుకుంటారు. అవినీతి విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తుంది. ఆర్థిక అభివృద్ధికి ఆటంకం కలిగిస్తుంది. అసమానత, పేదరికం, సామాజిక విభజన, పర్యావరణ సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేస్తుంది. అందుకే ఐక్యరాజ్యసమితి కొనసాగించగలిగే అభివృద్ధి 16వ లక్ష్యం అవినీతిని గణనీయంగా తగ్గించడంగా నిర్ణయించినది. ఈ అవినీతి వివిధ రూపాల్లో ఉంటుంది. సప్లయ్ వైపు అవినీతి అనేది అక్రమ చెల్లింపు లేదా అనవసర ప్రయోజనాన్ని అందించే చర్యను సూచించగా, డిమాండ్‌వైపు అవినీతి అక్రమ చెల్లింపు లేదా అనవసర ప్రయోజనం, అంగీకారం లేదా అభ్యర్థనకు సంబంధించినది. సంప్రదాయ అవినీతి ప్రభుత్వ అధికారులు, ఉన్నత లేదా తక్కువ ర్యాంకింగ్‌లో ఉన్నా, ప్రజా ప్రయోజనాలను పక్కన పెట్టి, వారి సొంత వ్యక్తిగత ఉపయోగం కోసం అనధికారికంగా లాభం పొందుతున్నప్పుడు ఏర్పడుతుంది. సాంప్రదాయిక అవినీతిలో పరస్పరం ఒక అంశం ఉంది. లంచాల అభ్యర్థన, అంగీకరించడం, రెండూ సంప్రదాయ అవినీతి రూపాలుగా పరిగణించబడతాయి. సాంప్రదాయేతర అవినీతి అనేది ఒక ప్రభుత్వ అధికారి ప్రజల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోకుండా వ్యవహరించే చోట, నిర్దిష్టమైన, వ్యక్తిగత ప్రయోజనాలను సాధించడమే లక్ష్యంగా ఏర్పడే అవినీతి.భారీ,చిన్న అవినీతి రెండూ సంప్రదాయ అవినీతి ఉపవర్గాలు. భారీ అవినీతిలో ఉన్నతస్థాయి ప్రభుత్వం అధికారులు,ఎన్నికైన అధికారులు ప్రభుత్వ పని ద్వారా అందించబడే అవకాశాలను ఉపయోగించుకుంటారు. ఇది చాలా తరచుగా మౌలిక సదుపాయాలు, నిర్మాణ ప్రాజెక్టుల వంటి భారీ స్థాయి ప్రభుత్వ ప్రాజెక్టులకు సంబంధించి లంచాలు అందించే లేదా చెల్లించిన ఫలితం. చిన్న అవినీతి కొన్నిసార్లు అధికారిక అవినీతితో సమానంగా ఉంటుంది. ఇది ప్రభుత్వ అధికారులు, ఎన్నుకోబడని అధికారుల ప్రమేయాన్ని సూచిస్తుంది. అవినీతిని పబ్లిక్ లేదా ప్రైవేట్ స్వభావం ద్వారా కూడా గుర్తించవచ్చు. చట్ట విరుద్ధ చర్యలో పాల్గొనేవారు నిర్వహించే రంగాలలో తేడా ఉంటుంది. ప్రభుత్వ అవినీతి అనేది అవినీతి చర్యకు ఒక పక్షంగా ప్రభుత్వ అధికారి ఉంటారు. అయితే ప్రైవేట్ అవినీతి అనేది ప్రైవేట్ రంగంలోని వ్యక్తులను మాత్రమే కలిగి ఉంటుంది. భారత దేశంలో అవినీతికి మితిమీరిన నిబంధనలు, సంక్లిష్టమైన పన్ను, లైసెన్సింగ్ వ్యవస్థలు, అపారదర్శక బ్యూరోక్రసీ, విచక్షణ అధికారాలు కలిగిన అనేక ప్రభుత్వవిభాగాలు, కొన్ని వస్తువులు సేవలు అందించడంపై ప్రభుత్వ నియంత్రిత సంస్థల గుత్తాధిపత్యం, పారదర్శక చట్టాలు, సరైన శిక్షలు లేకపోవడం మొదలైనవి



కారణాలు. వీటిలో రాజకీయ కారణాలుగా ఎన్నికల్లో నల్లధనాన్ని ఉపయోగించడం, రాజకీయాలను నేరపూరితం చేయడం, చట్టాన్ని ఉల్లంఘించేవారు చట్టాన్ని రూపొందించేవారుగా మారడం, రాజకీయ నాయకులు,వ్యాపారవేత్తల మధ్య అపవిత్ర బంధం ఏర్పడం లాంటివి చెప్పవచ్చు. అదే విధంగా ఆర్థిక కారణాలుగా భారత దేశంలో 80శాతం కంటే ఎక్కువ మంది శ్రామిక శక్తి అసంఘటిత రంగంలో ఉండిపన్ను, కార్మిక చట్టాల పరిధిలోకి రాకపోవడం, రెడ్ టాపిజమ్ ద్వారా సులభంగా చట్టపరమైన జవాబుదారీతనం లేని వ్యాపారాన్ని చేయడం, అధిక ఆర్థిక అసమానతలు, ఆశ్రిత పెట్టుబడి విధానం లాంటివి చెప్పవచ్చు. అవినీతి సమాజం, సామాజిక నైతిక నిర్మాణాన్ని దిగజార్చుతుంది. ప్రభుత్వ విశ్వసనీయతను దెబ్బతీస్తుంది. దోపిడీ,ప్రాథమిక హక్కుల ఉల్లంఘనకు దారితీస్తుంది. ఇది ఉద్యోగాలను సృష్టించే ప్రైవేట్ పెట్టుబడులను అడ్డుకుంటుంది. భారతదేశం నుండి మేధోవలసకు దారితీసే ఆవిష్కరణలకు ఆటంకం కలిగిస్తుంది. అధిక పన్ను, నల్లధనానికి, పన్ను ఎగవేతకు దారితీస్తుంది. అవినీతి కారణంగా దేశం భారీ నష్టాలను భరిస్తూ ఉన్నది.అవినీతి ఉత్పత్తి వ్యయాన్ని పెంచుతుంది. దీనిని అంతిమంగా వినియోగదారుడే భరించాలి. అవినీతి రహిత దేశంగా భారతదేశం ఇంకా చాలా దూరంలో ఉంది. బ్రిటిష్ సామ్రాజ్య హయాంలో కూడా భారతదేశం అవినీతితో నిండిపోయింది. రాజకీయ పార్టీలు అవినీతికి పేరు గాంచాయి. భారతదేశంలో ఎవరైనా రాజకీయాల్లోకి ప్రవేశించవచ్చు. రాజకీయ పార్టీని స్థాపించవచ్చు.ఒక వ్యక్తివిద్యార్హతలు, వ్యవస్థ ప్రమాణలలో భాగంకాదు. భారత రాజకీయ వ్యవస్థపై అంతగా అవగాహన లేని వారు మంత్రులు అవ్వొచ్చు. నేరానికి పాల్పడిన వారు కూడా ఉన్నారు. ఇలాంటి వ్యక్తులు ప్రభుత్వాధినేతలుగా ఉన్నప్పుడు అవినీతి తప్పదు. సుశిక్షితులైన వ్యక్తి నిస్సందేహంగా దేశాన్ని ఇతరుల కన్నా సమర్థవంతంగా నడిపించగలడు. 2005లో ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ నిర్వహించిన పరిశోధన ప్రకారం 62 శాతం మంది భారతీయులు తమ జీవితంలో ఏదో ఒక సమయంలో ప్రభుత్వ అధికారికి లంచం చెల్లించారు. 2008లో వచ్చిన మరొక నివేదిక ప్రకారం దాదాపు సగం మంది భారతీయులు ప్రభుత్వ సంస్థల నుండి సేవలను పొందడానికి లంచాలు చెల్లించడం లేదా పరిచయాలను ఉపయోగించడం వంటి అనుభవాన్ని కలిగి ఉన్నారని కనుగొన్నారు. అయినప్పటికీ 2018లో కరప్షన్ పర్సెప్షన్ ఇండెక్స్ ప్రకారం 180 దేశాలలో దేశానికి 78వ ర్యాంక్ ఇచ్చింది. ఇది అవినీతి పట్ల ప్రజల అవగాహనలో స్థిరమైన క్షీణతను సూచిస్తుంది. 2021లో వారి కరప్షన్ పర్సెప్షన్స్ ఇండెక్స్ దేశాన్ని180లో 85వ స్థానంలో ఉంచింది. వివిధ దర్యాప్తు సంస్థలచే అవినీతికి పాల్పడినట్లు అభియోగాలు మోపబడిన మొత్తం వ్యక్తులలో గత 15 సంవత్సరాలలో 31 శాతం మాత్రమే కోర్టు నుండి శిక్షను పొందారు. 69 శాతం మందిని కోర్టులు నిర్దోషులుగా విడుదల చేశాయి. 2021లో అత్యధికంగా 773 అవినీతి కేసులు నమోదవుతున్న రాష్ట్రంగా మహారాష్ట్ర ఉంది. దీని తర్వాత రాజస్థాన్‌లో 501 అవినీతి కేసులు నమోదయ్యాయి. దేశంలోని అత్యంత అవినీతి నగరాల జాబితాలో భారత ఐటి రాజధాని బెంగళూరు అగ్రస్థానంలో ఉంది. మొత్తం 14,582 లంచాల నివేదికలలో 1,102 లక్షల లంచాలతో 3,994కేసులు ఒక్క బెంగళూరులోనే ఉన్నాయి. ఎసిబి 2022లో రికార్డుస్థాయిలో 708 కేసులలో ప్రాసిక్యూషన్ అనుమతులు పొందింది. 2021లో 518 కేసులు, 2020లో 264 కేసుల్లో ప్రాసిక్యూషన్ అనుమతులు వచ్చాయి. విద్యావంతులు ఉన్న సమాజంలో అవినీతి తక్కువ. భారత దేశాన్ని అవినీతి నుండి విముక్తి చేయాలి. లేకుంటే మనదేశం అభివృద్ధి చెందదు. అవినీతి కార్యకలాపాలలో నిమగ్నమైన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి. అవినీతిని అరికట్టడానికి వివిధ పరిశ్రమలలో అవినీతిపరులను బహిర్గతం చేయడానికి మీడియా, ప్రభుత్వం కలిసి స్టింగ్ ఆపరేషన్లు నిర్వహించాలి. అవినీతిని తగ్గించడంలో సాంకేతికత కూడా తోడ్పడుతుంది. అవినీతి ఎంత లోతుగా ఉన్నప్పటికీ రాజకీయ సంకల్పం, ప్రజాజ్ఞానంతో విజయవంతంగా నిర్మూలించవచ్చు. ఈ సమస్య పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం కఠిన చట్టాన్ని తీసుకురావాలి. ●

# నానాటికి కుదేలవుతున్న పారిశ్రామిక రంగం

మోటె చిరంజీవి

రోజురోజుకు దేశంలో పారిశ్రామిక రంగం కుంటుపడుతుంటే, తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఎవరు ఊహించనంతగా అభివృద్ధిపథంలో దూసుకెళ్తుంది. గడిచిన ఎనిమిదేళ్లలో తెలంగాణ రాష్ట్రంలో 3.30లక్షల కోట్ల పెట్టుబడులు వస్తే, కేంద్రంలో ఉన్న ప్రభుత్వ పనితీరువల్ల, ప్రధానమంత్రి మోడీ హయాంలో దేశంలో ఏడు లక్షల 84వేల 841 రిజిస్టర్డ్ కంపెనీలు మూతపడినట్లు గణాంకాలు చెబుతున్నాయి. అంటే రోజుకు సగటున 270కంపెనీలకు తాళాలు పడుతున్నాయి. ఈ సమాచారాన్ని కేంద్రప్రభుత్వంలో భాగమైన పెట్టుబడులు ప్రభుత్వ ఆస్తుల నిర్వహణశాఖ నివేదిక బయటపెట్టింది. తెలంగాణకు భారీగా పెట్టుబడులు తీసుకురావడంలో ప్రభుత్వ విప్లవాత్మక విధానాలు, పారదర్శక పాలనతోపాటు ముఖ్యమంత్రి ఆలోచనలకు, అనుకూలంగా కార్యరూపం దాల్చిన టిఎస్‌ఐపాస్, ఐటి, ఐటిఅనుబంధ రంగాలకు చెందినవి రాష్ట్రానికి భారీ పెట్టుబడులను తీసుకువచ్చాయి. ఇవేకాకుండా మైనింగ్, రియల్ ఎస్టేట్, లాజిస్టిక్స్, ఆతిథ్యరంగాల్లో మరిన్ని పెట్టుబడులు వచ్చాయి. మరికొన్ని పెట్టుబడులు పారిశ్రామిక కంపెనీలు రాష్ట్రానికి రానున్నాయి. కరోనా సంక్షోభం నుండి బయటపడి రెండేళ్లు అవుతున్నా దేశంలో పారిశ్రామిక రంగం మాత్రం పుంజుకోవడం లేదు. 2021 అక్టోబర్‌తో పోలిస్తే 2022 అక్టోబరులో పారిశ్రామిక ఉత్పత్తి సూచి మైనస్ నాలుగు శాతంలోకి పడిపోయింది. 2011 నుండి 2020 గడచిన పదేళ్లలో ఐఐటి సూచిక ప్రకారం వార్షిక పెరుగుదల సగటున 3.2శాతం ఉంది. ఇది గత సంవత్సరాలతో పోల్చితే చాలాతక్కువ. ఇటీవలకాలంలో పారిశ్రామిక వృద్ధిరేటు చాలా కుంటుపడింది. దీనికి కారణం కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలు అని ఆర్థిక రంగ నిపుణుల అభిప్రాయం. ఒకపక్క దేశంలో పారిశ్రామిక రంగం కుదేలవుతుంటే రాష్ట్రంలో మాత్రం రాష్ట్రం ఏర్పడే నాటికి నాణ్యమైన విద్యుత్ సరఫరా లేకపోవడం వల్ల పరిశ్రమల్లో స్థాపిత సామర్థ్యంలో 20శాతం మాత్రమే ఉత్పత్తులు జరిగేవి. నేడు 24గంటల విద్యుత్‌తో పుష్కలమైన కరెంటు ఉండడంతో మూడు షిఫ్టుల్లో పనులు



జరిగి వందశాతం ఉత్పత్తులు జరుగుతున్నాయి.కొత్త పరిశ్రమలు రావడమే కాకుండా పారిశ్రామిక రంగానికి కొత్త వెలుగులు తెచ్చి ఇతర దేశాలకు గడువులోగా ఎగుమతులు చేస్తూ, కార్మికులకు చేతినిండా పని దొరకడమే కాకుండా నిరుద్యోగులకు బాసటగా నిలుస్తున్నాయి. అంతేకాకుండా 3.30 లక్షలకోట్ల పెట్టుబడులతో పాటు 22.50లక్షల మందికి ప్రత్యక్షంగా ఉపాధినిస్తున్న అతి పెద్ద రాష్ట్రం కూడా తెలంగాణ రాష్ట్రమే. దేశంలో పారిశ్రామిక మందగమనానికి ఆదాయ పంపిణీలో పెరుగుతున్న అసమానత, చిన్న,మధ్యతరగతి తయారీ సంస్థల నిర్వీర్యం, ఎగుమతులు క్షీణించి, దిగుమతులు పెరగడం, పేద మధ్యతరగతి ప్రజల్లో కొనుగోలు శక్తి రోజురోజుకు క్షీణించడం ముఖ్యకారణం. కేంద్రం ఎక్కువగా దిగుమతులపై ఆధారపడుతుండడం వల్ల నిర్మాణ, ఉత్పత్తి, సేవా రంగాలు మందగించడం వల్ల ఎంతో మంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారు. 2020 మార్చి నాటికి కేంద్ర ప్రభుత్వంలో ఉద్యోగాల సంఖ్య సుమారు 40 లక్షలు ఉంటే అందులో ఎనిమిది లక్షల ఉద్యోగాలు ఖాళీలే. అంటే ప్రతి వెయ్యిమంది జనాభాకు 16 మంది మాత్రమే ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్నారు. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న కేంద్రం ఎనిమిదేళ్లలో 16 కోట్ల ఉద్యోగాలకు బదులుగా 6.9 లక్షల ఖాళీలు మాత్రమే భర్తీ చేసింది. కానీ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఒక లక్ష 32వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీచేయడమే కాకుండా 91,142 ఉద్యోగాలను భర్తీ చేసేందుకు అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ప్రకటించారు. వీటిలో 80,039 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుతల వారీగా విడుదల చేస్తున్నారు. ఇప్పటికే 61,804 పోస్టులకు ఆర్థికశాఖ అనుమతి ఇచ్చింది. వీటితోపాటు ప్రైవేట్ రంగంలో 22.50లక్షల ఉద్యోగాలు కల్పించి యువతకు చేయూతగా నిలిచింది.2016లో నోట్లరద్దు కూడా పారిశ్రామికరంగం బలహీనపడటానికి కారణం.నోట్లరద్దుతో చిన్న,మధ్యతరగతి వ్యాపారులు నష్టపోయారు.జిఎస్టీ కూడా నష్టపరిచింది. దేశంలో పారిశ్రామిక అభివృద్ధి కోసం మేకింగ్ ఇండియా అంటూ అట్టహాసంగా ప్రకటించిన కేంద్రం తన లక్ష్యాలను మాత్రం చేరుకోలేకపోయింది. కేంద్రంలోని ప్రభుత్వాన్ని నడిపించడానికి లక్షలకోట్ల రూపాయల విలువైన జాతిసంపదను కేంద్రప్రభుత్వం అమ్మేస్తూ, దేశాన్ని పేదరికంలోకి నెడుతున్నారని విశ్లేషకులు అంటున్నారు. ●

# ఎల్‌ఐసిని ప్రైవేట్‌పరం చేయడం అనుచితం!

సి.హెచ్.ప్రతాప్

నిన్నటితరం నేతలైన జవహర్‌లాల్‌నెహ్రూ, లాల్‌బహదూర్‌శాస్త్రి, ఇందిరాగాంధీ, పివి నరసింహారావు వంటి వారు తమ పరిపాలనలో దేశంలో వందల సంఖ్యలో ప్రభుత్వ రంగ సంస్థలు నెలకొల్పి, జాతి అభివృద్ధిలో తమవంతు కృషి చేసి దేశోన్నతికి బాటలు వేశారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగానే ఆ సంస్థలు ఇప్పుడు దేశాన్ని పోషిస్తున్నాయి. అప్పట్లో దేశాభివృద్ధి కోసం 17కీలకరంగాలు ప్రభుత్వ నియంత్రణలోనే ఉండాలని నాటి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆ నిర్ణయంలో భాగంగానే దేశ వ్యాప్తంగా ఉన్న వందలాది ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలన్నింటిని కలిపేసి, కోట్ల రూపాయల పెట్టుబడితో ప్రభుత్వరంగంలో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పేరుతో జీవిత బీమా సంస్థను ఏర్పాటు చేశారు. అప్పటి రోజులలో రాజ్యమేలుతున్న ప్రైవేట్‌ఇన్సూరెన్స్ కంపెనీలు తమదైన శైలిలో ప్రజాసేవను పక్కన పెట్టి, ధనార్జన, లాభాలను ఆర్జించడమే ధ్యేయంగా పనిచేస్తున్నందున, ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు ప్రభుత్వ రంగంలోనే ఒక జీవిత బీమాకంపెనీ ఉండాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించింది. ఎల్‌ఐసి ఈ పేరు తెలియని భారతీయులు ఉండరేమో? లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అనే పేరు భారతీయులకు ఎంత సెంటిమెంటో మాటల్లో చెప్పలేం. మన సంపాదన పదో,పరకోకావచ్చు. కానీ సంపాదించే ప్రతీ రూపాయి కొంతమేర పొదుపు చేసుకునేందుకు మన భద్రత కోసం మన బీమా కోసం ఎల్‌ఐసి కట్టేవాళ్లు కోట్లాది మంది ఉన్నారు మనదేశంలో. దేశంలోని సామాన్యులకు సామాజిక భద్రత, జీవిత బీమాను అందిస్తూనే దేశ ఆర్థిక వ్యవస్థకు, అభివృద్ధి ప్రాజెక్టులకు క్రమం తప్పకుండా పెట్టుబడులను అందిస్తున్న బంగారు బాతు ఎల్‌ఐసి అని చెప్పుకోవచ్చు. అయితే ఆనాటి పాలకుల స్ఫూర్తికి విరుద్ధంగా, ప్రభుత్వరంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే నూతన నయా ఉదార విధానానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మంచి లాభాల బాటలో నడుస్తున్న ఎన్నో ప్రభుత్వరంగ సంస్థలలో ప్రభుత్వ వాటాలను చౌకగా అమ్మే ప్రక్రియ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ముఖ్య అజెండాగా మారింది. ఇందులో భాగంగా లక్షల కోట్ల విలువైన సంపదతో ప్రపంచంలోనే మూడో అతి గొప్పసంస్థగా వెలుగు వెలుగుతున్న ఎల్‌ఐసిలో 3.5 శాతం పబ్లిక్ వాటాగా కేంద్రప్రభుత్వం తొలుత విక్రయించింది. ఎల్‌ఐసిలో ప్రైవేట్ పెట్టుబడులు ప్రజల సంక్షేమానికి ప్రజల ఆకాంక్షలకు విఘాతమని ఎందరో ఆర్థికవేత్తలు, సామాజిక శాస్త్ర వేత్తలు మొత్తుకున్నా కేంద్ర ప్రభుత్వం వినలేదు. ఎల్‌ఐసి వంటి ప్రభుత్వరంగ బంగారు బాతును ఒక్కసారిగా అమ్మేయకుండా





దశలవారీగా అమ్మేందుకు నిర్ణయం చేస్తున్నది. షేర్లు విక్రయించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. దీనిద్వారా సుమారు లక్ష కోట్లు వస్తాయని కేంద్రప్రభుత్వం అంచనా వేస్తోంది. పైగా ఇందుకో 20 శాతంవరకు విదేశీపెట్టుబడిదారులు కొనేందుకు కూడా అనుమతివ్వబోతోంది. ఇదేజరిగితే ఇకపై ఎల్.ఐ.సి విధి విధానాలు కార్పొరేట్ సంస్థల కనుసన్నలలో సాగుతాయన్నది నిర్వివాదాంశం. మీ సంక్షేమం మా బాధ్యత అనే నినాదంతో 65 సంవత్సరాలుగా జీవిత బీమాసంస్థ దేశ ప్రజలలో మమేకమైపోయింది. దేశంలో ప్రస్తుతం 25కోట్ల మంది పాలసీదారుల విశ్వాసంతో, వారి పెట్టుబడులతో దేశ నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తోంది ఎల్‌ఐసి.ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలు కుప్పలుతెప్పలుగా వస్తున్నా దేశంలోని మూడింట రెండొంతుల మంది పాలసీదారులు ఇప్పటికీ ఎల్‌ఐసితోనే ఉన్నారంటే అతిశయోక్తికాదు. నమ్మకంతో పాలసీలు తీసుకుంటున్న ప్రజల నమ్మకాన్ని పెంచుకునే విధంగా వారి పెట్టుబడులను సురక్షితంగా వృద్ధిచేస్తూ లాభాలను పంచుతోంది. తనకువచ్చే లాభాల్లో 95 శాతాన్ని పాలసీదారులకు, ఐదు శాతాన్ని యజమాని అయిన కేంద్ర ప్రభుత్వానికి ప్రతిసంవత్సరం చెల్లిస్తున్నది.వందలప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో ఎల్‌ఐసి పెట్టుబడి పెట్టింది.ముఖ్యంగా కీలకమైన ప్రభుత్వరంగ సంస్థల్లో, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దగ్గర ఎల్‌ఐసి పెట్టుబడులున్నాయి. ఎక్కడి నుంచి వస్తున్న ఆదాయాన్ని అక్కడే అన్నట్లుగా ఆయా రాష్ట్రాల అభివృద్ధికి రుణాల రూపంలో ఎల్‌ఐసి ఇస్తోంది. ప్రభుత్వరంగంలో ఎల్‌ఐసి పెట్టుబడులు ప్రతి సంవత్సరం కొంతశాతం పెరుగుతున్నది అన్నది తాజా గణాంకాలు అందిస్తున్న అంశం. ఇప్పటికీ అనేక మౌలిక రంగాల్లో మన పొరుగునే ఉన్న బంగ్లాదేశ్ కంటే వెనుకబడి ఉన్న భారత్‌లో దేశాభివృద్ధిలో కీలకంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వరంగాన్ని తెగ నరకడం సమంజసమేనా అన్నది ఇప్పుడు భారతీయులను వేధిస్తున్నప్రశ్న. ఎల్‌ఐసి ద్వారా లక్ష కోట్లు సంపాదించి మూడింట రెండు వంతుల టార్గెట్ అయినా సాధించాలని కేంద్రప్రభుత్వం గట్టిగా నిర్ణయించుకుంది. ఆ దిశగా ఇప్పుడు వడివడిగా అడుగులు పడుతున్నాయి. భారత జీవిత బీమాసంస్థ అధికారులు,ఉద్యోగులు, ఏజెంట్లు దేశవ్యాప్తంగా ఉద్యమ బాట పట్టనున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న 12 లక్షల మంది ఈ మూడు కేటగిరిల సిబ్బంది చేపట్టనున్న ఉద్యమానికి హైదరాబాద్ వేదిక కానుంది. దీనికి వ్యతిరేకంగా ఎల్‌ఐసి అధికారులు, ఉద్యోగులు, ఏజెంట్లు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ దిశగా దేశవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టనున్నారు. అందులో భాగంగానే ఈ నెల 29న హైదరాబాద్‌లో నిర్వహించనున్న దేశ వ్యాప్త ప్రతినిధుల సమావేశంలో ఎల్‌ఐసి ఉద్యమ కార్యాచరణను ప్రకటించనున్నారు.అయితే జీవితబీమా అన్నది లాభాపేక్ష లేకుండా కేవలం ప్రజాహితం, సమాజ శ్రేయస్సు దృష్ట్యా బీమా కంపెనీలు ఇవ్వాల్సి ఉంది. ఆ బాధ్యతను ఎల్‌ఐసి అతి సమర్థవంతంగా నిర్వర్తిస్తున్న నేపథ్యంలో ఎల్‌ఐసి సంస్థ ప్రైవేటీకరణను ఆపాలని అశేష ప్రజానీకం కోరుతున్నారు. ●

# కరోనా బాధితులు 67 కోట్లకుపైనే
# 67.32 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా,జనవరి 17:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కొత్తకొత్త వేరియంట్లు, ఉపవేరియంట్లతో ప్రజలను కలవరపెడుతున్నాయి. ఆసియాలో అతిపెద్ద దేశంగా ఉన్న చైనాలో నిత్యం పెరుగుతున్న వైరస్ మరణాలు మరోపక్క మరింత అందోళన కలిగిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా మంగళవారం నాటికి మొత్తం 67.17 కోట్లమందికికరోనాసోకి వారిలో 67.32 లక్షలమందిచనిపోయారు. మరో 45,491 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 64.31 కోట్లకుపైగా ఉంటే మరో 2.19 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.40 కోట్లమంది వైరస్‌తో బాధపడుతుంటే వారిలో 19.95 లక్షలమంది చనిపోయారు. మరో 7235 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.92 కోట్లకుపైగా నమోదుకాగా మరో 28.06 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మ ఒత్తం 12.26 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.88 లక్షలమందిచనిపోయారు. మరో 9637 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.73 కోట్లకుపైగా నమోదుకాగా మరో 37.13 లక్షలమంది ఇప్పటికీవైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.11 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.22 లక్షలమందిచనిపోయారు. మరో 17,335 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.56 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.75 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.44 లక్షలమందిచనిపోయారు. మరో 10,313 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.53 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8.05 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2.58 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.49 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు.



# వ్యవస్థలపై బిజెపి, ఆరెస్సెస్‌ల ఒత్తిడి

## ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ

**హోషియార్‌పూర్(పంజాబ్), జనవరి 17:** దేశంలోని సంస్థలన్నింటినీ బిజెపి,ఆర్‌ఎస్‌ఎస్‌లు తమ గుప్పెట్లో పెట్టుకోవాలనిచూస్తున్నాయని ఎన్నికల సంఘం, న్యాయవ్యవస్థపైనా ఒత్తిడిని పెంచుతున్నాయని ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. తన మెడపై కత్తి ఉంచినా తాను ఎప్పటికీ ఆర్‌ఎస్‌ఎస్ కార్యాలయాన్ని సందర్శించబోనని రాహుల్‌పేర్కొన్నారు. బిజెపి ఎంపి వరుణ్‌గాంధీచేసిన వ్యాఖ్యలపై ఆయన మాట్లాడుతూ మా సిద్ధాంతాలు ఎప్పటికీ ఒక్కటిగా ఉండవన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ కార్యాలయానికి ఎప్పటికీ వెళ్ల నని, నాకంఠం కోసినాసరే నేను వెళ్లేదిలేదన్నారు. నా కుటుంబానికి ఒక సిద్ధాంతం ఉందని, ఒక ఆలోచనా వ్యవస్థ ఉందని ఆయన మీడియాతోమాట్లాడుతూ చెప్పారు. భారత్‌జోడోయాత్రలోభాగంగా రాహుల్ హోషియార్‌పూర్‌లో విలేకరులతోమాట్లాడారు. ఆతనితో మాట్లాడ తాను, కలుసుకుంటాను, ఆలింగనంచేసుకుంటా కానీ ఆ సిద్ధాంతాలను మాత్రం ఆమోదించబోనని అది ఎంత మాత్రం సాధ్యమపడదని రాహుల్ అన్నారు. ప్రభుత్వ పరిధిలోని సంస్థలను నియంత్రించడం, శాసించేస్థాయికి ఆర్‌ఎస్‌ఎస్, బిజెపిలు వెళుతున్నాయని ఆందోళనకరమని ఆయన అననఆనరు. అన్ని సంస్థలపైనే ఈ రెండింటి ఒత్తిడి భారీగా ఉందని, పత్రికాస్వేచ్ఛపై ఒత్తిడి ఉందని, అధికార యంత్రాంగంపైనా ఉందని, ఎన్నికల సంఘం, న్యాయవ్యవస్థపైనా ఒత్తిడి తీసుకువస్తోందని అన్నారు. మాపోరాటం రెండురాజకీయపార్టీలమధ్య జరుగుతున్న పోరాటం కాదని ప్రతిపక్షంపైనా జరుపు తున్న దాడులు, రాజ్యాంగపరిధిలోని సంస్థలపై పెరుగు తున్న ఒత్తిళ్లు వంటి వాటిపైనే తమ పోరాటమని వీటిలో ఒకటి ఎలక్ట్రానిక్ ఓటింగ్‌మెషిన్లని అన్నారు. ఇవిఎంలద్వారా సహజసిద్ధమైన ప్రజాస్వామ్య విధానాన్ని మనం మిస్ అవుతున్నామన్నారు. నిరుద్యోగం, ధరల పెరుగుతల,ఆర్థిక అస్థిరత వంటివి బిజెపికి ఈసారి గుణపాఠం చెపుతాయన్నారు. వరుణగాంధీ బిజెపి వ్యక్తి అని ఆయన పాదయాత్రలో పాల్గొంటే పార్టీ అభ్యంతరాలు తెలుపుతుందని ఆయన అన్నారు. పంజాబ్‌లో కొనసాగుతున్న పాదయాత్రలో రాహుల్ అధికార ఆమ్‌ఆద్మీపార్టీపైనా విమర్శలు గుప్పించారు. ఇక్కడిపాలన స్థానికంగా జరగడంలేదని ఢిల్లీనుంచి పాలన కొనసాగుతోందని అన్నారు. ఢిల్లీనుంచి పాలన కొనసాగితే పంజాబ్‌ప్రజలు ఎంతమాత్రం ఆమోదించదరని ఆయన గుర్తుచేసారు. రిమోట్‌కంట్రోల్ ప్రభుత్వంగా సిఎం నడపకూడదని సిఎంతోపాటుగానే ఇపుడు ఢిల్లీకనుసన్నల్లో కొనసాగుతున్నారన్నారు. 1984 సిక్కు దాడులపట్ల రాహుల్‌క్షమాపణలుచెప్పాలని శిరోమణి అకాలిదళ్ డిమాండ్‌చేస్తోన్న అంశంపై మాట్లాడుతూ ఇప్పటికే మాజీ ప్రధాని ఇదేవిషయమై స్పష్టత ఇచ్చారని, ఆయనతోపాటే తాను కూడా స్పష్టంగా ఉన్నట్లు తెలిపారు. కన్యాకుమారినుంచి కాశ్మీర్‌వరకూ నిర్వహిస్తున్న భారత్‌జోడోయాత్ర ఈనెల 30వ తేదీ శ్రీనగర్‌లో ముగుస్తుంది. ఇప్పటివరకూ తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మహార్యాష్ట, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, హర్యానా రాష్ట్రాలను రాహుల్ తన జోడోయాత్రలో కవర్‌చేసినట్లుపార్టీ ప్రకటించింది.

# ౬0యేళ్ల తర్వాత తగ్గిన చైనా జనాభా

**బీజింగ్, జనవరి 17:** చైనా జనాభాలో 2022లో క్షీణత నమోదైంది. 2021తో పోలిస్తే గత యేడాది జనాభా 8,50,000 తగ్గింది. ఇటీవలి సంవత్సరాల్లో చైనా ఇలా జనాభాలో తగ్గుదలను ప్రకటించడం ఇదే తొలిసారి. వృద్ధాప్యంలో ఉన్నవారి సంఖ్య పెరగడం, జననాల రేటు తగ్గుతున్న



నేపథ్యంలో తాజా గణాంకాలు అక్కడి ప్రభుత్వాన్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ మేరకు ఆ దేశ జాతీయ గణాంకాల బ్యూరో మంగళవారం వివరాలను వెల్లడించింది. జనాభాను గణించేటప్పుడు హాంకాంగ్, మకావూ ప్రజలను చైనా పరిగణనలోకి తీసుకోదు. అలాగే విదేశీయులను కూడా లెక్కించదు. కేవలం చైనా ప్రధాన భూభాగంగా పరిగణించే ప్రాంతంలోని 141. 75 కోట్ల జనాభా ఉన్నట్లు ప్రకటించింది. క్రితం యేడాది 95.6 లక్షల జననాలు, 1.04 కోట్ల మరణాలు సంభవించినట్లు తెలిపింది. ఒకే బిడ్డకు జన్మనివ్వాలన్న పాత విధానం, వారసత్వ కొనసాగిపు కోసం మగబిడ్డను మాత్రమే కనాలన్న ఆచారం వల్ల పురుష జనాభా ఇంకా మహిళల కంటే అధికంగా ఉన్నట్లు పేర్కొంది. 2016లో చైనా అధికారకంగా ఒకే బిడ్డ విధానానికి స్వస్తి పలికింది. ఇద్దరు, కావాలనుకుంటే ముగ్గురికి కూడా జన్మనివ్వాలని ప్రోత్సహిస్తోంది. అయిన ప్పటికీ, ఇది పెద్దగా ఫలితాలివ్వడం లేదు. పోషణ భారంగా మారడంతో చైనా ప్రజలు ఇంకా వన్ చైల్డ్ పాలసీ వైపే మొగ్గు చూపు తు న్నారు. ఈ కారణం గానే గత కొన్నేళ్లుగా జనాభా వృద్ధిరేటులో భారీ క్షీణత నమోద వుతూ వస్తోంది. ప్రపం చంలో అత్య ధిక జనాభా కలిగిన దేశంగా చైనా సుదీర్ఘకాలంగా కొనసాగుతూ వస్తోంది. త్వరలోనే భారత్ ఆ స్థానానికి చేరుకునే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. చైనా చివరి సారి 1950 దశకం చివర్లో జనాభాలో క్షీణతను ప్రకటించింది. అప్పటి చైనా అధినేత మావో జెడాంగ్ ప్రతిపాదించిన సామూహిక సాగు, పారిశ్రామికీకరణ విధానాలు విఫలమై పెద్ద కరవు ఏర్పడింది. దీంతో కోట్లాది మంది ఆకలితో మరణించారు. 16 నుంచి 59యేళ్ల మధ్య పనిచేసే వయసు గత చైనీయుల జనాభా 87.55 కోట్లుగా ఉన్నట్లు బ్యూరో తెలిపింది. ఇది మొత్తం జనాభాలో 62శాతానికి సమానం. అయితే 65యేళ్ల అంతకంటే ఎక్కువ వయసు ఉన్నవారు మొత్తం 20.97 కోట్లుగా ఉన్నట్లు పేర్కొంది. వీరి వాటా మొత్తం జనాభాలో 14.9 శాతం. అయితే పట్టణ జనాభా కూడా పెరుగుతున్నట్లు బ్యూరో తెలిపింది. 2022లో శాశ్వతంగా పట్టణాల్లో నివసిస్తున్న వారి సంఖ్య 64.6 లక్షలు పెరిగి 92.07 కోట్లకు చేరింది. ఇది మొత్తం జనాభాలో 65.22 శాతం. అదే సమయంలో గ్రామీణ ప్రాంతాల జనాభా 73.1 లక్షలు తగ్గింది. జనాభా పెరుగుదలపై కొవిడ్-19 ప్రభావం ఎలా ఉందనే అంశంపై మాత్రం చైనా ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. చైనా ప్రభుత్వ అధికారిక లెక్కల కంటే కొవిడ్ మరణాలు ఎక్కువ సంఖ్యలో ఉంటాయనే విమర్శలు వస్తున్న విషయం విదితమే.




## లాటరీలో ౧౦ వేల కోట్ల గెలుపు
## వాయిదా పద్ధతిలో తీసుకునేందుకు అంగీకారం

**వాషింగ్టన్, జనవరి17:** ఓ సామాన్యుడికి ఏ లాటరీ రూపంలోనో కోట్ల రూపాయలు వచ్చి పడ్డాయనుకోండి, అదృష్టం అంటే అతడితే. జాక్‌పాట్ కొట్టేసాడు అంటారు. సరిగ్గా అదే జరిగింది. ఓ సామాన్య వ్యక్తి ఏకంగా 10వేల కోట్ల రూపాయలు లాటరీలో గెలుచుకున్నాడు. దురదృష్టవంతుడిని బాగు చేసేవాడు లేదు. అదృష్టవంతుడిని పాడు చేసేవాడు లేడు అంటారు పెద్దలు. అంతేకాదు లక్ గురించి చెప్పాల్సి వస్తే ఏలినాటి అదృష్టం గురించి తెలుసా. అదృష్టం ధనం మూలం ఇదమ్ జగత్ అన్నారు. ఏ పనిచేయాలన్నా ముందు డబ్బు కావాలి. ఎంతో కష్టపడితే కానీ ఆ ధనం సమకూరదు. ఇక సామాన్యుల పరిస్థితి చెప్పనక్కరలేదు. అయితే ఓ సామాన్యుడికి ఏ లాటరీ రూపంలోనో కోట్ల రూపాయలు వచ్చి పడ్డాయనుకోండి. అదృష్టం అంటే వాడిదే అంటాం. ఓ సామాన్యమైన వ్యక్తి ఏకంగా 10వేల కోట్ల రూపాయలు లాటరీలో గెలుచుకున్నాడు. ఆ ధనాన్ని అతను వాయిదాల పద్ధతిలో పొందనున్నాడు. అమెరికాలోని మైన రాష్ట్రానికి చెందిన ఓ వ్యక్తి మెగా మిలియన్స్ జాక్‌పాట్‌లో 10,973 కోట్లు గెలుచుకున్నాడు. సాధారణంగా విదేశాల్లో నెలలో ఎప్పుడైనా 13వ తేదీ శుక్రవారాన్ని అన్‌లక్కీగా భావిస్తారు. ఆ అన్‌లక్కీడేనే అతని పాలిట లక్కీడేగా మారింది. అదే రోజు అతడికి ఈ భారీ జాక్‌పాట్ తగిలింది. జనవరి 13న మెగా మిలియన్స్ జాక్‌పాట్ తీసిన డ్రాలో విన్నింగ్ టికెట్ నెంబర్‌తో అతడి నంబర్లు సరిపోలాయి. దీంతో అతడిని విజేతగా ప్రకటించింది మెగా మిలియన్స్ జాక్‌పాట్. అతడు గెలుచుకున్న మొత్తం సొమ్మును లాటరీ నిర్వాహకులు 29 ఏళ్లపాటు వాయిదాల పద్ధతిలో చెల్లిస్తారు. ఒకవేళ విన్నర్ మొత్తం ఒకేసారి కావాలంటే 7 వేల కోట్లు మాత్రమే ఇస్తారు. కానీ చాలా మంది వాయిదాల పద్ధతిలో కాకుండా ఒకేసారి తీసుకుంటటారు. 2018లో దక్షిణ కరోలినాకు చెందిన ఓ వ్యక్తి కూడా ఇలాగే 12,436 కోట్లు గెలుచుకున్నాడు.

# ప్రధాని మోడీని కీర్తించిన పాకిస్థాన్ మీడియా

**న్యూఢిల్లీ, జనవరి 17:** భారత ప్రధాని నరేంద్రమోడీని పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ఎన్నో సందర్భాల్లో ప్రశంసించడం గుర్తుండే ఉంటుంది. ప్రధాని పదవిలో ఉన్నప్పుడు, పదవీచ్యుతుడు అయిన తర్వాత కూడా ఆయన బహిరంగ సభల్లో నరేంద్రమోడీ విదేశాంగ విధానాన్ని మెచ్చుకున్నారు. పాశ్చాత్య దేశాల ఒత్తిడికి తలొగ్గకుండా ధైర్యంగా రష్యా నుంచి చౌకగా చమురు కొనుగోలు చేసి ప్రజలకు అందిస్తున్నట్లు చెప్పారు. ఇప్పుడు పాకిస్థాన్‌కు చెందిన ప్రముఖ పత్రిక ద ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్ కూడా మోడీ పల్లవి ఎత్తుకుని ఆశ్చర్యపరిచింది. ఇతరులను ప్రభావితం చేసే స్థాయికి భారత్‌ను నిలబెట్టారని ప్రధాని నరేంద్రమోడీని ఎక్స్‌ప్రెస్



ట్రిబ్యూన్ ఓ కాలమ్ రూపంలో ప్రశంసించింది. ప్రధాని మోడీ నాయకత్వంలో భారత్ అంతర్జాతీయంగా విస్తరిస్తున్న తీరును కాలమ్‌లో ప్రస్తావించింది."ప్రధాన మంత్రి మోడీ సారథ్యంలో భారత విదేశాంగ విధానం ఎంతో నైపుణ్యవంతంగా ఉంది. భారత్ జిడిపి మూడు లక్షల కోట్ల డాలర్లకు చేరింది" అని పేర్కొంది. దీన్ని చిరస్మరణీయ అభివృద్ధిగా, రాజకీ, భద్రత, రక్షణ రంగ విశ్లేషకుడు అయిన షాజాద్ చౌదరి ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్ కాలమ్‌లో పేర్కొన్నారు. ఇన్వెస్టర్లకు భారత్ ప్రాధాన్య పెట్టుబడుల క్షేత్రంగా మారినట్లు చెప్పారు. విదేశాంగ విధానంలో భారత్ తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పాటు చేసుకుందన్నారు. వ్యవసాయంలో ఎకరా దిగుబడి ప్రపంచంలోనే అత్యుత్తమైన వాటిల్లో ఒకటిగా చౌదరి పేర్కొన్నారు. భారత దేశ పాలనా వ్యవస్థ కాల పరీక్షలను తట్టుకుని నిలబడినట్లు చెప్పుకొచ్చారు. దృఢమైన ప్రజాస్వామ్యానికి కావాల్సిన కనీస పునాదులు ఎంత బలంగా ఉన్నాయో నిరూపించుకున్నట్లు తెలిపారు. బ్రాండ్ ఇండియాకు ఇంతకుముందు మరెవరూ చేయలేని విధంగా మోడీ కృషి చేసినట్లు ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్ కాలమ్‌లో చౌదరి రాశారు.

# భారత సంతతి వైద్యుడికి యూఎస్ సిడిసిలో కీలక పదవి



**వాషింగ్టన్, జనవరి 17:** కొవిడ్ 19 మహమ్మారి సమయంలో కీలక సేవలు అందించడంతో పాటు వైరస్ వ్యాప్తిని అడ్డుకోవడంలో ఎంతో కృషి చేసిన భారతీయ అమెరికన్ డాక్టర్ నీరవ్ డి.షా యూఎస్ సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్‌లో ప్రిన్సిపల్ డిప్యూటీ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ప్రస్తుతం మైనే సిడిసిలో డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఆయన మార్చిలో తన నూతన బాధ్యతలు స్వీకరించనున్నారు. సిడిసి డైరెక్టర్ రోచెల్ వాలెన్స్కీకి ఆయన రిపోర్ట్ చేయనున్నారు. దీనిపై షా మాట్లాడుతూ ఇంతకాలం నాకెంతో సహకరించిన మైనే ప్రజలకు నా ధన్యవాదాలు, వారితో ప్రయాణం మరిచిపోలేనిదని పేర్కొన్నారు. ఏజెన్సీ, రాష్ట్ర ప్రజారోగ్య మౌలిక సదుపాయాలను పునర్నిర్మించే లక్ష్యంతో షా 2019లో మైనే సిడిసిలో బాధ్యతలు చేపట్టారు. మైనే గవర్నర్ జానెట్ మిల్స్ తన ట్వీట్‌లో డాక్టర్ షా నాకు నమ్మకమైన సలహాదారు మాత్రమే కాదు మైనే సిడిసిలో అసాధారణ నాయకుడు కూడా. ముఖ్యంగా కొవిడ్ విజృంభిస్తున్న సమయంలో ప్రజలకు ఆయన అందించిన సేవలు మరిచిపోలేనివని కొనియాడారు. భారత్ నుంచి వలస వెళ్లిన షా తల్లిదండ్రులు అమెరికాలో స్థిరపడ్డారు. షా విస్కాన్సిన్‌లో పెరిగాడు. లూయిస్‌విల్లే యూనివర్సిటీలో మనస్తత్వ శాస్త్రం, జీవశాస్త్రంలో ఆయన పట్టా పొందారు. అనంతరం ఆయన ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో ఆర్థిక శాస్త్రాన్ని అభ్యసించారు.

# జరిగిన 3 యుద్ధాలతో గుణపాఠం నేర్చుకున్నాం
## భారత్‌తో శాంతి కోరుకుంటున్నాం
### పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్

**ఇస్లామాబాద్, జనవరి 17:** తన దేశం ఆర్థిక సంక్షోభంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నవేళ పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ శాంతి వచనాలు పలికారు. భారత్ తమకు పొరుగు



దేశమని, ఇప్పటికే ఇరు దేశాల మధ్య జరిగిన మూడు యుద్ధాల నుంచి గుణపాఠం నేర్చుకున్నామని షెహబాజ్ అన్నారు. పొరుగు దేశంతో తాము శాంతినే కోరుకుంటున్నామని ఆయన అన్నారు. కాశ్మీర్‌సహా ఇరు దేశాల మధ్య నెలకొన్న వివాదాలపై నిజాయితీగా చర్చలు జరగాలని భారత ప్రధాని మోడీకి ఆయన పిలుపునిచ్చారు. "భారత నాయకత్వం, ప్రధాని మోడీకి నా సందేశం ఏంటంటే..ఇరు దేశాల మధ్య ఎంతో కాలంగా నడుస్తోన్న కాశ్మీర్‌వంటి వివాదాలపై నిజాయితీగా నిబద్ధతతో చర్చలు జరుపుదాం. శాంతియుతంగా జీవనం సాగిస్తూ అభివృద్ధి సాధించడం లేదా ఒకరితో ఒకరు తగువులాడుతూ సమయం, వనరులు వృథా చేయడం అనేది మన చేతుల్లోనే ఉంది" అని భారత్‌ను ఉద్దేశిస్తూ షెహబాజ్ వ్యాఖ్యానించారు. దుబాయ్ కేంద్రంగా పని చేసే అల్ అరేబియా న్యూస్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో షెహబాజ్ ఈ వ్యాఖ్యలు చేశారు. "భారత్‌తో మేం మూడు యుద్ధాలు చేశాం. వాటితో ప్రజలకు చివరకు మిగిలింది పేదరికం, బాధలు, నిరుద్యోగం మాత్రమే. మేం గుణపాఠం నేర్చుకున్నాం. భారత్‌తో శాంతిని కోరుకుంటున్నాం. దాంతో, మా దేశంలో నెలకొన్న అసలు సమస్యలను పరిష్కరించుకునేందుకు వీలు కలుగుతుంది" అని షెహబాజ్ అన్నారు. రెండు దేశాల్లో ఇంజినీర్లు, డాక్టర్లు, నైపుణ్యం కలిగిన కార్మికులున్నారు. దక్షిణాసియా కోసం ఈ వనరులను వినియోగించి ఇక్కడ శాంతిని నెలకొలపాలని కోరుకుంటున్నామని పాక్ ప్రధాని అన్నారు. బాంబులు, మందుగుండు సామగ్రిపై వనరులను వృథా చేసుకోకుండా రెండు దేశాలు అభివృద్ధి సాధించవచ్చునని షెహబాజ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# బుడగాం వద్ద ఇద్దరు మిలిటెంట్ల హతం

శ్రీనగర్, జనవరి 17: జమ్ముకాశ్మీర్‌లోని బుడగాం జిల్లాలోని సరిహద్దు ప్రాంతంలో లష్కరేతాయిబాకు చెందిన ఇద్దరుగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుపెట్టాయి. ముగ్గురు ఎల్‌ఇటి ఉగ్రవాదులు గడచిన మేనెలలో రాహుల్‌భట్ అనే కాశ్మీరీపండిట్‌ను కాల్చివేసారని, వారిలో లతీఫ్ రాథర్ కూడా ఉన్నాడని, వారిని ఇపుడు పట్టుకున్నట్లు సిబ్బంది తెలిపారు. ఇప్పటివరకూ ఇద్దరు ఉగ్రవాదులు చనిపోయారని, ఆపరేషన్ ఇప్పటికీ కొనసాగుతోందని పోలీస్ ఉన్నతాధికారులు తెలిపారు. ఖానాసాహిబ్‌ప్రాంతంలో మిలిటెంట్స్ జాడ ఉన్నట్లు ఖచ్చితమైన సమాచారం రావడంతో ఆప్రాంతంలో గాలింపు చర్యలు ముమ్మరంచేసారు. నక్కిన మిలిటెంట్లు సెక్యూరిటీ సిబ్బందిపై కాల్పులుజరపడంతో ఎదురుకాల్పులు జరిపారని, ఈకాల్పుల్లోనే ఇద్దరు మిలిటెంట్లు హతమయ్యారని అదనపు డిజిపి కాశ్మీర్‌జోన్ విజయ్‌కుమార్ తెలిపారు. కాశ్మీరీ పండిట్ రాహుల్‌భట్‌కు ప్రత్యేక వలస ఉపాధి ప్యాకేజి కింద గుమస్తా ఉద్యో గం లభించింది. తహసీల్ కార్యాలయంలో ఉండగానేచాదూరా పట్టణంలో ఉగ్రవాదులు ఆతడిని కాల్చి చంపేసారు. కొన్నిరోజుల తర్వాత టివి కళాకారులు అమ్రీన్‌భత్‌ను కూడా ఎల్‌ఇటి ఉగ్రవాదులు ఆమె ఇంట్లోనే కాల్చిచంపారు.

# అమెరికాలో కాల్పుల కలకలం
## ఆరునెలల చిన్నారితో పాటు ఆరుగురి మృతి

**వాషింగ్టన్, జనవరి 17:** అగ్రరాజ్యం అమెరికాలో మరోసారి కాల్పులు కలకలం రేపాయి. గుర్తు తెలియని వ్యక్తులు జరిపిన కాల్పుల్లో ఆరు నెలల శిశువుతో సహా ఆరుగురు మరణించారు. ఈ ఘటన కాలిఫోర్నియాలో సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. సెంట్రల్ కాలిఫోర్నియాలోని విసాలియా నగరంలో ఓ ఇంట్లోకి చొరబడిన దుండగులు కుటుంబసభ్యులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఆరు నెలల చిన్నారి, ఆమె తల్లితో పాటు ఆరుగురు మృత్యువాత పడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు రంగంలోకి దిగారు. ఇద్దరు వ్యక్తులు కాల్పులకు తెగబడినట్లు అను మానిస్తున్నారు. నిందితుల కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. విసాలియాకు తూర్పున ఉన్న ఇన్‌కార్పొరేటెడ్ గోషెన్‌లో నివాసముంటున్న కుటుంబంపై ఉదయం 3.30 గంటలకు ఇద్దరు వ్యక్తులు అనేకసార్లు కాల్పులు జరిపినట్లు తమకు సమాచారం అందిందని తులారే కౌంటీ షెరీఫ్ కార్యాలయ అధికారులు తెలిపారు. ఇద్దరిని వీధిలో, మరో వ్యక్తి ఇంటి గుమ్మం వద్ద కాల్చి చంపినట్లు గుర్తించినట్లు పోలీసులు పేర్కొన్నారు. మరో ముగ్గురు బాధితులు ఇంటి




లోపల విగతజీవులుగా కనిపించారని తెలిపారు. వారిలో ఒకరు ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుండగా, ఆసుపత్రిలో చేర్చి వైద్యం అందిస్తుండగా, మరణించారని పేర్కొన్నారు. ఈ దారుణానికి పాల్పడిన ఇద్దరు అనుమానితుల కోసం గాలిస్తున్నామని వెల్లడించారు. అయితే ఈ హత్యలకు ముఠాలతో సంబంధం ఉన్నట్లు భావిస్తున్నట్లు, ఈ కాల్పులు యాధృచ్ఛికంగా జరిపినవి కాదని, కుటుంబాన్ని టార్గెట్ చేసి పక్కా ప్లాన్ ప్రకారం హత్యచేసి ఉండొచ్చని పోలీసులు తెలిపారు. అయితే మాదక ద్రవ్యాలు నిల్వ ఉన్న అనుమానంతో గతవారం క్రితం ఆ నివాసంలో షెరీఫ్ అధికారులు నార్కోటిక్స్ సంబంధిత తనిఖీలు చేశారు. తనిఖీలు జరిపిన వారం రోజుల తర్వాత ఆ ఇంటిపై గుర్తుతెలియని ముఠా సభ్యులు దాడి చేశారు. కాల్పుల సమయంలో మరో ఇద్దరు వారికంటపడకుండా జాగ్రత్తపడడంతో ప్రాణాలతో బయటపడ్డారు.

# జూన్ తర్వాత మాంద్యం అంటూ నోరు జారిన కేంద్రమంత్రి
## ప్రధాని ఎందుకు దాస్తున్నారని కాంగ్రెస్ ఎదురుదాడి

**న్యూఢిల్లీ, జనవరి 17:** ప్రపంచంలోని చాలా దేశాల్లో ఈ యేడాది మాంద్యం పరిస్థితులు తలెత్తబోతున్నాయంటూ ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్‌వంటి సంస్థలు హెచ్చరించాయి. ఈ నేపథ్యంలో భారత్‌లోనూ ప్రభావం ఉంటుందా..? అన్న అంశంపై చర్చ జరుగుతుండగా..కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరగతి పరిశ్రమల(ఎంఎస్‌ఎంఇ) మంత్రి నారాయణరాణె చేసిన వ్యాఖ్యలు మోడీ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేలా ఉన్నాయి. ఓవేళ మాంద్యం తలెత్తితే..ఈ యేడాది జూన్ తర్వాత ఆ అవకాశం ఉంటుందని, మాంద్యం ప్రభావం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాణె అన్నారు. సోమవారం పుణెలో రాణె ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్రమంత్రిగా తనకు కొంత సమాచారం ఉందని కూడా ఆయన అన్నారు. ఇప్పటికే పెద్దపెద్ద దేశాలు మాంద్యం పరిస్థితిని చూస్తున్నాయన్నారు. భారత్‌పై ఆ ప్రభావం పడకుండా మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాణె అన్నారు. రాణె వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్ ఘాటుగా స్పందించారు. రాబోయే ఆరు నెలల్లో మాంద్యం తలెత్తనున్నట్లు స్వయంగా ఎంఎస్‌ఎంఇశాఖ మంత్రే అన్నారని జైరామ్ రమేశ్ గుర్తు చేశారు. ప్రధాని మోడీ, ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ ఈ విషయాన్ని ఇంకా ఎందుకు దాస్తున్నారని ఆయన ప్రశ్నించారు. 2014 నుంచి ఎంఎస్‌ఎంఇ విధ్వంసానికి గురైందని విమర్శించారు.

# వైవాహిక అత్యాచారంపై స్పందన తెలపాలని కేంద్రాన్ని ఆదేశించిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, జనవరి 17:** వైవాహిక అత్యాచారాన్ని నేరంగా పరిగణించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై ఫిబ్రవరి 15లోగా స్పందన తెలపాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. దాంతోపాటు మేజర్ అయిన భార్యపై బలవంతంగా శృంగారానికి పాల్పడిన భర్తకు రక్షన కల్పించే ఐపిసి సెక్షన్ 375ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపైనా అఫిడవిట్ దాఖలు చేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. వీటిపై మార్చి 21 నుంచి విచారణ చేపడ్తామని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహ, జస్టిస్ జెబి పర్దివాలా ధర్మాసనం తెలిపింది. ఈ పిటిషన్లపై విచారణకు నోడల్ న్యాయవాదులుగా పూజాధర్, జైకృతి జడేజాలను సుప్రీంకోర్టు నియమించింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 79
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,81,233

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి17:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 79కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,80,936కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,47,983మంది కోలుకోగా 2227 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,726కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరి రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,36,945కి చేరగా,79,88,392 మంది వరకు కోలుకున్నారు.1,48,419మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,29,249కి చేరింది.అందులో 67,56,379మంది కోలుకున్నారు.71,570మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,72,536 చేరింది.అందులో 40,32,105మంది కోలుకున్నారు.40,308మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,573కి చేరింది.అందులో 35,56,466 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.




# ఆ ఫైల్‌ను ఆపడానికి
## గవర్నర్ ఎవరు?: కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, జనవరి 17:** ఢిల్లీ ఉపాధ్యాయులకు ఫిన్‌లాండ్‌లో శిక్షణా ప్రతిపాదిత పర్యటనకు సంబంధించిన ఫైల్‌ను పదే పదే వెనక్కి పంపడానికి లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఎవరు అని ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ అసెంబ్లీలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎల్జీ తన హోం వర్క్‌ను తనిఖీ చేసినంతగా నేను విద్యార్థిగా ఉన్న సమయంలో తన ఉపాధ్యాయులు కూడా తనిఖీ చేసి ఉండరని ఉన్నారు. మంగళవారం ఢిల్లీ అసెంబ్లీలో మాట్లాడిన కేజ్రీవాల్ ఉపాధ్యాయుల ఫిన్‌లాండ్ పర్యటన ఫైల్‌ను గవర్నర్ వెనక్కి పంపడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చాలా యేళ్ల క్రితం పేదలకు మంచి విద్య అందకూడదనే ఫ్యూడల్ స్వభావం దేశంలో ఉండేదని ఇప్పుడు గవర్నర్ వైఖరి చూస్తుంటే అలానే ఉందన్నారు. ఎల్జీ పిల్లలకు మంచి విద్య అందాలి కానీ పేద పిల్లలకు నాణ్యమైన విద్య అందకూడదా? అని ప్రశ్నించారు. ఢిల్లీ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఫిన్‌లాండ్‌లో శిక్షణా పర్యటనపై ఢిల్లీ ప్రభుత్వం మరియు లెఫ్టినెంట్ గవర్నర్ మధ్య విభేదాలు నెలకొన్న నేపథ్యంలో ఈ అంశంపై మంగళవారం అసెంబ్లీలో మాట్లాడుతూ అరవింద్ కేజ్రీవాల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలోని ఉపాధ్యాయులకు వివిధ దేశాల్లోని యూనివర్సిటీలు, విద్యాసంస్థల్లో కేజ్రీవాల్ ప్రభుత్వం శిక్షణ కార్యక్రమాల నిమిత్తం విదేశాలకు పంపిస్తోంది. ఇప్పటి వరకు ప్రభుత్వం 1,079 మంది ఉపాధ్యాయులను శిక్షణ కోసం విదేశాలకు పంపింది. ఈ క్రమంలో 60 మంది ప్రాథమిక పాఠశాల ఇన్‌ఛార్జ్‌లు, ఎస్సీ ఈఆర్టీ ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణ కోసం ఫిన్‌లాండ్‌లోని జివాస్కైలా విశ్వవిద్యాలయానికి పంపించాలని ఢిల్లీ ప్రభుత్వం ప్రతిపాదించింది.

# మిలిటెంట్లను అప్పగిస్తేనే నాటోలో చేరనిస్తాం - స్వీడన్, ఫిన్‌లాండ్లకు టర్కీ అధ్యక్షుడు అల్టిమేటమ్

**అంకారా, జనవరి 17:** స్వీడన్,ఫిన్‌లాండ్ దేశాలు నాటోకూటమిలో చేరాలంటే తమ దేశంలో ఆశ్రయం పొందుతున్న 130 మంది ఉగ్రవాదులను తమ దేశానికి అప్పగించా ల్సిం దేనని, నేరస్థుల అప్పగింత ఒప్పందాలను గౌర వించాల్సిందేనని ఇటలీ అధ్యక్షుడు తయ్యిప్ ఎర్డోగాన్ పేర్కొన్నారు. ఈ రెండు నార్డిక్ దేశాలు కూడా నాటోకూటమిలో చేరేందుకు దరఖాస్తుచేసాయి. వీటి చేరికను నాటోలోని 30 దేశాలు ఆమోదించాల్సి ఉంది. ఉక్రెయిన్‌పై రష్యా దాడులు ప్రారంభించిన తర్వాత స్వీడన్, ఫిన్‌లాండ్‌దేశాలు నాటోలోచేరతామని ముందుకువచ్చాయి. అయితే



వీటి చేరికను టర్కీ, హంగరీ దేశాలు అభ్యంతరాలుపెడుతున్నాయి. ముందు స్వీడన్ తన వైఖరిని స్పష్టంచేయాలని, కుర్దిష్ మిలిటెంట్లను తమ దేశంలో అనుమతిస్తోందని, 2016 తిరుగుబాటుకు కుర్దిష్ మిలిటెంట్లు కీలకమని తెలిపారు. మీ ఉగ్రవాదులను మీరు మాకు అప్పగించకపోతే నాటో దరఖాస్తును మేం ఆమోదించబోమని పార్లమెంటుమోదం ఎట్టిపరిస్థితుల్లోను ఉండదని ఎర్డోగాన్ స్పష్టంచేసారు. నాటో తీర్మానం ఆమోదించాలంటే ముందు మివద్ద ఉన్న 100మందికిపైగా ఉగ్రవాదులను మాకు అప్పగించాల్సి ఉంటుందని ఎర్డోగాన్ ఆంక్షలు విధించారు. అయితే ఫిన్‌లాండ్ రాజకీయనేతలు మాత్రం ఎర్డోగాన్ డిమాండ్‌ను వ్యతిరేకించారు. ఇందుకు విరుద్ధంగా స్టాక్‌హోం వీధుల్లో తీవ్ర నిరసనను వ్యక్తంచేసారు.

# ప్రగతిపథంలో రాష్ట్రం ముందంజ

## రాజమహేంద్రవరం ఎంపి భరత్‌రామ్



అంబాజీపేట ప్రభల తీర్థ మహోత్సవంలో పాల్గొన్న భరత్‌రామ్

**అంబాజీపేట,జనవరి 17,ప్రభాతవార్త:** వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని ప్రగతిపథంలో ముందుకు తీసుకువెళుతూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిసిందని రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్‌రామ్ అన్నారు.డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేటలో గౌడ సంఘ ఆద్వర్యంలో నిర్వహించే ప్రభల తీర్థ మహోత్సవంకు మంగళవారం ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసారు.స్థానిక స్టేట్‌బ్యాంక్ ఆవరణలో నిలిపి ఉంచిన మాచవరంనకు చెందిన శ్రీ పార్వతీ రాజరాజేశ్వరస్వామి,కందుల మల్లేశ్వరస్వామి, యువ గణపతి స్వామివార్ల ఉత్సవ ప్రభలను పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబుతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ మహాశివుని చల్లని చూపులు రాష్ట్ర ప్రజలపై ఉండాలని,రాష్ట్ర అభివృద్ధికి సహకరించేలా కేంద్ర ప్రభుత్వానికి సద్బుద్ధిని కలుగజేయాలని ఆకాంక్షించారు. రాష్ట్రం అభివృద్ధిలో అగ్రగామిగా ముందుకు దూసుకు వెళ్తుందని, ప్రత్యేక హోదా వస్తే మరింత అభివృద్ధి సాదిస్తుం దన్నారు. కోనసీమ ప్రాంతానికి వచ్చినప్పుడల్లా క్రొత్త అనుభూతిని పొందుతానని, ఈ తీర్థ మహోత్సవంనకు ఆహ్వానించిన స్థానిక గౌడ సంఘీయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు వీరిన రాంబాబు, ఉత్సవ కమిటీ ఛైర్మన్ కొండేటి వెంకటపతి,ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు బూడిద వరలక్ష్మి, టీటీడీ వేద ప్రచార పరిషత్ సభ్యులు పీకేరావు,రాష్ట్ర బ్రాహ్మ ణ కార్పోరేషన్ డైరెక్టర్ పేరి శ్రీనివాస్,ఏఎంసీ వైస్ ఛైర్మన్ నాగవరపు నాగరాజు,మట్టా సత్తిబాబు,కుడుపూడి సూర్య నారాయణరావు కోమలి అనంతలక్ష్మి,దొమ్మేటి సత్యమోహన్, దాసరి చిన్నా, బొర్రా రమేష్,యాగనలు పాల్గొన్నారు.

# వవ్వేరు బ్యాంకు ఛైర్మన్ సూరా రాజీనామా

**బుచ్చి(నెల్లూరు) జనవరి 17 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెం వవ్వేరు బ్యాంకు ఛైర్మన్ సూరా శ్రీనివాసులురెడ్డి బ్యాంకు ఛైర్మన్ పదవికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పది సంవత్సరాలు బ్యాంకు ఛైర్మన్‌గా కొనసాగానని ప్రస్తుతం తనపై వస్తున్న కొన్ని ఆరోపణల నేపద్యంలో రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. 2013లో వవ్వేరు బ్యాంకు ఛైర్మన్‌గా అయ్యేందుకు సహకరించిన అన్ని పార్టీల నాయకులకు, కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. పది సంవత్సరాలలో



రాజీనామా పత్రాన్ని సమర్పిస్తున్న దృశ్యం

వవ్వేరు బ్యాంకును అన్ని విధాలా అభివృద్ధి చేశానని ఆయన తెలిపారు. 2013లో 70 లక్షల రూపాయాల ఆదాయంలో ఉన్న బ్యాంకు ప్రస్తుతం 4 కోట్ల రూపాయాల ఆదాయంలో ఉందని తెలిపారు. బ్యాంకుపైన కమ్యూనిటీహాల్, బ్యాంకు ఆవరణకు ప్రహరిగోడ, బ్యాంకు వెల్‌వేషన్,బ్యాంకులో ఎరువు గోదాములు ఏర్పాటు చేశాను. అప్పట్లో బ్యాంకు సెక్రటరీగా వున్న దొడ్లరమణయ్యయాదవ్, ప్రస్తుతం ఉన్న శీనన్న అందరు సహకరించారు.రైతులందరికి పార్టీలకు అతీతంగా రుణాలు మంజూరు చేశాం. ఎలక్టడ్ పర్సన్‌గా,త్రిసభ్య కమిటి ఛైర్మన్‌గా కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సహాకారంతో చేయడం జరిగింది. పది సంవత్సరాల బ్యాంకులో నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.నేను పార్టీలకు అతీతంగా మొదటి నుండి కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డితోనే ఉన్నాను. ప్రస్తుతం కూడా అలాగే కొనసాగతానని ఆయన తెలిపారు. నా రాజీనామ వెనుక ఎటువంటి ఒత్తిళ్ళు లేవని అన్నారు.ఈకార్యక్రమంలో సీనియర్‌నాయకులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి,మైనార్టీ నాయకులు షేక్ అల్లాబక్ష, కౌన్సిలర్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి,కోవూరు మురళీ,శ్రీహరి,కోవూరు మార్కెటింగ్ డైరక్టర్ జొన్నవాడ ప్రసాద్,పెనుబల్లి సర్పంచ్ ఓడా పెంచలయ్య, నాగాయగుంట సర్పంచ్ రాజశేఖర్, నాగిరెడ్డి ద్వారకనాద్‌రెడ్డి, పంచేడు నాయకులు శాఖరన్న, మాలకొండారెడ్డి, సుబ్బారెడ్డి, పలువురు వైసిపి నాయకులు,సూరా అభిమానులు పాల్గోన్నారు.

# సంక్రాంతి సంబరాల్లో జరిగే వైఎస్సార్సీ నేతల దోపిడికి సెక్షన్ 30 వర్తించదా?

## గోరంట్ల బుచ్చయ్య చౌదరి

**మంగళగిరి, జనవరి 17, ప్రభాతవార్త :** జీవో నెం.1,సెక్షన్ 30అమల్లో ఉంటే, సంక్రాంతి సంబరాల్లో దోపిడీ ఎలా జరిగిందో, వేలాదిమంది ఎలా గుమికూడారో డిజిపి చెప్పాలని గోరంట్ల బుచ్చయ్య చౌదరి డిమాండ్ చేశారు. పుంగనూరులో, పీలేరులో చంద్రబాబుని అడ్డుకోవడానికి మాత్రమే సెక్షన్ 30 అమలుచేసా రా? చీకటి జీవోలు,బ్రిటిష్ చట్టాలతో ప్రతిపక్ష నేతల గొంతునొక్కడం మాత్రమే బుద్ధి,జ్ఞానం లేని ముఖ్యమంత్రికి తెలుసు, కోడిపందాలు, పేకాట, గుండాట లాంటి వాటిని ఈ ముఖ్యమంత్రి రాయలసీమకు కూడా పాకించాడు. గన్నవరంలో ఎమ్మెల్యే సారధ్యంలో తెల్లారేవరకు నగ్న నృత్యాలు జరిగినా పోలీసులకు కనిపించలేదా? గోవా నుండి ప్రవీణ్ చికోటి వచ్చి గుడివాడలో కేసినో పెడితే పోలీసులేం చేస్తున్నారు? టిడిపి ప్రభుత్వం ముగ్గుల పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలు, కళారూపాల ప్రదర్శన, ఎడ్లపోటీలు నిర్వహిస్తే, పేదలు సంతోషంగా పండుగ చేసుకోవాలని ఉచితంగా సంక్రాంతి కానుక పేరుతో అన్ని రకాల సరుకులు అందించాము.జగన్ రెడ్డేమో సంక్రాంతి పేరుతో జూదాలు, నగ్ననృత్యాలు, గుండాట, కోడిపందాలు నిర్వహించాడు.ఎవడబ్బ సొమ్మని వైసీపీ నేతలు రూ.300కోట్లు దోచుకున్నారు? జగన్ సుందర ముఖా రవిం దంతో కూడిన ఫ్లెక్సీలు,బ్యానర్లు కట్టిపోటీలు నిర్వహించారు. పోర్న్ స్టార్లు లోకేష్ పాదయాత్ర అడ్డుకుంటారా? సంబరాల రాంబాబు చట్టవిరుద్ధంగా లాటరీ పేరుతో ప్రజల్ని దోచేస్తుంటే,ముఖ్యమంత్రికి తెలియదా? అనపర్తి, కొత్తపల్లిలో ఎమ్మెల్యేలే దగ్గరుండి ఆడించారు. హోమంత్రే ఎవర్ని ఆపొద్దని చెప్పడ మేంటి? ప్రజలు ఎలా పోయినా పర్లేదా అన్నారు.

# నకిలీ డాక్యుమెంట్లతో స్థలాలు కాజేసే ముఠా గుట్టు రట్టు

## - సూత్రధారితోపాటు 8 మంది అరెస్టు

**అనంతపురం క్రైం, జనవరి 17 ప్రభాతవార్త:** నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి విలువైన ఇంటి ప్లాటును కాజేసేందుకు యత్నించిన ముఠా గుట్టు రట్టు చేశామని, సూత్రదారితోపాటు 8 మందిని అరెస్టు చేసినట్లు అనంతపురం రూరల్ పోలీస్‌స్టేషన్ సిఐ విజయ్‌భాస్కర్ గౌడ్ తెలిపారు. మంగళవారం నగరంలోని అనంతపురం రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సైలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సిఐ ఇందుకు సంబంధజంచిన పూర్తి వివరాలను వెల్లడించారు. ఉరవకొండకు చెందిన ప్రైవేట్ సర్వేయర్ ఎస్.మహ్మద్ రఫి అలియాజ్ రఫి అనునతడు భూముల సర్వేల కొరకు వెళ్లినప్పుడు, చుట్టుపక్కల వున్న విలువైన భూములు, ఇంటి ప్లాట్లు గురించి వాకబు చేసి, నకిలీ పత్రాలు సృష్టించి ఆ భూములు/ప్లాట్లు కాజేయడంలో సిద్ధహస్తుడు. ఆ క్రమంలో గత సంవత్సరం మహ్మద్ రఫీ ప్లాట్ల సర్వే కొరకు రాదాపల్లి గ్రామ పొలాల్లోని సైట్ నెంబబర్ 133-3కి వెళ్లి అక్కడి పాత లే ఔట్ నందలి ఇంటిప్లాట్లు సర్వే చేస్తూ, పక్కన ఉన్న 6 సెంట్ల విస్తీర్ణం కలిగిన ఇంటిప్లాటు గురించి వివరాలు సేకరించి, సదరు ప్లాటు ఓనరు జి.శివయ్య, అతని కుటుంబీకులెవరూ ప్లాట్ గురించి పట్టించుకోలేదని తెలుసుకుని, నకలు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిఐ విజయభాస్కర్‌గౌడ్

ద్వారా ప్లాటు రిజిస్టర్ డాక్యుమెంటు తీసుకుని, నకిలీ పత్రాలు, నకిలీ ఓనటర్లను చూపి ఎవరికైనా ప్లాటు అమ్మి లక్షల్లో డబ్బు సంపాదించాలని, తనకు పరిచయం ఉన్న అనంతపురంకు చెందిన పార్వతమ్మను కలిసి, తన ప్లాన్ చెప్పి, తనకూ భాగం ఇస్తానని, ఆమె ద్వారా అనంతపురంకు చెందిన సుల్తాన్, గంగమ్మ, కవిత అను వారిని ఒరిజినల్ ఓనరు శివయ్య ఫ్యామిలీ సర్టిఫికెట్, శివయ్య కూతురు సుజాత డెట్ సర్టిఫికెట్‌లను కూడా తన ల్యాప్‌టాప్‌లో ఫోటో షాప్ ఎడిటింగ్ ద్వారా తయారు చేసి, రఫికి తెలిసిన రియల్ ఎస్టేట్ బ్రోకర్లు ఉరవకొండ మండలం వెలిగొండకు చెందిన బో య శేఖర్, ఎర్లస్వామి, వడ్డే శివలకు విషయం చెప్పి, వారితో పథకం వేసి వారి ద్వారా ప్లాటు కొనుగోలు దారుడైన అనంతపురం, తారకరామారావు నగర్‌కు చెందిన లక్ష్మీనారాయణకు నకిలీ ఇంటి పత్రాలు చూపి గత సంవత్సరం అక్టోబర్ 22న అనంతపురంలో కలిసి, నకిలీ ఓనర్లను కారులో తీసుకుని వచ్చి ప్రవేశ పెట్టి, కలరు జెరాక్స్ డాక్యుమెంట్లు చూపి ఒక సెంటు 10లక్షల చొప్పున 6 సెంట్లు ప్లాటును అతనితో అగ్రిమెంట్ అడ్వాన్స్‌గా 15లక్షల డబ్బులు తీసుకుంటున్నట్లు అగ్రిమెంట్ రాసుకుని నకిలీ ఓనర్లు చేసి సంతకాలు చేయించి, డబ్బు తీసుకుని అడ్వాన్స్ మరో 10 లక్షలు కావాలని అడగగా, లక్ష్మీనారాయణ ప్లాటు ఒరిజినల్ డాక్యుమెంట్ తెస్తే ఇస్తానన్నాడు. దాంతో సదరు రఫి ప్లాట్ ఒరిజినల్ డాక్యుమెంట్లు తయారు చేయుటకు, పార్వతమ్మ తనకు తెలిసిన ప్రతాప్‌రెడ్డి ద్వారా పాత స్టాంప్ పేపర్లు, రబ్బరు సీల్లు అనంతపురంలో తయారు చేయించి, రాసి స్వయంగా పార్వతమ్మ ఇంటికి వచ్చి, పార్వతమ్మ మనువరాలు హారిక భవాని చేత పాత స్టాంప్ పేపర్లపై కలరు జెరాక్స్ డాక్యుమెంట్‌లో ఉన్న మేటర్ అంతా సంతకాలతో సహా బాల్ పాయింట్ పెన్‌తో హారిక భవాని చేత రాయించి, సీల్లు వేసి ఆ తర్వాత సదరు డాక్యుమెంట్‌ను ఒరిజినల్ డాక్యుమెర్‌గా చెబుతూ నకిలీ ఒనరు ముత్తుమారన్ అలియాజ్ సుల్తాన్ చేత లక్ష్మీనారాయణకు ఇప్పించగా, వాటిని నకిలీవిగా గుర్తించిన బాధితుడు లక్ష్మీనారాయణ తనకు ప్లాటు వద్దు, తన డబ్బు వెనుకకు ఇవ్వమని గొడవపడటంతో, త్వరలో ఇస్తామని పై వారందరూ వెళ్లిపోయారు. ఆ డబ్బు ఇవ్వకపోవడతంట, ఫిర్యాది జనవరి 12న అనంతపురం రూరల్ పోలీస్‌స్టేషన్‌లో పై వారి మోసం గురించి ఫిర్యాదు చేయడంతో కేసు సిఆర్ నెం.6/2023 యు/ఎస్ 416, 417, 420, 464, 465, 467, 468, 471, 471 1/డబ్ల్యూ 34 ఐపిసి కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేడమైందన్నారు. మంగళవారం ఉదయం రాబడిన సమాచారం మేరకు పై తెలిపిన ముద్దాయిలను సత్యదేవ నగర్, అనంతపురంలో ముద్దాయి పార్వతమ్మ ఇంటి ముందు పెద్ద మనుషుల సమక్షంలో అదుపులోకి తీసుకుని, వారి నేర ఒప్పుదల మేరకు కేసులో ముద్దాయిలుగా గుర్తించి, అరెస్టుకు గల కారణాలు తెలిపి 11 ఎఎం గంటలకు అరెస్టు చేయడమైందని తెలిపారు. అనంతపురం జిల్లాఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి డిఎస్పీ పర్యవేక్షణలో రూరల్ ఇన్స్‌పెక్టర్ కె.విజయభాస్కర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఫోర్జరీ, చీటింగ్ కేసును ఛేదించి, ముద్దాయిలను అరెస్టు చేసిన ఎస్‌ఐలు నబీ రసూల్, చలపతి, సిబ్బందిని జిల్లా టిఎస్‌పి ప్రశంసించారు.

# తండ్రి చేతిలో తీవ్రంగా గాయపడిన అభితేష్‌రెడ్డి బ్రెయిన్‌డెడ్

## - అవయవదానానికి ఎస్పీకి విజ్ఞప్తి
## - తక్షణమే స్పందించిన ఎస్పీ అన్బురాజన్



**ప్రొద్దుటూరు క్రైం, జనవరి 17, ప్రభాతవార్త:** ప్రొద్దుటూరు రూరల్ పరిధిలోని నక్కలదిన్నె గ్రామంలో ఈనెల 13న రాత్రి కన్నతండ్రి విచక్షణ రహితంగా దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డ బాసిరెడ్డి నరసింహా అభితేష్‌రెడ్డి(16) హైదరాబాదు అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 16న రాత్రి 10.26 గంటలకు బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు ప్రకటించారు. భర్త కుమారుడిని కోల్పోయినా పుట్టెడు దు:ఖాన్ని దిగమింగి మరో అయిదుగురు అభాగ్యులకు పునర్జన్మనిచ్చేందుకు అవయవదానం చేయాలని తల్లి తులశమ్మ సంకల్పించారు. జీవన్ దాన్ ట్రస్ట్ నిర్వాహకులు అపోలో వైద్యులు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్‌కు ఫోన్ ద్వారా మాట్లాడి పోలీసు ప్రక్రియ ముగించి అవయవ దానానికి మార్గం సుగుమం చేయాలని కోరడంతో తక్షణం ఎస్పీ స్పందించారు. వెంటనే హైదరాబాదుకు వెళ్లి త్వరితగతిన పోలీసు ప్రక్రియను వేగవంతంగా ముగించి అవయవ దానానికి ఏర్పాట్లు పూర్తి చేయాని ప్రొద్దుటూరు రూరల్ ఇన్‌ఛార్జి సీఐ యుగంధర్‌ను ఆదేశించారు. రాత్రికి రాత్రి హైదరాబాదుకు బయలుదేరి తెల్లవారు జామున ఆసుపత్రికి చేరుకున్న సీఐ యుగంధర్ పోలీస్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేశారు. అభితేష్ పార్థివ దేహాన్ని జీవన్‌దాన్ ట్రస్ట్‌కు అప్పగించారు. తద్వారా గుండె, కాలేయం, మూత్రపిండాలు, ఊపిరితిత్తులు సేకరించి గ్రీన్ చానల్ ద్వారా గ్రహీతలకు అందించేందుకు జిల్లా పోలీసు శాఖ తరుపున పూర్తి సహకారం అందించారు. భర్తను, బిడ్డను కోల్పోయి ఆవేదనలో ఉన్నప్పటికీ సాటి వారికి సాయపడాలనే సంకల్పంతో తన బిడ్డ అవయవదానం చేసిన తల్లి తులశమ్మను ఎస్పీ అన్బురాజన్‌తో పాటు జీవన్ దాన్ ట్రస్ట్ నిర్వాహకులు, అపోలో వైద్యులు ప్రత్యేకంగా అభినందించారు.

అడిగిన వెంటనే స్పందించి పోలీసు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి అవయవదానానికి సంపూర్ణ తోడ్పాటు అందించిన ఎస్పీ అన్బురాజన్‌ను జీవన్‌దాన్ ట్రస్ట్ నిర్వాహకులు, అపోలో వైద్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా సంక్షేమం కంటే పదవిపైనే వ్యామోహం

## - చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లపై అనంతపురం ఎమ్మెల్యే విమర్శ

**అనంతపురం, జనవరి 17 ప్రభాతవార్త బ్యూరో** ప్రజా సంక్షేమం కంటే పదవిపైనే చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్‌లకు వ్యామోహం ఎక్కువైందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. అనంతపురం నగరం 47వ డివిజన్‌లో మంగళవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు అందుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇదే సందర్భంలో స్థానికుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకుని ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కుర్చీ కోసం టిడిపి అధ్యక్షులు చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్‌లు పాకులాడుతున్నారని ఆరోపించారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు పనిచేశారని, ఏనాడూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి గురించి ఆలోచించని పాపాన పోలేదన్నారు. అంతేకాకుండా రాష్ట్ర విభజన తర్వాత జనసేన, బిజెపిలు కలిసి పనిచేశాయని నాడు పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యల పట్ల ఎందుకు ప్రశ్నించ లేక పోయారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న ప్రజా సంక్షేమ పాలనతో వస్తున్న ఆదరణ చూసిఓర్వలేక కుట్రలు, కుతంత్రాలకు ప్రతిపక్ష నేతలు తెరలేపుతున్నారన్నారు. ప్రజా మద్దతు ఉన్నంత కాలం యత్నాలు ఫలించవని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు పాల్గొన్నారు.



లబ్దిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

# సవాళ్లను ఎదుర్కొనేందుకు ధ్యానం సహాయపడుతుంది

## ఎమ్మెల్యే సామినేని ఉదయభాను



ధ్యాన కేంద్ర నిర్మాణ పనుల శంకుస్థాపనలో ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘువేంద్ర, యోగి సంపత సదానందగిరి మహారాజ్.

**జగ్గయ్యపేట, జనవరి 17, ప్రభాతవార్త :** నిత్యజీవితంలో ఎదురయ్యే సవాళ్ళను అధిగమించేందుకు ధ్యానం సహాయపడుతుందని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని చెవురు బజార్ బుద్ధవిహార్ పార్కులో మంగళవారం గౌతమ బుద్ధ ధ్యాన కేంద్ర నిర్మాణానికి హిమాలయ యోగి సంపత సదానందగిరి మహారాజ్ సమక్షంలో శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ఏది సాధించాలన్నా మొదటి మంచి ఆరోగ్యం ఉండాలని, మంచి మనసుతో ఆత్మసాక్షా త్కారం అనే అంతిమ లక్షా న్ని మనుషులు పొందగలిగే అవకాశం లభిస్తుందని అన్నారు. జీవిధ్యాన కేంద్ర నిర్మాణ పనుల శంకుస్థాపనలో ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘువేంద్ర, యోగి సంపత సదానందగిరి మహారాజ్.తంలో ప్రతి ఒక్కరికి సవాళ్ళు, సమస్యలు, ఒత్తిడులు వస్తుంటాయని, వాటిని అధిగమించేందుకు ధృడమైన మనసు కలిగివుండాలని అందుకు ధ్యానం ఎంతగానో ఉపకరిస్తుందని వివరించారు. తాను కూడా ధ్యాన సాధన మొదలుపెడుతునట్లు సభలో ప్రకటించారు. బుద్ధవిహార్ పరిసరాల్లోని చెరువును దాదాపు రూ.5 కోట్ల నిధులతో ఆధునీకరిస్తున్నామని, చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, గ్రీనరీ, విద్యుదీకరణ ఏర్పాట్ల ద్వారా పర్యాటక కేంద్రంగా మార్చుతున్నట్లు తెలిపారు. కాగా కార్యక్రమంలో కెడిసిసి ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌ఛైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, వైసిపి కౌన్సిలర్లు వట్టెం మనోహర్, గింజుపల్లి వెంకట్రామయ్య, ఖాదర్‌బాబు, తిరుమలగిరి ట్రస్టు ఛైర్మన్ పసుపులేటి రాధా సుబ్రహ్మణ్యేశ్వరరావు, న్యాయవాది పి సత్యశ్రీనివాసరావు, ధ్యానరత్న వెలగపూడి లక్ష్మణరావు, తొమ్మండ్రు నాగేశ్వరరావు, మీసాల బాలాజీ, మల్లిఖార్జునరావు, చిన్నంప్రసాదు, వాసవీక్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని పోస్టుఆఫీసు వద్ద నూతనంగా నిర్మించిన షాపింగ్‌కాంప్లెక్స్ ఆవరణలో పట్టణ ముస్లిం మైనార్టీ సెల్ కార్యాలయాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ముస్లింలను ఓటుబా ్యంక్‌గా ఉపయోగించుకుని వారి సంక్షేమాన్ని మరిచిపోయాయన్నారు. దివంగత సిఎం వైఎస్ఆర్ ముస్లింలకు వారి సంక్షేమానికి అనేక పథకాలు అమలుచేశారన్నారు. ఆయన బాటలోనే నేడు సిఎం జగన్మోహనరెడ్డి కూడా ముస్లింల అభ్యున్నతికి కృషిచేస్తున్నారన్నారు. కాగా కార్యక్రమంలో పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ మొహిద్దిన్, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు రన్ హుస్సేన్, షాదీఖానా ఛైర్మన్‌గా నియమితులైన ఎక్సైడ్ బాషా, నాయకులు బాల సైదా, ఫిరోజ్‌ఖాన్, అక్బర్‌ఖాన్, ఖాసిం సైదా, ఖాదర్‌బాబు, షాబుద్దీన్, నాగులు, హుస్సేన్, హాసద్ అబ్దుల్ రజాక్ తదితర ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# హాస్టల్ సిబ్బందికి జిఓ 60 వర్తింపు చేయాలి

## పాఠశాల డైరెక్టరేట్ ముందు ధర్నా

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మోడల్ స్కూల్ తరహాలోనే హాస్టల్ సిబ్బందికి కూడా కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు అమలు చేస్తున్న జీవో నంబర్ 60 వర్తింప చేయాలని తెలంగాణ మోడల్ స్కూల్ హాస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు హాస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్వర్యంలో హాస్టల్ సిబ్బంది మంగళ వారం పాఠశాల విద్య డైరక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ధర్నాలో తెలంగాణ రాష్ట్ర కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జె వెంకటేష్, మోడల్ స్కూల్ హాస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ ఎడ్ల రమేష్, నాయకులు సంతోష, సుజాత, రజిత, సునీత, సరోజన, లావణ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జె వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని మోడల్ స్కూల్స్ మరియు హాస్టల్స్‌లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ ఉద్యోగులు అతి తక్కువ వేతనాలతో గత 9 సంవత్సరాలుగా పనిచేస్తున్నారని తెలిపారు. మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న వారికి జీవో 60 అమలు చేస్తున్నారని .. కానీ హాస్టల్ సిబ్బందికి జీవో 60 అమలు చేయకపోవడం అన్యాయమన్నారు. సర్వశిక్ష అభయాన్ పథకంలో ఉద్యోగులకు వర్తింప చేస్తున్న ప్రతి జీవో, సర్క్యూలర్‌లను వీరికి కూడా వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. కేజీబీవీలో అమలు చేస్తున్న జాబ్ చార్ట్, సెలవులను అమలు చేయాలని కోరారు. జీవో 60 ప్రకారం హాస్టల్ కేర్ టేకర్‌కి రూ. 22,750, ఏఎన్ఎంలకు రూ. 19,500.. వాచ్‌మెన్, హెడ్‌కుక్, అసిస్టెంట్ కుక్, స్కావెంజర్‌లకు రూ. 15,600 ఇవ్వాలన్నారు.

24 గంటల వనివిధానం రద్దు చేయాలన్నారు. జీవో నంబర్ 117 ప్రకారం 2022 ఏప్రిల్ నుంచి 2023 జనవరి వరకు 10 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. తమ సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఛలో హైదరాబాద్ నిర్వహింస్తామని హెచ్చరించారు.

# ప్రపంచ ప్రఖ్యాత హెల్త్‌కేర్ కంపెనీల అధిపతులతో మంత్రి కెటిఆర్



**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** ప్రపంచ ప్రఖ్యాత హెల్త్‌కేర్ కంపెనీల అధిపతు లతో జరిగిన సమావేశంలో మంత్రి కెటిఆర్ మాట్లాడారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సు నేపథ్యంలో జరిగిన ఈ సమావేశంలో మంత్రి కెటిఆర్ మాట్లాడారు. భారతదేశ చరిత్రలోనే అత్యంత విజయవంతమైన స్టార్టప్ స్టేట్‌గా తెలంగాణను పరిచయం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మకమైన ప్రభుత్వ విధానాల వలన, పారిశ్రామిక విధానాల వల్ల కేవలం ఎనిమిది సంవత్సరాలలోనే సుమారు 47 బిలియన్ డాలర్ల పెట్టుబడులు రాష్ట్రంలోకి వచ్చాయని కెటిఆర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్న టిఎస్ఐపాస్ పారిశ్రామిక విధానం అనుమతుల ప్రక్రియ గురించి ప్రత్యేకంగా కెటిఆర్ ప్రస్తావించారు. తెలంగాణ రాష్ట్ర ప్రత్యేకతను, ప్రాధాన్యతను గుర్తించిన వరల్డ్ ఎకానమిక్ ఫోరం నాలుగవ పారిశ్రామిక విప్లవానికి సంబందించిన ప్రత్యేక కేంద్రాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయబోతున్నాదన్నారు. ఈ కేంద్రం ముఖ్యంగా హెల్త్ కేర్, లైఫ్ సైన్సెన్ రంగం పురోగతి కోసం పనిచేస్తుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 1000కి పైగా లైఫ్ సైన్సెస్ కంపెనీలు ఉన్నాయని, ఇందులో నోవార్టిస్, మెడ్రానిక్, బేయర్, సనోఫి, రోషే, జాన్సన్ అండ్ జాన్సన్ వంటి తదితర అంతర్జాతీయ ప్రముఖ కంపెనీలు హైదరాబాద్ కేంద్రంగా తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నాయన్నారు. ప్రపంచంలో తయారయ్యే వ్యాక్సినేషలో 35శాతం కేవలం తెలంగాణ నుంచే తయారు అవుతున్నాయన్నారు. 200కు పైగా ఎఫ్‌డిఎ అనుమతులున్న తయారీ యూనిట్లు కలిగిన రాష్ట్రంలో ప్రపంచంలోనే తెలంగాణ అగ్ర స్థానంలో ఉన్నదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న లైఫ్‌సైన్సెస్, ఫార్మా రంగంలో కేవలం తయారీ యూనిట్లు మాత్రమే కాకుండా పెద్ద ఎత్తున పరిశోదన, అభివృద్ధి కేంద్రాలను కూడా అనే కంపెనీలు కలిగి ఉన్నాయన్నారు. ఫార్మాలైఫ్ సైన్సెస్‌తో పాటు ఐటి, ఐటి అనుబంధం రంగంలోనూ తెలంగాణ అద్భుతమైన ప్రగతిని సాధిస్తుందన్నారు. అమెజాన్, యాపిల్, గుగుల్, మైక్రోసాఫ్ట్, ఫేస్‌బుక్ వంటి కంపెనీలు తమ రెండవ అతిపెద్ద క్యాంపస్‌లను హైదరాబాద్‌లో కలిగి ఉన్న విషయాన్ని సమావేశానికి హాజరైన ప్రముఖులను కెటిఆర్ తెలియజేశారు.

# జి-20 వర్కింగ్ గ్రూపు సమావేశాలు సజావుగా సాగాలి



జి-20 వర్కింగ్ గ్రూపు సమావేశాల భద్రతపై జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో పాల్గొన్న డిజిపి అంజనీకుమార్. చిత్రంలో పలువురు సీనియర్ పోలీసు అధికారులున్నారు.

● భద్రతపై ఉన్నతస్థాయి సమావేశంలో డిజిపి అంజనీకుమార్

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో జనవరి 28 నుంచి జూన్ 17వ తేదీ మధ్యలో జరగనున్న జి-20 వర్కింగ్ గ్రూపు సమావేశాల భద్రతపై డిజిపి అంజనీకుమార్ మంగళవారం ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీనియర్ పోలీసు ఉన్నతాధికారులతోపాటు పౌర విమానయాన సంస్థ, ప్రాంతీయ పాస్‌పోర్టు విభాగం, ఎన్‌డిఆర్‌ఎస్, ఎస్‌ఆర్‌డిఎస్, సిఐఎస్‌ఎఫ్, ఎస్‌ఎస్‌జి తదితర విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ ప్రపంచంలోని మూడింట రెండో వంతు జనాభాను కలిగివుండి, 85 శాతం జీడిపి, 75 శాతం గ్లోబల్ వాణిజ్యం కలిగివున్న 29 దేశాలు సభ్యులుగా వున్న జి 20 దేశాల అధినేతలు సమావేశమయ్యే అత్యున్నత సమావేశం వచ్చే సెప్టెంబర్‌లో ప్రధాని నేతృత్వంలో జరగనుందని వెల్లడించారు. ఈ సమావేశానికి ముందస్తుగా దేశంలోని 56 నగరాలలో 215 వర్కింగ్ గ్రూపు సమావేశాలు నిర్వహిస్తున్నారని, ఇందులో భాగంగా హైదరాబాద్‌లో ఆరు సమావేశాలు జరగనున్నాయని ఆయన తెలిపారు. జనవరి 28న మొదటి సమావేశం జరగనుండగా మార్చి ఆరు, ఏడు, ఏప్రిల్ 26, 27, 28, జూన్ 7, 8, 9, 15, 16, 17లలో తదుపరి సమావేశాలు జరగనున్నాయని ఆయన తెలిపారు. వివిధ మంత్రిత్వ శాఖల ఉన్నతాధికారులు ఆధ్వర్యంలో ఈ సమావేశాలు జరుగుతున్నాయని ఆయన వెల్లడించారు. ఈ సమావేశాలు సజావుగా సాగేందుకు భద్రతా పరంగా అవాంతరాలు లేకుండా చూసేందుకు పోలీసు, పౌర, ఇతర విభాగాల మధ్య సమన్వ యం ఎంతో అవసరమని ఆయన అన్నారు. ఈ సమావేశాలకు హాజరయ్యే ఉన్నతస్థాయి ప్రతినిధులు నగరంలోని పర్యాటక ప్రాంతాలను సందర్శించే వీలుందని, ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల లో భద్రతను కట్టుదిట్టంగా చేపట్టాలని డిజిపి కోరారు. ఇందుకోసం అంతర్గత వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేసుకుని ఎప్పటికప్పుడు సమాచారం ఇచ్చిపుచ్చుకోవాలని డిజిపి తెలిపారు. ఈ సమావేశాలకు హాజరయ్యే ప్రతీ ఒక్కరి వ్యక్తిగత వివరాలను పూర్తిగా పరిశీలించాలని డిజిపి సూచించారు. ముఖ్యంగా విమానాశ్రయం, ప్రతినిధులు బస చేసే హోటళ్ళు, సమావేశాలు జరిగే ప్రాంతాలలో పటిష్ఠ బం దోబస్తు చేపట్టాలని హైదరాబాద్, సైబరాబాద్ కమిషనర్లను డిజిపి ఆదేశించారు. విమానాశ్రయంతో పాటు నగరంలో ఇందుకోసం ప్రత్యేకంగా కంట్రోల్ రూంలను ఏర్పాటు చేయాలని డిజిపి కోరారు. ఈ సమావేశంలో అదనపు డిజిలు అభిలాష్ బిస్త్, సంజయ్ కుమార్ జైన్, స్వాతి లక్రా, విజయ్ కుమార్, నాగిరెడ్డి, సైబరాబాద్ కొత్వాల్ స్టీఫెన్ రవీంద్ర, సిటీ అదనపు సిపి (శాంతి భద్రతలు) విక్రం సింగ్ మాన్, డిఐజి తప్సీర్ ఇక్బాల్, సిటీ ట్రాఫిక్ చీఫ్ సుధీర్ బాబుతో పాటు కేంద్ర హోం శాఖ ఉన్నతాధికారి సంబల్ దేవ్, శంషాబాద్ విమానాశ్రయ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ భారత్ కందార్, పాస్‌పోర్టు విభా గం డిప్యూటీ అధికారి ఇందు భూషణ్, ఎస్‌ఎస్‌జి కల్నల్ అలోక్ బిస్త్, జిఏడి ప్రోటోకాల్ అధికారి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆసఫ్‌జాహి సమాధుల వద్ద

## ఎనిమిదో నిజాం రాజు ముకర్రంజా అంత్యక్రియలు

**హైదరాబాద్ (చార్మినార్), జనవరి 17, ప్రభాతవార్త :** హైదరాబాద్ సంస్థానం చివరి నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ బహదూర్ మనవడు ఆజమ్‌జా దుర్రె షెహవార్ వారి దంపతులు కుమారుడు నవాబ్‌మీర్ బర్కత్ అలీఖాన్ వాలాషన్ ముకర్రం జా బహదూర్ అంత్య క్రియలు బుధవారం చారిత్రక మక్కామసీదులో ఉన్న ఆసఫ్ జాహి సమాధుల వద్ద జరగనున్నాయి. అంత్యక్రియలకు సంబధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. టర్కీలోని ఇస్తాంబుల్‌లో జనవరి 14వ తేదీ రాత్రి 10.30 గంటల సమయంలో ము కర్రం జా బహ దూర్ కన్నుమూసారు. కాగా ముకర్రం జా బహదూర్ పార్ధ్రిదేహం మంగళవారం సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో ప్రత్యేక విమానం ద్వారా టర్కీ నుంచి నగరానికి చేరుకుంది. ఎనిమిదివ నిజాం నవాబ్ మీర్ బర్కత్ అలీ వాలాషన్ ముకర్రం జా బహదూర్‌కు పట్టాభిషేకం జరిగిన ప్రదేశంలోనే ముకర్రంజా పార్థివ దేహాన్ని చౌమహల్లా ప్యాలెస్‌లో ఉంచారు. ముకర్రం జా బహదూర్ అంత్య క్రియ ఏర్పాట్లను ప్రిన్సెస్ ఎస్రా అధికారులతో కలిసి సమావేశం అయ్యారు. ప్రజల సందర్శనార్థం ముకర్రం జా భౌతిక కాయాన్ని చార్మినార్ సమీంలోని చారిత్రక చౌమహల్లా ప్యాలెలో బుధవారం ఉదయం ఎనిమిది గంటలు నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉంచనున్నారు. అధిక సంఖ్యలో ప్రజలు చౌమహల్లా ప్యాలెస్‌కు రానున్నందున పెద్ద ఎత్తున భారీకేట్లు ఏర్పాటు చేశారు. చారిత్రక మకా ్కమసీదులో బుధవారం మధ్యాహ్నం ప్రత్యేక ప్రార్ధనలు జరిగిన అనంతరం మక్కామసీదు ఆవరణలో ఉన్న ఆసఫ్ జాహి సమాధుల వద్ద ముకర్రం జా బహదూర్ కోరిక మేరకు తండ్రి సమాధి పక్కనే ముకర్రంజా పార్థివ దేహాన్ని ఖననం చేయనున్నారు. ఇప్పటికే అంత్యక్రియలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు ఆసఫ్‌జాహి సమాధుల వద్ద పూర్తి చేశారు. కాగా ఏనిమిదివ నిజాం నవాబ్ మీర్ బర్కత్ అలీఖాన్ వాలాషన్ ముకర్రంజా బహదూర్ పార్థివ దేహం చౌమహల్లా ప్యాలెస్‌కు చేరకోవటంతో పరిసర ప్రాం తాలలో దక్షిణ మండలం పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## వైరస్ బారిన మామిడి

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** తెలంగాణలో మామిడి తోటలకు వైరస్ వ్యాపిస్తోంది. దీంతో మామిడి చెట్లపై పూత లేకపోవడం, కాస్తో కూస్తో ఉన్న పూత రాలిపోవడంతో రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తోంది. రాష్ట్రం మొత్తం మీద దాదాపు 4.20 లక్షల ఎకరాల్లో మామిడి తోటలు ఉన్నాయి. బంగినపల్లి, చిన్న రసాలు, తోతాపురి, తెల్ల గులాబీ, పెద్ద రసాలు, సువర్ణరేఖ తదితర రకాలు ఉన్నాయి. ప్రస్తుత వాతావరణ ప్రభావం, మంచు కారణంగా ఇప్పటికే మమాడి తోటలకు 15 శాతం కూడా పూత రాలేదు. దీనికితోడు మామిడి చెట్లకు తామర పురుగు వైరస్ వ్యాపించడంతో పూత రావడం లేదని వాపోతున్నారు. అంతేకాకుండా అంతంత మాత్రంగా ఉన్న పూత కూడా రాలిపోతుందని చెబుతున్నారు. పూత మొత్తం రాలిపోతో ఇక దిగుబడి ఎలా వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## తెగుళ్ల బారిన వరి

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** తెలంగాణలో యాసంగి సాగు జోరుగా సాగుతుండగా, మరోపక్క ఆదిలోనే వరి చేలుకు తెగుళ్ల బారిన పడుతున్నాయి. కూలీల కొరత ఉండటంతో బీహార్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, మహారాష్ట్రల నుండి రప్పించి వారితో వరి నాట్లు పూర్తి చేసుకుంటున్నారు. అయితే నాట్లు పూర్తవుతున్న క్రమంలో వరి చేలను మొగి పురుగు దెబ్బతీస్తోందని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాట్లు వేసిన వారంలోనే తెగుళ్ల బారిన పడుతున్నాయని వాపోతున్నారు. గతంలో వరి పొట్ట దశలో తెగుళ్ల భయం ఉండేదని, ఇప్పుడు మొదట్లోనే రావడం మింగుడు పడటం లేదు. మరోవైపు దోమపోటు, ఇతర తెగుళ్ల ఆశిస్తాయనే ఆందోళనలు కూడా రైతులను వెంటాడుతున్నాయి. పంట మార్పిడి లేకపోవడం, వాతావరణంలో వస్తున్న మార్పులతోనే తెగుళ్లనపెరుగుతున్నాయని అంటున్నారు.

## 'రైతు బంధు'కు రూ.6,351 కోట్లు విడుదల

వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి



**హైదరాబాద్, జనవరి 17, ప్రభాత వార్త:** ప్రస్తుత యాసంగి సీజనుకు సంబంధించి రైతు బంధు కింద ఇప్పటి వరకూ 6,351.22 కోట్ల రూపాయలను జమ చేసినట్లు వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటనలో 62,45,700 మంది రైతులకు చెందిన 11,00,306.38 ఎకరాకు గాను ఈ సొమ్మును పంపిణీ చేశామన్నారు. మంగళవారం ఒక్క రోజునే 1,60,648 మంది రైతులకు 550.14 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగిందని చెప్పారు.

## కొత్త రాష్ట్రమైనా పచ్చదనం పెంపులో అద్భుత ప్రగతి

తెలంగాణలో పర్యటిస్తున్న ఇండియన్ ఫారెస్టు సర్వీస్ ట్రైనీలు

హరితహారం, అటవీపునరుద్ధరణ, అర్బన్ ఫారెస్టు పార్కులపై అధ్యయనం

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** ఇందిరాగాంధీ నేషనల్ ఫారెస్టు అకాడమీ, డెహ్రాడూన్‌లో శిక్షణలో ఉన్న 33 మంది 2021 బ్యాచ్‌కు చెందిన ఇండియన్ ఫారెస్టు సర్వీసు అధికారులు తెలంగాణలో పర్యటించారు. జాతీయ ఫారెస్టు అకాడమీలో రెండేళ్ల శిక్షణలో ఉన్న ఈ అధికారుల బృందం క్షేత్ర పర్యటనలు, విజయవంతమైన అటవీ పద్దతులను అధ్యయనం చేయటంలో భాగంగా హైదరాబాద్, సిద్దిపేట, మేడ్చేల్ కొత్తగూడెం జిల్లాలో రెండు రోజులు పాటు పర్యటించారు. పర్యావరణ మార్పులను ఎదుర్కోవటంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం, అటవీశాఖ ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయంటూ ట్రైనీ ఐఎఫ్ఎస్‌ల బృందం ప్రశంసించింది. కొత్త రాష్ట్రమైన అడవులు నిర్వహణ, పచ్చదనం పెంపును ఒక ప్రాధాన్యత పథకంగా అమలు చేస్తూ గొప్ప ఫలితాలు రాబట్టారని రాష్ట్ర అటవీ అధికారులను అధ్యయన బృందం మెచ్చుకున్నారు. తెలంగాణలో చూసిన, నేర్చుకున్న అటవీ పద్ధతులు తమ సర్వీసులో చాలా ఉపయోగపడతాయన్నారు.

ముందుగా అరణ్య భవన్‌లో పిసిసిఎఫ్ ఆర్ఎం డోబ్రియాల్, ఇతర ఉన్నతాధికారులతో ఈ టీమ్ సమావేశమైంది. తెలంగాణ ఏర్పాటు తరువాత గత ఎనిమిదేళ్లుగా అటవీశాఖ అమలు చేస్తున్న వినూత్న కార్యక్రమాలను పిసిసిఎఫ్ పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సంకల్పం, పట్టుదలతో పాటు అటవీశాఖకు ఇచ్చిన ప్రోత్సాహంతో తెలంగాణకు హరితహారం విజయవంతం అయిందన్నారు. 270పైగా కోట్ల మొక్కలు నాటి 7.7 శాతం పచ్చదనం వృద్ధిని రాష్ట్రమంతటా సాధించామన్నారు. ఆ తరువాత అధికారుల బృందం మేడ్చల్ కండ్లకోయ అర్బన్ ఫారెస్టు పార్కు, ఔటర్ రింగ్ రోడ్డు, రాజీవ్ రహదారిపై పచ్చదనం, రహదారి వనాల అభివృద్ధి, సిద్దిపేట జిల్లా నర్సంపల్లి బ్లాక్ ప్లాంటేషన్, అటవీ పునరుద్దరణ పనులు, ములుగు మోడల్ నర్సరీలను పరిశీలించారు. ప్రతిపాదిత ఫారెస్టు యూనివర్సిటీ క్యాంపస్ సందర్శించి, డీన్ ప్రియాంక వర్గీస్‌తోస మావేశమై ఫారెస్టు కాలేజీ విశిష్టతలను చర్చించారు. అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అటవీ ప్రాంతాల్లో పర్యటించింది. క్షేత్రస్థాయిలో అటవీ అధికారులను ఎదురయ్యే సమస్యలు- పరిష్కార మార్గాలు, వన్యప్రాణల భద్రత, అటవీ రక్షణ, అగ్ని ప్రమాదాలు అరికట్టే పద్దతులను కొత్తగూడెం అటవీ అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో పిసిసిఎఫ్‌లు లోకేష్‌జైస్వాల్, ఎంసి పర్గెయిన్, ఏలూర్‌సింగ్ మేరు, అటవీ శాఖ నోడల్ అధికారి శాంతారామ్, డెహ్రాడూన్ అకాడమీ ఫ్యాకల్టీ గోక్రా వాట్మే, ఆయా జిల్లాలకు చెందిన చీఫ్ కన్జర్వేటర్లు, అటవీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## భాషా పండితుల పదోన్నతుల్లో అస్పష్టత తగదు

ప్రమోషన్లు ఇవ్వకపోతే టెన్త్ స్పాట్ బహిష్కరిస్తాం

విద్యా మంత్రికి భాషా పండితుల జెఎసి విజ్ఞప్తి



విద్యా శాఖ మంత్రి సబితారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న పండిత జెఎసి నాయకులు

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాత వార్త:** భాషా పండితుల పదోన్నతుల విషయంలో నెలకొన్న అస్పష్టతను తొలగించి.. లాంగ్వేజ్ పండిట్స్‌కి పదోన్నతులు కల్పించడానికి చర్యలు తీసుకోవాలని పండిత జేఏసీ డిమాండ్ చేసింది. తెలంగాణ రాష్ట్రం లో ఉపాధ్యాయులకు పదోన్నతులకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేస్తున్న సందర్భంగా భాషా పండి తులకు అన్యాయం జరగకుండా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో భాషా పండితుల కోసం పోరాడుతున్న స్టేట్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ స్టేట్(ఎస్ఎల్‌టీఏ-టీఎస్), రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ స్టేట్(ఆర్‌యూపీపీ-టీఎస్), రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ(ఆర్‌యూపీపీ-టీ) సంఘాలు కలిసి ఐక్యంగా పండిత జేఏసీగా ఏర్పడినట్టు ఎస్ఎల్‌టీఏ-టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు చక్రవర్తుల శ్రీనివాస్ తెలిపారు. పండిత జేఏసీ నేతలు మంగళవారం విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసి తమకు పదోన్నతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. మంత్రిని కలిసిన వారిలో జేఏసీ నేతలు జగదీష్, అబ్దుల్లా, చక్రవర్తుల శ్రీనివాస్, నర్సి ములు, కాంతి కృష్ణ, గౌరీ శంకర్, గోపాల్‌జీ, విజయ్‌కుమార్, కుమారస్వామి, హమీద్ ఖాన్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా జేఏసీ నేతలు మాట్లాడుతూ 2017లో ఎల్‌బీ స్టేడియంలో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల్లో భాషా పండితులకు సీఎం కేసీఆర్ లక్షలాది మంది జనం సాక్షిగా ఇచ్చిన హామీని నెరవేర్చాలని జేఏసీ నేతలు మంత్రిని కోరారు. రాబోయే పదోన్నతుల షెడ్యూల్‌లోనే భాషా పండితులకు కూడా పదోన్నతులు ఇవ్వాలన్నారు. క్లియర్ వెకెన్సీగా ఉన్న స్కూల్ అసిస్టెంట్(భాషలు) 960 పోస్టులపై కోర్టులో కేసు ఉన్నప్పటికీ పదోన్నతులు ఇవ్వడానికి సిద్ధమైన ప్రభుత్వం.. అప్‌గ్రేడ్ చేయబడిన 8630 పోస్టుల్లో భాషా పండితులకు కూడా పదోన్నతుల షెడ్యూల్‌లో స్కూల్ అసిస్టెంట్లుగా ప్రమోషన్స్‌ను ఇవ్వా లని మంత్రికి విజ్ఞప్తి చేశారు. అం దరితోపాటు పదోన్నతులు లభించ నిచో ఉన్నత తరగతులైన 9, 10 తరగతుల బోధనను నిలిపి వేయ డంతో పాటు 10వ తరగతి మూల్యాంకనాన్ని బహిష్కరిం చాల్సి న పరిస్థితులు తలెత్తకుండా చూసుకోవాలని మంత్రి దృష్టికి జేఏసీ నేతలు తీసుకొచ్చారు. స్పందించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి విద్యా శాఖా కార్యదర్శితో మాట్లాడి.. సీఎం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్టు జేఏసీ నేతలు తెలిపారు.

## అన్న చేతిలో తమ్ముడు హతం



ఉప్పుల లింగయ్య (ఫైల్)

**సూర్యాపేట, జనవరి 17, ప్రభాతవార్త:** సూర్యాపేట జిల్లా బాలెంల గ్రామంలో దారు ణం చోటుచేసుకుంది. పొలానికి నీళ్లు పెట్టే విషయంలో అన్నాదమ్ముళ మధ్య నెలకొన్న ఘర్షణలో తమ్ముడిని అన్న హత్య చేసిన ఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట మండల పరిధిలోని బాలెంల గ్రామానికి చెందిన ఉప్పుల లింగయ్య(36) అతని పెద్దనాన్న కుమారుడు ఉప్పుల సతీష్‌లకు గ్రామ శివారులో ఇద్దరికీ వ్యవసాయ భూమి ఉంది. లింగయ్య వ్యవసాయ భూమి పక్కనే ఎస్సారెస్పీ కాలువ పారుతుండగా లింగయ్య వ్యవసాయ భూమిలో నుండే సతీష్ భూమిలోకి నీరు రావాల్సి ఉండగా మూడు రోజులుగా పొలానికి నీళ్ల పెట్టే విషయంలో ఇద్దరి మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. సోమవారం ఎస్సారెస్పీ నీటి విడుదల చివరి రోజు కావడంతో సతీష్ పొలంలోకి నీరు విడుదల చేయాలంటూ లింగయ్యతో వాగ్వివాదానికి దిగాడు. దీంతో లింగయ్య నీరు విడుదల చేయకపోవడంతో అక్కడే ఉన్న గొడ్డలితో లింగయ్యపై దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో లింగయ్య తల, ఛాతీ భాగాల్లో బలంగా గాయాలు తగలడంతో లింగయ్యను చికిత్స కొరకు హైద్రాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడు లింగయ్య సోదరుడు విష్ణు ఇచ్చిన ఫిర్యాధు మేరకు సతీష్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ సాయిరాం తెలిపారు.

## ఎన్నికల లబ్ధి కోసమే మార్కండేయ ప్రాజెక్టు హామీ

22న నాగర్‌కర్నూల్‌లో దళిత గిరిజన ఆత్మగౌరవ సభ

మాజీమంత్రి నాగం జనార్దన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్‌లోని మార్కండేయ ప్రాజెక్టు నిర్మాణంపై ఇచ్చిన హామి ఇప్పటి వరకు అమలు కాలేదని, ఎన్నికల లబ్ది కోసమే ఈ ప్రాజెక్టు హామి ఇచ్చారని మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి మండిపడ్డారు. మంగళవారం ఏఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి, ఎస్టీ సెల్ చైర్మన్ జగన్ నాయక్, ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఫిషర్‌మెన్ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ మెట్టుసాయికుమార్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా నాగం జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ మార్కండేయ ప్రాజెక్టులో ఇప్పటి వరకు కనీసం తట్టెడుమట్టి తీయలేదన్నారు. మార్కెండేయ ప్రాజెక్టు సందర్శనకు వెళితే అడ్డుకున్నారన్నారన్నారు. బిఆర్ఎస్ నాయకులు మా కార్యకర్తలపై దాడిచేసి గొంతుపై కాలుపెట్టి చంపే ప్రయత్నం చేశారన్నారు. ఎమ్మెల్యే మర్రి జనార్థన్‌రెడ్డి ప్రోద్భలంతోనే మాపై దాడి జరిగిందన్నారు. ఎస్సీ, ఎస్టీ కార్యకర్తలపై దాడి చేసి చంపే ప్రయత్నం చేశారన్నారు. తిరిగి మాపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టారన్నారు. కెసిఆర్ అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క ప్రాజెక్టు కట్టింది లేదన్నారు. కెసిఆర్ అవినీతికి అడ్డూ అదుపు లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో ఏంచేశారని కెసిఆర్ దేశం మీదకు వెళ్తున్నారని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఈనెల 22న నాగర్ కర్నూల్‌లో దళిత గిరిజన ఆత్మగౌరవ సభను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. బాధితులకు న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదన్నారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళతామన్నారు. ఏఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో దళిత, గిరిజనులపై జరుగుతున్న దాడులకు నాగర్‌కర్నూల్ సంఘటన ఒక నిదర్శనం అన్నారు. నాగర్‌కర్నూల్ సంఘటన నీచానికి పరాకాష్ట అన్నారు. అక్కడ ప్రాజెక్టు సందర్శనకు కాంగ్రెస్ నేతలు వెళితే తప్పేంటి అంటూ ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ నాయకులపై దాడి చేసి చంపే ప్రయత్నం చేశారన్నారు. నాగర్ కర్నూల్ సంఘటనకు నిరసిస్తూ నాగర్ కర్నూల్‌లో దళిత గిరిజన ఆత్మగౌరవ సభ అన్నారు. పిసిసి ఉపాధ్యక్షులు మల్లు రవి మాట్లాడుతూ మార్కెండేయ ప్రాజెక్టు హామి ఇచ్చి ఎందుకు అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ హయాంలోనే దళితులకు న్యాయం జరిగిందన్నారు. బిజెపి నిజంగా కెసిఆర్‌పై పోరాటం చేస్తుంటే మెదక్ జిల్లాలోనే పోటీ చేయాలన్నారు. కాంగ్రెస్ బలంగా ఉన్న మహబూబ్‌నగర్‌లో మోడి, అమిత్ షా పోటీ అంటూ లీకులు ఇస్తున్నారన్నారు. కెసిఆర్‌కు లబ్ది చేసేందుకు బిజెపి ప్రయత్నాలు అన్నారు. మహబూబ్‌నగర్‌లో ఎవరు పోటీ చేసినా గెలిచేది కాంగ్రెస్ అన్నారు.

## పిఎం కిసాన్ డబ్బు దొంగిలిస్తున్నారు

అప్రమత్తంగా ఉండాలి : కేంద్రం హెచ్చరిక

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ సొమ్మును దొంగిలిస్తున్నారని ఈ నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని కేంద్రం హెచ్చరించింది. ఎటువంటి ఓటీపీలు, మెస్సేజ్‌లు, ఈ మెయిల్‌కు సమాధానం ఇవ్వవద్దని సూచించింది. ఈ మేరకు దీనికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం మంగళవారం ఒక సర్క్యులర్ జారీ చేసింది. పీఎం కిసాన్ పథకం కింద డబ్బులు అకౌంట్‌లోకి పడిన వెంటనే సైబర్ నేరస్థులు వేగంగా అమాయకులైన రైతులకు నకిలీ మెసేజ్‌లు, ఓటీపీ, బ్యాంకు హెచ్చరికలకు సంబంధించిన సందేశాలు పంపుతున్నారని పేర్కొంది. అమాయక రైతుల మొబైల్ ఫోన్లకు కాల్ చేయడం లేదా వారికి బెదిరింపు సందేశాలు పంపడం ద్వారా వారి ఖాతా నుండి డబ్బు కాజేస్తున్నారని వెల్లడించింది. అందువల్ల రైతులందరూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేసింది. అనేక రాష్ట్రాల్లో రైతులు ఈ విధంగానే మోసపోతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆ సర్క్యులర్‌లో పేర్కొంది. బ్యాంకు వివరాలు అడిగే ఈ మెయిల్, సందేశాలకు ప్రతి స్పందించవద్దని స్పష్టం చేసింది. ఆకర్షణీయమైన కమీషన్ ఆఫర్‌ల బారిన పడవద్దని సూచించింది.

## చేనేతకు ఎపి నుండి భారీ ఆర్డరు

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** తెలంగాణ నుండి దుప్పట్లు, బెడ్ షీట్లు కొనుగోలు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకొచ్చింది. ఇందులో భాగంగా తెలంగాణ నేత కార్మికులకు 600 కోట్ల రూపాయల మేర ఆర్డర్లు ఇస్తూ ఎపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తమ రాష్ట్రలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ శాఖలకు చెందిన హాస్టళ్ల విద్యార్థుల కోసం 2.50 లక్షల బెడ్ షీట్లు, 55 వేల దుప్పట్లు కావాల్సి ఉందని ఆర్డర్‌లో పేర్కొంది.

కాగా ఈ ఆర్డర్లకు అనుగుణంగా తెలంగాణ చేనేత సహకార సంస్థ టెస్కో ఈ నెల నుండే వస్త్రాలను తయారీ చేయించేందుకు నేత కార్మికులకు బాధ్యతలను అప్పగించనుంది. దీని నిమిత్తం టెస్కో వస్త్రాల తయారీ ప్రణాళికను రూపొందిస్తోంది. చేనేత సహకార సంఘాలతో పాటు, నేత కార్మికుల ద్వారా ఈ ఆర్డరును తయారు చేయించనుంది. ఈ ఉత్పత్తుల తయారీకి అవసరమైన నూలు, పాలిస్టర్, రంగులు, రసాయనాలు, ఇతర సాగ్రిని టెస్కో నేత కార్మికులకు అంద చేయనుంది.

## తొమ్మిదేళ్లలో ఖమ్మం జిల్లాకు చేసిందేమీ లేదు

నియంత పాలనలో ప్రజల్లో విసుగు

సిఎం కెసిఆర్‌కు వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు షర్మిల బహిరంగ లేఖ

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** భవిష్యత్తు లేని బిఆర్ఎస్ ఎజెండాను దేశంపై రుద్దడానికి, మీ స్వార్థ రాజకీయాలను దేశ వ్యాప్తం చేయడానికి ఖమ్మం జిల్లాలో మీ సభ నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ మేరకు సిఎం కెసిఆర్‌కు బహిరంగ లేఖ రాసారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ఖమ్మం జిల్లాకు మీరు చేసిందేమి లేదని, మీ నియంత పాలనలో ఖమ్మం జిల్లా ప్రజలు విసుగు చెందారన్నారు. రాజకీయ, సాంస్కృతిక చైతన్యానికి ప్రసిద్ధి చెందిన ఖమ్మం జిల్లా ప్రజలు, గత ఎన్నికల్లో మిమ్మల్ని దారుణంగా ఓడించి, మీ పాలనకు చెంపపెట్టులాంటి తీర్పునిచ్చారన్నారు. అదే ఖమ్మం జిల్లాలో జనవరి 18న సభ నిర్వహించి, రాజకీయ లబ్ది పొందాలని చూడటం సిగ్గుచేటు అన్నారు. రెండు దఫాలుగా ఖమ్మం జిల్లాకు మీరుచేసింది శూన్యం. మళ్లీ అదే ఖమ్మం జిల్లాను మీ స్వార్థ రాజకీయాలు కోసం వాడుకుంటున్నారన్నారు. మీరెంత చేసినా వచ్చే ఎన్నికల్లో ఖమ్మం జిల్లా జనం మీకు బుద్ధి చెప్పడం ఖాయం అన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా మీ నిర్లక్ష్యపూరిత ధోరణితో ఖమ్మం జిల్లా వెనుకబడిపోయిందన్నారు. సాగునీటి ప్రాజెక్టులు అసంపూర్తిగా మిగిలాయన్నారు. ఎపిలో ఎనిమిది విలీన మండలాలకు ఎందుకు వ్యతిరేకంగా పోరాటం చేయలేదన్నారు. భారీ వరదలతో వేలాది మంది బాధితులు రోడ్డున పడితే ఎందుకు ఆదుకోలేదని ప్రశ్నించారు. భద్రాచలం ముంపు ప్రాంతాల పరిరక్షణకు రూ.1000కోట్లు కేటాయిస్తామని గొప్పలు చెప్పారు. ఇంకా పనులు ఎందుకు పనులు మొదలు పెట్టలేదన్నారు.

### గ్రానైట్ పరిశ్రమకు విద్యుత్ సబ్సిడీలపై మీ వైఖరి ఏమిటి?

జిల్లాలో మిర్చి రైతుల ఆత్మహత్యలు ఎందుకు అరికట్టడం లేదన్నారు. ఖమ్మం గడ్డపై అడుగు పెట్టేముందు వీటికి సమాధానం చెప్పాలన్నారు. ఒక బాధ్యతయుత రాజకీయ నాయకురాలిగా ప్రజా సమస్యలపై అవిశ్రాంతంగా పోరాడుతున్న నేతగా ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్నానని, వీటికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఇన్సూరెన్స్‌డబ్బుల కోసం డ్రైవర్ హత్య



ధర్మానాయక్ (ఫైల్)

● ఓ వ్యక్తి సజీవదహనం కేసులో పెద్దట్విస్ట్

● పుణేలో దొరికిన నిందితుడు ధర్మానాయక్

● పోలీసుల అదుపులో పలువురు!

**టేక్మాల్, జనవరి 17, ప్రభాతవార్త:** ఓ వ్యక్తి సజీవ దహనకేసు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేక్కెతించిన విషయం విధితమే. ఈకేసును సవాల్‌గా తీసుకున్న పోలీసులు హత్యగా భావించిన జిల్లా పోలీసులు త్వరితగతిన నిందితులను పట్టుకోవాలని పూర్తి స్థాయి విచారణ చేపట్టారు. కానీ పోలీసుల విచారణలో వెలుగులోకి వాస్తవాలు వారినే అవ్వాకైయోలా చేశాయి. వివరాల్లోకి వెళ్లితే మెదక్ జిల్లా టేక్మాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో కారు దగ్ధం.. ఒకరు సజీవ దహనమైన సంఘటనలో పెద్ద ట్వీస్ట్‌తో కూడిన సంచలన విషయాలు పోలీసుల విచారణతో వెలుగు చూశాయి. ఈ నెల 9వ తేదిన వెంకటాపూర్ గ్రామ శివారులో సోమవారం తెల్ల వారు జామున చోటుచేసుకున్న ఈ సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపింది. సంఘటన స్థలం దొరికిన పెట్రోల్ బాటిల్ అధారంగా పోలీసులు ఈ కేసును సవాల్‌గా తీసుకొని ధర్యాప్తు ముమ్మురం చేశారు. టేక్మాల్ మండలం బీంలా తండాకు చెందిన పాత్లోత్ ధర్మా నాయక్ (48) అనే వ్యక్తి ఈయన ప్రభుత్వ ఉపాధ్యాయునిగా చేరి అనంతరం గ్రూపు2 రాసి హైదరాబాద్‌లోని సచివాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నట్లు పోలీసులు చెప్పారు. భార్య నీలా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు ముమ్మురం చేశారు. పోలీసుల విచారణలో పొంతన లేని సమాధానాలు రావడం పట్ల ధర్మా నాయక్ హిస్టరిని సైతం పోలీసులు సవాల్‌గా తీసుకొని ముందుకు సాగారు. అప్పుల ఉబిలో చిక్కుకొని.. పక్క డేత్ ప్రణాళికతోనే ఇన్సరెన్స్ కోసమమే డ్రైవర్‌ను హత్య ఒకరు సజీవ దహనం కేసులో పెద్ద ట్వీస్ట్‌లను తెలుకొని పోలీసులు అవ్వాకైయ్యారు. ఎట్టకెలకు మృతుడు ధర్మా నాయక్ కాదని తెలుకున్నారు. ధర్మా నాయక్‌ను పుణేలో పట్టుకున్నట్లు తెల్సింది. ఈయనకు సహకరించిన వారిని కూడ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. నేడు పూర్తి వివరాలతో నిందితులను మీడియా ముందు ప్రవేశపెడతాని జిల్లా ఎస్పీ రోహిణి ప్రియాదర్శిణి తెలిపారు. మిస్టరీని చేధించడం పట్ల పోలీసులను ప్రజలు అభినందిస్తున్నారు.


# 'భోళాశంకర్' షూటింగ్ ప్రారంభం

మెగాస్టార్ చిరంజీవి హీరోగా స్టైలిష్ మేకర్ మెహర్ రమేష్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న మెగా మాసివ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ భోళాశంకర్.. షూటింగ్ మంగళవారం పున:ప్రారంభమైంది.. మెగా బ్లాక్‌బస్టర్ ఫెస్టివల్ వైబ్‌ను కొనసాగిస్తూ హై పాజిటివ్ ఎనర్జీతో రామబ్రహ్మం సుంకర భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. ఈసినిమా కొత్త షెడ్యూల్ హైదరాబాద్‌లోని భారీ కోల్‌కతా సెట్‌లో



మంగళవారం ప్రారంభమైంది.. వాల్తేరు వీరయ్యతోచిరంజీవి బ్లాక్ బస్టర్ సాధించటంతో భోళాశంకర్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. మెహర్ రమేష్, చిరంజీవిని స్టైలిష్, ఇంకా మాస్ క్యారెక్టర్‌తో ప్రెజెంట్ చేస్తున్నారు.. ఈచిత్రంలోనేషనల్ అవార్డు విన్నర్ కీర్తి సురేష్ చిరంజీవికి సోదరిగా నటిస్తోంది.. డాజ్లింగ్ బ్యూటీ తమన్నా హీరోయిన్‌గా నటిస్తోంది.. క్రియేటివ్ కమర్షియల్స్‌తో కలిసి అనిల్ సుంకర ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈచిత్రాన్నినిర్మిస్తోంది.. మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు.. ఈసినిమా ప్రమోషనల్ మెటీరియల్‌కు మంచి స్పందన వస్తోంది..

# 'సలార్' షూటింగ్ కబుర్లు



ప్రముఖ దర్శకుడు ప్రశాంత్ నీల్ , ప్రభాస్ కాంబినేషన్‌లో వస్తున్నమూవీ సలార్.. అటు ప్రభాస్ ఫ్యాన్స్, ఇటు ప్రశా ంత్‌నీల్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు..తాజాగా మేకర్స్ ఈచిత్రంపై అప్‌డేట్‌తో అభిమానులను ఖుషీచేవారు.. సలార్ మూవీ షూటింగ్ మరో 30 నుంచి 35 రోజుల్లో పూర్తవుతుందని టీం పేర్కొంది.. తదుపరి షూటింగ్ షెడ్యూల్‌లో ప్రభాస్ పాల్గొం టారని పేర్కొంది.. మరో రెండు రోజుల్లో జరిగే షెడ్యూల్‌లో ప్రభాస్ పాల్గొని ఈనెలాఖరు వరకు ఎక్కడా ఆపకుండా షూటింగ్‌లో పాల్గొంటారని మేకర్స్ తెలిపారు.. ఈ షెడ్యూల్‌తో మెజీరిటీ షూటింగ్ పూర్తవుతుందని పేర్కొన్నారు. మిలిగిన భాగాన్ని రానున్న కొద్ది వారాల్లో ముగించను న్నారు.. ఈ ఏడాది సెప్టెంబర్ 28న ఈచిత్రానిన విడుదల చేయటానికి సన్నాహాలుచేస్తున్నారు.. ఈచిత్రాన్ని విజయ్ కిరంగదూర్ నిర్మిస్తున్నారు. హోంబలే ఫిల్మ్స్ పతాకంపై తెరకెక్కుతోంది.. ఇప్పటికే యూరప్ మిడిల్ ఈస్ట్ ఆఫ్రికాలో ని పలుదేశాల్లో చిత్రీకరణ జరిపారు.. సలార్ మూవీని నిర్మాతలు మొత్తం 5 భాషల్లో విడుదలచేయనున్నారు. ఏకకాలంలో కన్నడ, తెలుగు భాషల్లో చిత్రీకరణ జరుపుతున్నారు. సలార్‌లో శృతి హాసన్, పధ్వీరాజ్ సుకుమారన్, జగపతిబాబు, ఈశ్వరీరావు, శ్రియా రెడ్డి తదితరులు నటిస్తున్నారు.

# హాలీవుడ్ తరహాలో ' ఏ మాస్టర్ పీస్'

శుక్ర, మాటరాని మౌనమిది వంటిచిత్రాలతో ప్రతిభ గల దర్శకుడిగా పేరొంది సుకు పుర్వాజ్ , కమర్షియల్‌గా రెండుచిత్రాలు విజయవంతం అయ్యాఇ.. ఈ యంగ్ టాలెంటెడ్ డైరెకట్ర్ తాజాగా తన మూడవ చిత్రం ఏ మాస్టర్ పీస్‌కు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే.. సూపర్ హీరో బ్యాక ్‌డ్రాప్‌లో తెరకెక్కించనున్న ఈచిత్రాన్ని సినిమా బండి ప్రొడక్షన్స్ పతాకంపై శ్రీకాంత్ కండ్రేగుల



నిర్మిస్తున్నారు. మంగళవారం ఈసినిమా హీరోసూపర్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సారి దర్శకుడు ఈసినిమాను హాలీవుడ్ రేంజ్‌లో సరికొత్త కంటెంట్, ప్రజెంటేషన్‌తో రూపొందిస్తున్నట్టు తెలిసింది.. తమ సూపర్ హీరో ఎలా ఉండబోతున్నాడో.. తను ఎలా చూపించబోతున్నాడో ఒక్క పోస్టర్‌తో దర్శకుడు తెలిపారు.. పిల్లలకు ఎంతో ఇష్టమైన సూపర్‌హీరోను మన తెలుగు ప్రేక్షకులకు కూడ పరిచయం చేస్తూ ఎక్కడా కాంప్ర మైజ్ కాకుండా చిత్రీకరించబోతున్నాం అంటూ తెలిపారు.. ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ పనులుపూర్తి చేసుకుని ఈ నెల 26 నుంచి ఫిబ్రవరి 10 వరకు అరకులో మొదటి షెడ్యూల్ , ఫిబ్రవరి 18 నుంచి మార్చి 30 వరకు రెండో షెడ్యూ ల్ చివరగా కులూ మనాలీ లో ఏప్రిల్ 2 నుంచి ఏప్రిల్ 10 వరకు షూటింగ్ పూర్తి చేయ నున్నట్టు నిర్మాత తెలిపారు.. అరవింద్ కృష్ణ, బిగ్‌బాస్ ఫేం అషురెడ్డి, స్నేహా గుప్త తదితరులు నటిస్తున్నారు.

# స్టార్ హీరోకి తీవ్రగాయాలు

బిచ్చగాడు' చిత్రంతో హీరోగా పరిచయం అయ్యారు విజయ్ అటోనీ... తాజాగా ఒకషూటింగ్‌లో ఆయన తీవ్రగాయాలపాలయ్యారు. ప్రస్తుతం ఆయన వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు.. నటుడిగానే కాకుండా దర్శకుడిగా తనప్రతిభను నిరూపించుకున్న అంటోనీ.. పలుచిత్రాలతో బిజీ



ఉన్నారు. ఆయనకు 2023 చాలా కీలక ఏడాది అనిఅంటున్నారు... ఆయన చేస్తున్నచిత్రాలు ఇపుడు ఆరు దాకా ఉన్నట్టు తెలిసింది. ఇవన్నీ ఈ ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి.. గతంలో సంచలన విజయంసాధించిన బిచ్చగాడు సినిమాకు సీక్వెల్‌ను ఇపుడు రూపొందిస్తున్నారు.. ఈ మూవీకి ఆయన దర్శకత్వం వహిస్తున్నారు కూడ.. తాజాగా ఈచిత్రం షూటింగ్ జరుగుతోంది వాటర్‌బోట్‌లో వెళ్తుండగా, ప్రమాదవశాత్తూ బోట్ అదుపు తప్పి, మరో బోట్‌ను ఢీకొనటంతో విజయ్ అంటోనీ తీవ్రంగా గాయపడ్డారని తెలిసింది..దీంతో ఆయన్ని వెంటనే కౌలాలంపూర్‌లోని ఒక ప్రైవేటు వైద్యశాలకు తరలించారు.. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఆయన కోలుకుంటున్నట్టు తెలిసింది. విజయ్ అంటోనీ సతీమణి హుటాహుటిన మలేసియాకు బయలుదేరారు.. ఈప్రమాదం ఇండస్ట్రీలో షాకింగ్‌కు గురిచేసింది.. విజయ్‌అంటోనీ త్వరగా కోలుకోవాలని, ప్రముఖులు, అభిమానులు కోరుకుంటున్నారు.



న్యూ ఫొటోలుక్ జాన్వీకపూర్

# రాజమౌళి, కీరవాణిలకు చెర్రీ కంగ్రాట్స్

దర్శక ధీరుడు రాజమౌళి తెరకెక్కించిన చిత్రం ఆర్‌ఆర్‌ఆర్ ప్రపంచ వ్యాప్తంగా ఎంతటి సంచలన విజయం సాధించిందోతెలిసిందే.. యంగ్‌టైగర్ ఎన్టీఆర్, మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ కలిసి నటించిన సంగతి తెలిసిందే.. ఈచిత్రం ఇప్పటికే పలు ఇంటర్నేషనల్ అవార్డులను సొంతంచేసుకుంది.. తాజాగా మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ ఈచిత్ర దర్శకుడు రాజమౌళి, సంగీత



దర శకుడు ఎంఎం కీరవాణిలకు సోషల్‌మీడియా ద్వారా అభినందనలు తెలిపారు. క్రిటిక్స్ ఛాయిస్ అవార్డుల్లో ఆర్‌ఆర్‌ఆర్ మూవీ ఉత్తమ విదేశీ భాషా చిత్రంగా అవార్డు గెలిచినందుకు రాజమౌళిని, నాటు నాటు పాట ఉత్తమ పాట,ఉత్తమ మ్యూజిక్ స్కోర్‌కు అవార్డులు గెలుపొందటం పట్ల ఎంఎం కీరవాణికి ఆయన కంగ్రాట్స్ తెలిపారు.. రామ్‌చరణ్ పోస్ట్‌చేసిన కొద్దిసేపటికే ఈ పోస్ట్ వైరల్‌గా మారింది.. ఈచిత్రంలో ఆలియాభట్, ఒలివిఆయా మోరిస్ ,శ్రియ శరణ్, అజయ్ దేవగన్, రాహుల్ రామకృష్ణ నటించిన సంగతి తెలిసిందే.

# యంగ్ బ్యూటీ ఆఫర్ల జోరు!

యువతరం కలల రాణి శ్రీలీల.. తాజాగా వరుస ప్రాజెక్టులకు సంతకాలు చేస్తోంది.. ఇటీవలే మాస్ మహారాజా రవితేజతో 'ధమాకా' చిత్రంలో నటించింది. ఈచిత్రంలో అమె అద్భుత నటనతో ఆకట్టుకుంది.. తదుపరి ఈ భామ మహేష్ సరసన క్రేజీగా నటించేందుకు రెడీ అవుతోంది.. మహేష్‌బాబు-పూజా హెగ్డే



జోడీగా త్రివిక్రమ్ శ్రీనివాస్ తెరకెక్కిస్తున్న తాజా చిత్రం లో శ్రీలీల హీరోయిన్‌గా కన్ఫర్మ్ అయ్యింది. ఈమేరకుఈ చిత్రంయూనిట్‌అధికారికంగా ప్రకటిం చింది.. మసాలా ఎంటర్‌టైనర్‌లో మహేష్‌బాబు-పూజాహెగ్డేలతో కలిసి శ్రీలీల నటించనుంది.. ఇద్దరి భామలకు సమ ప్రాధాన్యం ఉంటుందని నిర్మాత నాగవంశీ వెల్లడించారు.. జనవరి 18న చిత్రీకరణ ప్రారంభించి ఆగస్టు 11 వరకు చేయాలని మేకర్స్ నిర్ణయించారు. ఇదిలా ఉండగా శ్రీలీల తదుపరి వైష్ణవ్‌తేజ్ -రామ్ పోతినేని -నితిన్ సహా బాలకృష్ణ వంటి సీనియర్లతో సినిమాలు చేస్తోంది. మంచికథలతో అభిమానులను అలరించేందుకు రెడీ అవుతోంది.. ఈ తరుణంలో మహేష్ బాబు సినిమాలో ఆఫర్ రావటం ఆమె కెరీర్‌కు పెద్ద ప్లస్ కానుందని అంటున్నారు. మహేష్ మూవీలో ఈ భామ కన్ఫర్మ్ అనే ప్రకటన వచ్చిన తదుపరి మరోవైపు ఇన్‌స్టాలో సంక్రాంతి దేవతలా ప్రత్యేకమైంది శ్రీలీల.. తల్లితో కలిసి సంక్రాంతి పండుగను జరుపుకుంటున్న శ్రీలీల వీడియో ఒకటి ఇపుడు వైరల్ అయ్యింది..

# రజనీకాంత్ 'జైలర్'లో సునీల్ లుక్



సూపర్ స్టార్ రజనీకాంత్ తర్వాత నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో జైలర్ సినిమాలో కన్పించనున్నారు.. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈసినిమా నిర్మాణ పార్ట్‌ను త్వరలోనే పూర్తిచేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.. సినిమాపై మంచి హైప్ ఉంది. స్టార్ తెలుగు కమెడియన్ సునీల్ ఈసినిమా సెట్స్‌లో జాయిన్ అయినట్టు ప్రొడక్షన్ హౌస్ తాజా వెల్లడించింది.. సునీల్ మాస్ అండ్ పవర్‌ఫుల్‌గా కన్పిస్తున్న పోస్టర్‌ను తాజాగా విడుదలచేశారు.. సూపర్‌స్టార్ చిత్రంలో సునీల్ కీలక పాత్ర పోషించటం విశేషమే.. ఇదిలా ఉండగా శివకార్తికేయన్ 'మావీరన్', కార్తీ 'జపాన్' లో కూడ సునీల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# షూటింగ్‌లో గాయపడిన పల్లవీజోషి



ది కాశ్మీరీ ఫైల్స్‌తో సంచలనం సృష్టించిన దర్శకుడు వివేక్ రంజన్ అగ్నిహోత్రి ప్రస్తుతం పాన్‌ఇండియాచిత్రం ది వాక్సిన్ వార్ మూవీకి దర్శకత్వం వహిస్తున్నారు. ఐయామ్ బుద్ధప్రొడక్షన్ పతాకంపై పల్లవి జోషి ఈచిత్రాన్ని నిర్మించటంతోపాటు కీలకపాత్ర పోషిస్తున్నారు.. ప్రస్తుతం ఈచిత్రం చివరి షెడ్యూల్ హైదరాబాద్‌లో జరుగుతోంది.. తాజాగా ఈ చిత్రం సెట్‌లో ఓ సన్నివేశం చిత్రీకరిస్తుండగా, నటి పల్లవి జోషి గాయ పడ్డారు.. ఓ వాహనం అదుపు తప్పి ఢీకొట్టినట్టు స్థానికులు తెలి పారు.. ఈ ప్రమాదంలో ఆమెకు స్వల్ప గాయాలు అయ్యాయి. దీంతోసమీపంలోని హాస్పిటల్‌లో చికిత్స అందించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం బాగానే ఉందని , అభిమానులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని యూనిట్ పేర్కొంది.. దివాక్సిన్ వార్‌లో అనుపమ్ ఖేర్, నానా పటేకర్, దివ్య సేథ్ నటిస్తున్నారు. ది కాశ్మీర్‌ఫైల్స్ కోసం వివేక్ అగ్నిహోత్రితో పనిచేసిన అభిషేక్ అగర్వాల్ తన అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్ ద్వారా దేశవ్యాప్తంగా ది వాక్సిన్ వార్‌ను విడుదల చేయనున్నారు. 2023 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న ఈచిత్రాన్ని విడుదలచేయనున్నారు.

# 'సార్' నుంచి 'బంజారా' సాంగ్

శ్రీశ్రీ, వేటూరి తర్వాత జాతీయ అవార్డు అందుకున్న తెలుగు గీత రచయిత సుద్ధాలఅశోక్ తేజ. మూడు దశాబ్దాల సినీజీవితంలో ఆయన ఎన్నో అద్భుతమైన పాటలకు ప్రాణం పోశారు.. ఆయన నేను సైతం అంటూ ఆవేశాన్ని రగిలించారు.. సారంగ దరియా.. అంటూ కాలు కదిపేలా చేయగలరు.. ఆయన తన కలంతో ఎన్నో భావాలు పలికించగలరు.. తాజాగా ఆయన కలం నుంచి మరో మధురగీతం జాలువారింది.. ప్రముఖ నిర్మాత సూర్యదేవర నాగవంవీ నేతృత్వంలో పలుచిత్రాల నిర్మాణంతో దూసుకుపోతున్న సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ స్టార్ యాక్టర్ ధనుష్‌తో కలిసి సార్‌చిత్రాన్ని



శ్రీమతి సాయి సౌజన్య (ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంస్థ)తో కలిసి నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ చిత్ర నిర్మాణ సంస్థ సార్‌కు సమర్పకులుగా వ్యవహరిస్తోంది..సార్ ధనుష్‌తో సంయుక్త మీనన్ జోడీగా నటిస్తోంది.. వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెలుగు, తమిళ భాషలోల నిర్మిస్తున్నారు. ఈ చిత్రం నిర్మాణ కార్యక్రమాలు ముగింపు దశలోఉన్నాయి.. మరోవైపు ఈచిత్రం పాటల ప్రచార పర్వం వైపు అడుగుతు వేసిందియూనిట్.. ఇందులో భాగంగా ఈచిత్రానికి సంబంధించి 'బంజారా' పాటను మంగళవారం విడుదల చేశారు.. సుద్ధాల అశోక్ తేజ అందించిన సాహిత్యం హృదయాన్ని హత్తుకునేలా ఉంది. తాజాగా విడుదలైన లిరికల్ వీడియో ఆకట్టుకుంటోంది.. అందులోని లొకేషన్లు పల్లె వాతావరణాన్ని ప్రతిబింభించేలా ఉన్నాయి.. హీరో ఊరిలో వాళ్లతో కలిసి నాట్యం చేయటం,. అలాగే హోటల్‌లో స్నేహితులతో కలిసి తిని బయటకు వచ్చాక అక్కడున్నచిన్నారికి బ్బు సాయం చేయటం వంటివి అతని పాత్ర తీరుని స్వభావాన్ని తెలియజేస్తున్నాయి.. ఇటీవల ఈచిత్రం నుంచి విడుదలైన ప్రచారచిత్రాలు , ఇటీవల విడుదలైన మాస్టారు, మాస్టారు గీతం సార్‌పై సినిమా వీక్షకుల్లో అమితాసక్తి కల్గించాయి. విద్యావ్యవస్థ తీరు తెన్నులపై హీరోసాగించే ప్రయాణం అందులోని సమస్యలు, సంఘటనల సార్‌జీవితాన్ని ఏ తీరానికి చేర్చాయన్నది అటు ఆసక్తిని, ఇటు ఉద్విగ్నతకు గురిచేస్తుందని నిర్మాతలు తెలిపారు. తెలుగు,తమిళ భాషల్లో సార్ చిత్రం ఫిబ్రవరి 17న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుందని తెలిపారు.

# సెంటర్‌ఆఫ్ ఎట్రాక్షన్‌గా ...






మాజీ మిస్ యూనివర్స్ చేసిన ఓ మ్యాజిక్ గురించి ఇపుడు యూత్‌లో టాక్‌ఆఫ్‌ది టౌన్‌గామారింది.. మిస్ యూనివర్స్ 2021 హర్నాజ్ సంధు, తాజాగా మిస్ యూనివర్స్ 2022 బ్యూటీ కాంటెస్ట్‌కు హాజరయ్యారు. ఈ వేదికపై ఆమె ఎమోష న్‌ను రగిలించిన తీరు అందరినీ విస్మయం కల్గించింది.. కళ్లన్నీ ఆమె ధరించిన అందమైన బ్లాక్ గౌన్‌పైనే పడ్డాయి. సియాషా షిండే రూపొందించిన బ్లాక్ గౌను ఆమె ధరించి ర్యాంప్ వాక్ చేసింది.. ఈ గౌన్‌పై మాజీమిస్ యూనివర్స్‌ల ఫొటోలు హైలెట్‌గా నిలిచాయి.. ' ఇది ఎంతో ఉద్విగ్నమైన క్షణం.. సుస్మితాసేన్, లారా దత్తా వారి కీర్తి కిరీటంలో కలికితురాయి అనదగ్గ కిరీటాలను అందుకుని ఎందరికో స్ఫూర్తినిచ్చారు.. ఈ గౌన్‌ను రూపొందించాలన్న ఆలోచన అందరి మనసులను దోచేసింది. అభిమానుల్లో నిరంతరం ఎంతో క్రియేటివిటీతో స్ఫూర్తిని నింపటం ఇది ఎంతో గొప్ప చర్య.. హర్నాజ్‌కి హ్యాటా ్సఫ్ అంటూ ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా టూపీస్ గౌనులో టోన్-అన్ష్-టోన్ సీక్వెస్ట్ కాంటూర్ డిజైన్‌తో ఫిట్టింగ్ బ్లాక్ గౌనులో హర్నాజ్ చాలా ప్రత్యేకంగా కన్పించింది.. ప్రస్తుతం దీనికి సంబంధించి ఫొటోలు వైరల్ అవుతున్నాయి.

# వరుణ్‌తేజ్ తాజా చిత్రం లుక్

మెగా ఫ్యామిలీ హీరో వరుణ్‌తేజ్ ..తన కెరీర్‌లో డిఫరెంట్ సినిమాలుచేస్తూ అలరిస్తున్నారు.. తాజాగా పలు ఇంట్రెస్టింగ్ సబ్జెక్టుల్లో నటిస్తున్నారు. టాలీవుడ్ దర్శకుడు ప్రవీణ్ సత్తారుతో కలిసి తన 12వ సినిమాను రివీల్ చేశారు. ఇది కూడ ప్రవీణ్ సత్తారు మార్క్ మూవీగానే



తెరకెక్కించనున్నారు.. ఈసినిమాపై ఇపుడు ఆసక్తికరమైన అప్‌డేట్ వచ్చింది. ఈచిత్రం టైటిల్, ఫస్ట్‌లుక్‌ను ఈనెల 19న రిలీజ్ చేస్తున్నట్టు మేకర్స్ ప్రకటించారు.. ఇందుకు సంబంధించి పోస్టర్‌ను డిజైన్ చేశారు.. ప్రముఖ సంగీత దర్శకుడుమిక్కీ జే.మేయర్ సంగీతం అందిస్తున్నారు. ప్రముఖ నిర్మాత బివిఎస్ ఎన్‌ప్రసాద్ నిర్మాణం వహిస్తున్నారు.

# నిద్రే.. ఆరోగ్యం

ఆరోగ్యవంతమైన జీవనశైలిని అనుసరిస్తున్నా ఎందుకిలా అనిపిస్తోందా? అయితే సరిగా నిద్రపోతున్నారా.. చెక్ చేసుకోండి.

- ఈ తరం అమ్మాయిలు పగలంతా కష్టపడినా రాత్రుళ్లు చాటింగ్, వెబ్ సిరీస్‌లంటూ గడిపేస్తారు. దీంతో నిద్ర సరిపోదు. ఫలితమే అనారోగ్యాలు, ఒత్తిడి, పనిపై సరిగా దృష్టిపెట్టలేక పోవడం వగైరా. నిద్ర మనకు



విశ్రాంతి సమయమే కాదు. శరీరం తిరిగి పుంజుకోవడానికీ, లోపలి మలినాలను శుభ్రం చేసుకోవడానికీ సాయపడే ప్రక్రియ. కాబట్టి, దీనికీ వేళల్ని తప్పక పాటించాల్సిందే.

- పడుకోవడానికి కనీసం అరగంట ముందు టివి, ఫోన్లను పక్కన పెట్టేయండి. సూర్యాస్తమయం అవ్వగానే శరీరంలో నిద్రకు సాయపడే మెలటోనిన్ హార్మోను విడుదలవుతుంది. టివి, మొబైళ్ల నుంచి వచ్చే కృత్రిమ కాంతి దీని విడుదలను అడ్డుకుని నిద్రను దరి చేరనివ్వదు. కాబట్టి, పడుకునే సమయంలో ఎలక్ట్రానిక్ వస్తువులకు దూరంగా ఉండాలనే నియమాన్ని పెట్టుకోండి.
- . పడుకోగానే నిద్ర పట్టదు చాలా మంది చెప్పే కారణమిది. బుర్రంతా ఆలోచనలతో నిండిపోతే నిద్ర త్వరగా రాదు పడుకొని దీర్ఘశ్వాస తీసుకుంటూ దానిపైనే దృష్టి నిలపండి. ఆక్సిజన్ సరఫరా బాగా జరిగి ఒత్తిడి దూరమవుతుంది. మనసు ప్రశాంతంగా మారి కునుకు దరి చేరుతుంది.
- గ్లాసు గోరువెచ్చని నీటిలో చిటికెడు జాజికాయ పొడి కలిపిగానీ, చామంతి టీని కానీ పడుకోబోయే ముందు తీసుకోండి. ఇవి నరాలను శాంత పరిచి, నిద్రపట్టేలా చేస్తాయి.
- తినడానికీ పడుకోవడానికీ మధ్య కనీసం రెండు గంటల వ్యవధి ఉండాలి. లేదంటే కడుపులో యాసిడ్‌లు తయారై నిద్ర పట్టకుండా చేస్తాయి. కాబట్టి, త్వరగా భోజనం చేసి, అరగంటపాటు నడిస్తే ప్రశాంతంగా నిద్ర పడుతుంది.
- రోజూ ఒకే సమయానికి నిద్రపోండి. కొన్ని రోజులకు అదో అలవాటులా మారుతుంది. వేడుకలు, స్నేహితులతో పార్టీలు ఉండి, నిద్ర ఆలస్యమైనా ఆ ప్రభావం శరీరంపై పడదు. శరీర ఆరోగ్యానికి నిద్ర ప్రధానం కాబట్టి దానిపై దృష్టిపెట్టండి. అప్పుడు హార్మోనుల్లో అసమతుల్యత, ఇన్‌ఫ్లమేషన్, ఒత్తిడి వంటి సమస్య లుండవు. త్వరగా వృద్ధాప్య ఛాయలూ దరిచేరవు.



## నిద్రపుచ్చే దుప్పట్లు !

కొంతమందికి ఎంత ప్రయత్నించినా మంచి నిద్రపట్టదు. పట్టినా కలత నిద్రే. కొన్ని సార్లు ఒత్తిడి కారణంగానూ ఇలా జరుగు తుంది. ఈ సమస్యల నుంచి ఉపశమనం కలిగించడానికి వచ్చినవే వెయిటెడ్ బ్లాంకెట్లు. ఇవి కాస్త బరువుగా ఉండి. శరీరంపై ఒక రకమైన ఒత్తిడి కలిగిస్తాయి. ఫలితంగా మనలో ఆందోళన తగ్గుతుంది. మంచి నిద్రపడుతుంది. ఈ దుప్పట్లు ఆటిజం, వయసుతో పాటు వచ్చే మతిమరుపు సమస్యలు ఎదుర్కొంటున్న వారికి కూడా మేలు చేస్తాయని నిపుణులు అంటున్నారు. ❑

# విశ్వసుందరిగా అమెరికా అమ్మాయి



**దాదాపు 90 మంది పోటీదారులు. కిరీటం ఎవరికి దక్కుతుందో అనే ఉత్కంఠ. ఇదంతా 71వ మిస్ యూనివర్స్ పోటీల గురించే.. ఈ ఉత్కంఠకు తెరదించుతూ విశ్వ సుందరి 2022 కిరీటాన్ని అమెరికా భామ ఆర్ బోనీ గాబ్రియేల్ అందుకుంది. మాజీ విశ్వసుందరి హర్నాజ్ సంధు చేతుల మీదుగా ఆమె స్వీకరించింది. వెనెజువెలాకి చెందిన అమండ డుడమేల్ మొదటి ర్నరప్‌గా నిలవగా.. డొమినికన్ రిపబ్లిక్‌కు చెందిన అంద్రినా మార్టినెజ్ రెండో రన్నరప్‌గా నిలిచింది.**

హాలీబాల్ ప్లేయర్.. ఫ్యాషన్ డిజైనర్....

విశ్వసుందరి గాబ్రియేల్ ఫిలిప్పినా-అమెరికన్‌కు చెందిన యువతి. యూనివర్సిటీ ఆఫ్ నార్త్ టెక్సాస్‌లో ఆమె డిగ్రీ పట్టా పొందింది. హైస్కూల్లో వాలీబాల్ ప్లేయర్. ఫ్యాషన్ డిజైనర్‌గా, మోడల్‌గా తర్వాత కాలంలో ఎదిగింది. పోటీల్లో అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానం ఇస్తూ.. 'ఇతర వాటిలో పెట్టుడులు పెట్టడం కన్నా.. మనకు నచ్చిన అభిరుచిలోనే పెట్టుబడులు పెట్టి ప్రతిభను చాటుకోవాలి. మనందరిలో ప్రత్యేకత ఒకటి ఉంటుంది. ఇతరులకు దాన్ని పంచితే.. అది మార్పునకు వాహకంగా మారుతుంది. మానవ అక్రమ రవాణా, గృహహింస నుంచి తప్పించుకున్న మహిళలకు దుస్తులు కుట్టడంలో శిక్షణ ఇస్తున్నాను' అని తెలిపింది.

**ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు...**

నాకిప్పుడు 28 ఏళ్లు. ఈ ఏడాది గెలవక పోతే.. వచ్చే ఏడాది అందాల పోటీల్లో పాల్గొనే అవకాశం ఉండేది కాదు. అలాగని గెలవకపోతే ఎలా అని ఎప్పుడూ భయపడలేదు. నాకు ప్రస్తుతమే ముఖ్యం. 'ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు?' నా సూత్రమిది! ఇప్పుడు, ఈ రోజు ఏం చేస్తున్నానన్నదే నాకు ప్రధానం. 2020 'మిస్ కీమా' పోటీల్లో మొదటిసారి పాల్గొన్నా. టాప్ 5 వరకూ చేరా. 2021 మిస్ టెక్సాస్ యూఎస్ఎ పోటీల్లో రెండో స్థానంలో నిలిచా. 2022లో కిరీటాన్ని దక్కించుకున్నా. ఓటమిని మాత్రమే పట్టించుకున్నా, అసలు ఈ స్థానానికి వెళ్లగలనా అని సందేహించినా అక్కడే ఆగిపోయే దాన్ని. ప్రత్యేకంగా నిలవాలని ఆలోచిస్తా కాబట్టే. మిస్ యూఎస్ఎ, మిస్ యూనివర్స్‌గా నిలిచిన తొలి ఫిలిప్పినా-అమెరికన్‌ని అయ్యా. అమ్మ అమెరికన్, నాన్నది ఫిలిప్పీన్స్. ఆశావహ ధోరణితో ముందుకెళ్లా కాబట్టే ఈ స్థానంలో నిలిచా. ఇదే కాదు. నేనో వాలీబాల్ క్రీడాకారిణిని. 15 ఏళ్ల వయసులో ఆసక్తి వస్త్రాలపైకి మళ్లింది. అలా ఫ్యాషన్ డిజైనర్‌నయ్యా. నలుగురికీ సాయపడాలంటే సమాజ సేవలోకే వెళ్లనక్కర్లేదు. నచ్చిన పనిని పదిమందికీ ఉపయోగపడేలా తీర్చిదిద్దితే చాలు. కాలుష్యాన్ని పెంచే వాటిల్లో ఫ్యాషన్ రంగమూ ఒకటి. దాన్ని తగ్గించేలా వృథా వాటితో వస్త్రాలను తీర్చిదిద్దుతున్నా. నా గళాన్ని వినిపించడానికి మోడల్‌నయ్యా. గృహహింస, మానవ అక్రమ రవాణా నుంచి తప్పించుకున్న మహిళలకు దుస్తులు కుట్టడంలో శిక్షణనిస్తున్నా. అమ్మాయిలూ. నా సలహా ఒక్కటే! కుదురుతుందా? చేయగలనా? అనేవాళ్లను పక్కన పెట్టండి. మిమ్మల్ని ప్రత్యేకంగా నిలిపే అంశాలపై దృష్టిపెట్టండి. మీరెంత దృఢమైన వ్యక్తులో అది పరిచయం చేస్తుంది. దేనికోసమూ నచ్చినదాన్ని పక్కనపెట్టొద్దు. నచ్చింది చేస్తూనే ఇతరులు కోరుకునే ఫలితాలను ఎలా సాధించవచ్చో ప్రయత్నించండి. ముఖ్యంగా ఈ క్షణంలో బతకండి ప్రతి నిమిషాన్నీ ఆస్వాదించండి. ❑

# పిల్లలతో గడుపుతున్నారా ?



పొద్దున లేచింది మొదలు.. ఎవరి హడావిడిలో వాళ్లుంటాం. ఒకే ఇంట్లో ఉంటున్నా ఒకరితో మరొకరం మాట్లాడుకునే టైమే ఉండదు ఒక్కోసారి. ఈ హడావిడిలో పిల్లలతో గడిపే సమయం కూడా ఉండదు. అయితే ఇలాగే ఉంటే పిల్లలకు, పేరెంట్స్‌కి మధ్య దూరం పెరిగిపోతుందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో ప్రతి రోజూ ఓ నియమం పెట్టుకున్నట్లుగా పిల్లల కోసం సమయం కేటాయించాలని సూచిస్తున్నారు.

- ఉందయం లేవగానే హడావిడిలో పడిపోకుండా పిల్లలు, తల్లిదండ్రులు.. ఒకరికొకరు గుడ్‌మార్నింగ్ చెప్పుకోవడం, ఈ క్రమంలో పెద్దలు పిల్లలకు ఓ ముద్దూ ఓ హగ్గూ ఇవ్వడం, రాత్రిపడుకునే ముందు గుడ్‌నైట్ చెప్పుకోవడం.. వంటి రోజువారీ అలవాట్లుగా మార్చుకోవాలంటున్నారు నిపుణులు.
- ఇంటి పనులు, వంట పనులు, ఇల్లు శుభ్రం చేయడం.. వంటి పనుల్లో మీతోపాటు మీ పిల్లల్నీ భాగం చేయడం వల్ల ఇద్దరూ కలిసి మరింత ఎక్కువ సమయం గడపచ్చు.
- మీరు వ్యాయామం చేసేటప్పుడు, వాకింగ్/జాగింగ్‌కి బయటికి వెళ్లేటప్పుడు మీ పిల్లల్నీ మీతో పాటు కలుపుకోండి. తద్వారా వారి శరీరానికి వ్యాయామం అందుతుంది. ఒకరికొకరు మరింత దగ్గరవ్వచ్చు.
- పేరెంట్స్ పిల్లల మధ్య అనుబంధాన్ని పెంచడంలో ఆటలూ కీలకపాత్ర పోషిస్తాయంటున్నారు నిపుణులు. అందుకే 'పిల్లలతో ఆటలా..?' అనుకోకుండా వీలు చిక్కినప్పుడల్లా వారితో సరదాగా ఆడుకోవడం/వారిని ఆడించడంలో తప్పు లేదు.
- పిల్లలకెందుకు ఈ పనులు అనుకోకుండా గార్డెనింగ్.. మొదలైన వాటిలో పిల్లలనూ భాగం చేయడం వల్ల వారికి మంచి అలవాట్లు అలవడడంతోపాటు ఇద్దరూ కలిసి కాసేపు సమయం గడిపినట్లూ ఉంటుంది. ఇలా ఆలోచిస్తే పేరెంట్స్-పిల్లలు కలిసి చేసే పనులు, అనుబంధాన్ని దగ్గర చేసుకునే మార్గాలు బోలెడుంటాయి. మరి పాటిస్తారు కదూ ! ❑

# మడమలు పగులుతున్నాయా!

**వేప, పసుపుతో...**

**కావాల్సినవి :** వేపాకులు- పిడికెడు, పసుపు- 3 టీ స్పూన్స్

**తయారీ...** ముందుగా పిడికెడు వేపాకుల్ని తీసుకుని మెత్తగా ముద్ద చేసుకోవాలి. అందులో 3 టీస్పూన్స్ పసుపు కలిపి ఆ మిశ్రమాన్ని పాదాలకు పట్టించి అరగంట పాటు ఉంచాలి. తర్వాత గోరువెచ్చని నీటితో పాదాలను శుభ్రం చేసుకుని, పొడిగా అయ్యాక మాయిశ్చరైజర్ రాసుకోవాలి.



**నిమ్మరసం, రోజ్‌వాటర్‌తో...**

**కావాల్సినవి :** నిమ్మరసం-1 టీస్పూన్, ఉప్పు-1 టీస్పూన్, గ్లిజిన్-1 టీస్పూన్, రోజ్‌వాటర్-1 టీస్పూన్.

**తయారీ :** ముందుగా ఒక టబ్లో కొద్దిగా గోరువెచ్చని నీళ్లు తీసుకుని అందులో పైన చెప్పినవన్నీ వేసి బాగా కలపాలి. ఇప్పుడు ఆ నీటిలో పాదాలను 10 నుంచి 15 నిమిషాలు నాననివ్వాలి. తర్వాత స్క్రబ్ చేసి మృతకణాలను తొలగించుకోవాలి. ఇప్పుడు కాస్త గ్లిజరిన్‌లో ఒక్కో టీస్పూన్ చొప్పున నిమ్మరసం. రోజ్‌వాటర్ కలిపి పాదాలకు మాస్క్‌లా వేయాలి. అలా 15 నుంచి 30 నిమిషాలు ఉంచిన తర్వాత గోరువెచ్చని నీటితో



పాదాలను శుభ్రం చేసుకోవాలి. టవల్‌తో శుభ్రంగా తుడుచుకుని పొడిగా అయిన తర్వాత మాయిశ్చరైజర్ రాసుకోవాలి. ఇలా రోజూ చేస్తే పగుళ్లు క్రమంగా తగ్గుముఖం పట్టే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. ❑

# ఫోన్ శుభ్రం చేద్దాం..



**మనకు నిత్యం హస్తాభరణంలా మారిన ఫోన్‌లో చేరే వైరస్‌లు దాని పనితీరును ఎలా ప్రభావితం చేస్తాయో,**

**ఫోన్‌పై పేరుకొనే బ్యాక్టీరియాలు మనకి పలు అనారోగ్యాలనూ.. తెచ్చి పెడతాయంటున్నారు నిపుణులు. పిల్ల చేతికీ అందే ఫోన్‌ను రెండు రోజులకొకసారి శుభ్రపరిచి అనారోగ్యాలను దరిచేరకుండా చేయాలని సూచిస్తున్నారు హ్యాండ్‌బ్యాగుకు ఆకర్షణీయంగా, అలాగే ఫోన్‌ను శుభ్రపరచడంలో ఉపయోగపడే పలు ట్యూల్స్ గురించి తెలుసుకుందాం.**

**కీచెయిన్..** క్లీనింగ్ వైప్స్ ఉండే స్క్రీన్ క్లీనర్ కీచెయిన్‌ను హ్యాండ్‌బ్యాగుకు లేదా ఫోన్‌కు తగిలించుకొనే సౌకర్యం ఉంటుంది. వీలైనప్పుడల్లా ఈ వైప్స్‌తో ఫోన్‌ను శుభ్రపరుకోవచ్చు. ఈ కీచెయిన్ బ్యాగుకు అదనపు అలంకరణగానూ మారుతుంది.

. స్క్రీన్ క్లీనర్ కిట్ ఐగ్లాస్ వాష్ కీచెయిన్ హ్యాండుబ్యాగు లేదా వాహనతాళానికి తేలికగా అటాచ్ చేసుకోవచ్చు. ఇందులో మృదువుగా పఫ్‌లా ఉండే టూల్‌తో సమయం ఉన్నప్పుడు ఫోన్‌పై మురికిని తొలగించుకోవచ్చు. అలాగే మొబైల్ స్టాండు స్క్రీన్ క్లీనర్ కలిసి ఉండే ప్రత్యేక కీచెయిన్ హ్యాండు బ్యాగుకు తగిలించు కోవచ్చు. దీంతో ఎప్పటి కప్పుడు ఫోన్‌ను శుభ్రం చేసుకోవచ్చు.

**క్లీనింగ్ కిట్..** చిప్, ఛార్జింగ్ వైర్‌ను ఇన్సెర్ట్ చేసే ప్రాంతాలను శుభ్ర పరచడానికి ఇయిర్‌బడ్స్‌లాంటి మినీ ఫోం టిప్డ్ క్లీనింగ్ స్వాబ్స్, స్టిక్స్ ఈ క్లీనింగ్ కిట్‌లో ఉంటాయి. వీటితోపాటు ఫోన్ స్క్రీన్‌ను శుభ్రపరచ డానికి డస్ట్ క్లీనింగ్ క్లాత్ కూడా ఉంటుంది. వారానికి రెండు లేదా మూడుసార్లు ఈ కిట్‌ను వినియోగించి బ్యాక్టీరియాను దూరం చేయడం మంచిది.

**క్వీ బటన్..** మైక్రోఫైబర్ సెల్‌ఫోన్ స్క్రీన్ క్లీనర్‌లో ఉండే మృదువైన గ్వీబటన్‌తో ఫోన్‌ను సునాయసంగా శుభ్రం చేయొచ్చు. కంటికి కనిపించని మురికిని ఇది పూర్తిగా పీల్చడమే కాకుండా ఫోన్‌ను మెరిసేలా మారుస్తుంది.

అలాగే ఐ రోలర్‌తో ఫోన్ స్క్రీన్‌పై మృదువుగా రోల్‌చేస్తే చాలు. ఇందులోని ద్రావణం ఫోన్‌పై మురికిని క్షణాల్లో మటుమాయం చేస్తుంది. దీంతో ఫోన్‌పై పేరుకున్న బాక్టీరియా తొలగి పోతుంది. ❑

# చెలి చిట్కా

పాలలో మీగడ ఎక్కువగా రావాలంటే కాయడానికి ముందు పాలగిన్నెను చల్లటి నీటిలో ఉంచండి.



# జ్ఞానజ్యోతుల సత్సంగం

ఆధ్యాత్మికం

జనన మరణాలనే సంసార చక్రం నుంచి జీవిని దూరంచేసి మోక్షాన్ని ప్రసాదించే మార్గాల్లో సత్సంగం ఒకటి. సాధూనాం దర్శనం పుణ్యం స్పర్శనం పాపనాశనం, సంభాషణం కోటి తీర్థం వందనం మోక్షసాధనం అంటోంది శాస్త్రం. అందుకు నిదర్శనమీ పురాణ కథ. ఒకసారి నారద మహర్షి సత్సంగం దొప్పతనమేంటని విష్ణుమూర్తి అడిగాడు. అది తెలియాలంటే దండకారణ్యం వెళ్లి అప్పుడే గుడ్డు నుంచి రాబోతున్న పక్షినడుగు' అన్నాడు. నారదుణ్ణి వెళ్లి దాన్ని అడిగేలోపు అది తేరిపార చూసి గిలగిల కొట్టుకుని చనిపోయింది. జరిగింది చెప్పగా'ఆశ్రమంలో ఆవు ఈనబోతోంది. ఆ లేగదూరనడుగు' అన్నాడు విష్ణుమూర్తి. దేవర్షి అడగబోతే అది కూడా ప్రాణం విడిచింది. ఈసారి 'మహారాజుకు కొడుకు పుట్ట బోతున్నాడు. ఆ బాలుణ్ణి అడుగు అన్నాడు. అయ్యో రాకుమారుడు కూడా చనిపోతాడేమోనని షభయం కలిగినా వెళ్లి అడిగాడు. 'మహర్షీ! ఈ ప్రశ్న రెండుసార్లడగావు. పక్ష పిల్ల, దూడ రూపాల్లో ప్రాణాలు వదిలాను. మీ సంభాషణ వల్ల నాకు మరో జన్మలేదని అర్థమైంది. సతసంగమేంటే సత్యం, శాశ్వతం, పరిపూర్ణం. ది అంతటా వెలుగులు నింపుతుంది' అంటూ నారద మహర్షికి నమస్కరించాడు. ❑



# కురులకు కోవాష్ ..

**అందమైన, ఆరోగ్యకరమైన కురుల కోసం ఎన్నెన్నో చేస్తాం! నూనె, షాంపూ, కండిషనర్.. కుదిరినప్పుడ గల్లా హెయిర్ ప్యాక్‌లు. ఇన్ని చేసినా.. చాలామందికి అసంతృప్తే! మాటిమాటికీ షాంపూ చేస్తోంటే కురులేమో నిర్జీవంగా తయారవుతాయి. దీనికి పరిష్కా రమే.. 'కో వాష్'. తారలు మెచ్చుతోన్న ఈ విధానమేంటి?**

- షాంపూ చేశాక కండిషనర్ రాయడం తెలుసు. కో వాషింగ్‌లో షాంపూ ఊసే ఉండదు. జుట్టు చిక్కుల్లేకుండా చేసి, నీటితో తడిపి, కుదుళ్ల నుంచి వెంట్రుక కొనల వరకు కండిషనర్ పట్టించాలి. అయిదు నిమిషాలు తలంతా మర్దనా చేసి, గోరు వెచ్చని లేదా చల్లటి నీటితో కడిగేయాలంతే! షాంపూ చేసినపుడు దానిలోని రసాయనాలు తల మీది నూనెగ్రంథులపై ప్రభావం చూపడమే కాదు వెంట్రుకలు పొడి బారేలానూ చేస్తాయి. కండిషనర్ తలను శుభ్రం చేయడమే కాదు సీబమ్‌ను కోల్పోకుండా చూస్తుంది. దీంతో జుట్టు పట్టుకుచ్చులా, మెరుస్తూ కనిపిస్తుంది.
- తేలికైన ప్రక్రియే కదూ! అయితే మీ కండిషనర్‌లో ఆల్కహాల్, సిలికాన్స్, సల్ఫేట్స్, పెట్రోలియం, మినరల్స్ లేకుండా చూసుకుంటేనే ప్రయోజనకరం. అలాగే కోవాషింగ్‌కి హెవీ ఆయిల్స్ లేనివి ఎంచుకోవాలి. దీన్ని అన్నిరకాల కురుల వాళ్లూ ప్రయత్నిస్తున్నా.. కర్లీ, సెన్సిటివ్ జుట్టుకి ఎక్కువ అనుకూలం. త్వరగా జిడ్డుగా మారే వెంట్రుకలైతే దీన్ని ప్రయత్నించొద్దు.
- అయితే షాంపూ అవసరం ఒక లేదన్న మాట.. అనుకుంటున్నారా? మీరు పొరబడ్డట్టే! కండిషనర్ షాంపూకి పూర్తిగా ప్రత్యా మ్నాయం కాదు. దాని వాడకాన్ని తగ్గంచడమే. రోజూ ముఖాన్ని శుభ్రం చేస్తున్నా.. స్క్రబ్ రూపంలో లోతైన శుభ్రం చేస్తుంటాం కదా! అలా షాంపూ లోతైన శుభ్రతకు తప్పనిసరి. ప్రతి రెండుసార్ల కోవాష్‌కు ఓ సారి తప్పక షాంపూ చేసుకుంటే సరిపోతుంది. ❑

# చాక్లెట్ సమోసా !

**కావాల్సినవి:**

బయటి పిండి కోసం.. మైదా-కిలో, నెయ్యి-35 గ్రా, యాలకులు-ఐదు

**ఫిల్లింగ్ కోసం..** చాక్లెట్-500గ్రా, బాదం జీడిపప్పు-250 గ్రా. చొప్పున, పిస్తా-100గ్రా, పంచదార కెజి, నూనె -వేయించ డానికి సరిపడా.



**తయారీ :** మైదాలో నెయ్యి, యాలకుల పొడి వేసి నెయ్యి పిండికి పట్టేలా బాగా కలపాలి. నెమ్మదిగా కొన్ని కొన్ని నీళ్లు పోస్తూ పిండిని తడపాలి. ఆ తర్వాత ఇరవై నిమిషాలు నానబెట్టాలి. సమోసా లోపల పెట్టడానికి చాక్లెట్‌ని డబుల్ బాయలర్. అంటే చాక్లెట్‌ని గిన్నెలో ఉంచి దాన్ని మరుగుతున్న నీళ్లున్న మరో గిన్నెలో ఉంచి, చాక్లెట్‌ని కరిగించుకోవాలి. దీనికి పంచదార జత చేయాలి తీపి ఎక్కువగా ఉండే చాక్లెట్ వాడితే చక్కెర తక్కువగా వాడుకోవాలి. కరిగిన చాక్లెట్‌లో సన్నగా తరిగిన బాదం, జీడిపప్పు, పిస్తా కలపాలి.

తడిపిన పిండిని చిన్న ఉండల్లా చేసుకుని గుండ్రంగా ఒత్తుకోవాలి. ఇలా చేసిన గుండ్రటి చపాతీని రెండుగా కోసుకోవాలి. ప్రతి సగం ముక్కను కోన్ ఆకారంలో మడుచుకోవాలి. రెండు అంచులను నీళ్లతో అతికించుకుని కోన్ తయారుచేసుకోవాలి. ఈ కోన్‌లో చాక్లెట్ మిశ్రమాన్ని వేసి అంచులను నీళ్లతో అతికించుకోవాలి. యాలకులను పొడ ఇచేయకుండా విత్తనాలను సమోసా పిండిలో కూడా కలపొచ్చు. సమోసాకీ ప్రత్యేకమైన రుచి వస్తుంది. వీటిని నూనెలో గోల్డెడన్ బ్రౌన్ రంగు వచ్చేవరకు ఫ్రై చేసుకోవాలి. ముందు మంటను మధ్యస్థంగా పెట్టి తర్వాత పెద్ద మంట మీద వేయించుకుంటే సమోసా క్రిస్పీగా వస్తుంది. చివరగా టిష్యూపేపర్‌పై ఫ్రై చేసిన సమోసాలను వేసి సర్వ్ చేసుకుంటే సరి. ❑



# కోలుకుంటున్నా.. మిమ్మల్ని అందరినీ త్వరలోనే కలుస్తా

## చికిత్సపొందుతున్న రిషబ్‌పంత్ ట్వీట్ వైరల్



**ముంబయి:** రోడ్డుప్రమాదంలో గాయపడిన రిషబ్‌పంత్ ముంబయిలోని కోకిలాబెన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. ఈ ప్రమాదం తర్వాత తొలిసారి రిషబ్‌పంత్ సోషల్‌మీడియా వేదికగా స్పందించాడు. తన సర్జరీ విజయవంతమైం దన్న పంత్ తాను కోలుకుంటున్నానని తెలి పాడు. తనముందున్న సవాళ్లను ఎదుర్కొ నడానికి సిద్ధంగా ఉన్నానన్నాడు. బిసిసిఐకి, బిసిసిఐ కార్యదర్శి జైషాకు ప్రభుత్వ యంత్రాంగానికి ధన్యవాదాలుతెలిపాడు. నా అభిమానులు,సహచరులు, డాక్టర్లు, ఫిజియోలకు ధన్యవాదాలు. నాకు మానసికంగా అండగా నిలిచి ఎంతోప్రోత్సహించారని, మీ అందరినీ మైదానంలోచూసే క్షణంకోసం ఎదురుచూస్తున్నానంటూ పంత్ ట్వీట్‌చేశాడు. ప్రమాదంనుంచి కోలుకుంటున్నానంటూ పంత్‌చేసిన ట్వీట్లు కాసేపట్లోనే వైరల్ అయ్యాయి.పంత్ వేగంగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ నెటిజన్లు కామెంట్లుపెడుతున్నారు. కాగా పంత్‌కు అయ్యే వైద్యఖర్చులు తామేభరిస్తామని, అన్నివిధాలా అండగా ఉంటామని బిసిసిఐప్రకటించింది. ప్రమాదం కారణంగా పంత్ ఈ ఏడాదిలో ఎక్కువకాలం క్రికెట్‌కు దూరం కానున్నట్లు తెలుస్తోంది. ఐపిఎల్‌తోపాటు వన్డేవరల్డ్‌కప్‌లోనూ పంత్ ఆడే అవకాశాలు లేవు. సెంట్రల్‌కాంట్రాక్టులో ఉన్న పంత్‌కు వార్షికవేతనంగా ఐదుకోట్లు, ఐపిఎల్ వేతనం 16 కోట్లు చెల్లిస్తామని బిసిసిఐప్రకటించింది.




# తొలివన్డేకు టీమిండియా రెడీ

**న్యూఢిల్లీ:** శ్రీలంకతో వన్డేసిరీస్‌ను వైట్‌వాష్‌చేసిన రెండురోజులకే మరో టఫ్‌ఫైట్‌కు భారత్ సిద్ధం అవుతోంది. ఈ ఏడాది వన్డే ప్రపంచకప్ ఉండటంతో టీమిండియా వరుసపెట్టి సిరీస్‌లను ఆడనుంది. ఈ క్రమంలో న్యూజిలాండ్‌తోమూడు మ్యాచ్‌ల సిరీస్‌కు సిద్ధం అయింది. ఇందులోభాగంగా హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో బుధవారం తొలి వన్డేజరగనుంది. మ్యాచ్‌మధ్యాహ్నం 1.30 గంటలకు ఆరంభం కానుంది. తొలిమ్యాచ్‌లో నెగ్గి సిరీస్‌లో ఆధిక్యంలోకి వెళ్లాలని ఇరుజట్లు కూడా పట్టుదలగా ఉన్నాయి. నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తున్నాయి. శ్రీలంకసిరీస్‌ను ఆడిన జట్టులో భారీ మార్పులుజేసింది. కెఎల్‌రాహుల్ ఈసిరీస్‌కు పెళ్లికారణంగా దూరం అయ్యాడు. కుటుంబపరమైన కారణాలతో యంగ్ ఆల్‌రౌండర్ అక్షర్‌పటేల్‌కూడా ఆడటం లేదు. వివరణిమిషంలో వెన్నుగాయంతో శ్రేయస్ అయ్యర్‌కూడా తప్పుకున్నాడు. అయ్యర్‌స్థానంలో రజత్‌పటీదార్ టీమిండియాలోచోటు దక్కించుకున్నాడు. రిషబ్‌పంత్ కారుప్రమాదంకారణంగా ఈ ఏడాదిక్రికెట్‌కు దూరం అయ్యాడు సంజూశాంసన్ ఈసిరీస్‌కు ఎంపికకాలేదు. దాంతో ఇషాన్‌కిషన్‌కు బ్యాటకప్ వికెట్‌కీపర్‌గా తెలుగు కుర్రాడు శ్రీకర్‌భరత్‌ను ఎంపికచేసారు. అయితే వన్డేసిరీస్‌లో ఈసారి ఛాన్స్ అనుమానమే. ఇక మ్యాచ్‌లో భారత్‌ముగ్గురుపేసర్లు ఇద్దరు ఆల్‌రౌండర్లు, ఒక స్పిన్నర్ ఐదుగురు బ్యాటర్లతోకలిసి ఫార్ములాను అనుసరిస్తోంది. శ్రీలంకతోమూడో వన్డేకు దూరం అయిన ఉమ్రాన్ మాలిక్ తిరిగిజట్టులోకి రావచ్చు. అక్షర్‌స్థానంలో వాషింగ్టన్‌సుందర్‌బరిలోకి దిగుతాడు. రాహుల్ లేనికారణంగా వికెట్‌కీపర్‌గా ఇషాన్‌కిషన్ ఖరారుఖాయం. బంగ్లాదేశ్‌తో జరిగిన మూడో వన్డేలో డబుల్‌సెంచరీచేసిన తర్వాత ఇషాన్ కిషన్ ఆడుతున్న తొలిమ్యాచ్ ఇదే. విరాట్‌కోహ్లీసూపర్‌ఫామ్‌లో ఉండటం, శుభ్‌మన్‌గిల్ టచ్‌లో ఉండటంతో ఈసిరీస్‌లో భారత్‌ఫేవరేట్‌గా బరిలోకి దిగనుంది. ఇక కేన్‌విలియమ్సన్ లేకుండానే న్యూజిలాండ్ ఈసిరీస్ ఆడేందుకు భారత్‌వచ్చింది. టామ్ లాథమ్ కెప్టెన్సీగా వ్యవహరిస్తున్నాడు. వన్డేసిరీస్‌కు తొలిమ్యాచ్‌కు రోహిత్‌శర్మ, గిల్, కోహ్లీ, సూర్యకుమార్‌యాదవ్; ఇషాన్‌కిషన్, హార్ధిక్‌పాండ్యా, వాషింగ్టన్‌సుందర్, కుల్దీప్‌యాదవ్, షమీ, సిరాజ్, ఉమ్రాన్‌మాలిక్‌లుంటారని అంచనా.

# జూ.ఎన్టీఆర్‌తో క్రికెటర్ల ములాఖత్



**హైదరాబాద్:** న్యూజిలాండ్‌తో బుధవారంనుంచి వన్డేసిరీస్‌కు తలపడనున్న టీమిండియా జట్టు ఒకరోజుముందే హైదరాబాద్‌చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయానికి రోహిత్‌శర్మ ముందుగాంగా తర్వాత హార్దిక్‌పాండ్య, సూర్యకుమార్‌యాదవ్, కుల్దీప్ యాదవ్, విరాట్‌కోహ్లీ వస్తున్న వీడియోను నెట్టింట వైరల్‌చేసారు. భారత క్రికెటర్లు పార్క్ హయత్‌హోటల్‌లోబసచేసారు. కాగా సూర్యకుమార్‌యాదవ్ చాహల్, గిల్ తదితరులు జూనియర్ ఎన్టీఆర్‌తో కలిసి దిగినఫోటోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. సూర్య ఆతిథ్యాకి కలిసి ఎన్టీఆర్‌తోప్రత్యేకంగాఫోటోదిగారు. ఈఫోటోను సూర్య ఇన్‌స్టాలోపోస్ట్‌చేసారు. నిన్ను కలవడం సంతోషంగా ఉందిబ్రదర్, త్రిపుల్ ఆర్ మూవీ గోల్డెన్‌గ్లోబ్ అవార్డు గెలుచుకున్నందుకు మరోసారి అభినందనలు అని సూర్య తన ఇన్‌స్టాలోపోస్ట్‌చేసాడు. ఇక వన్డేల్లో అగ్రస్థానంలో ఉన్న న్యూజిలాండ్‌నుంచి భారత్‌కు తీవ్ర ప్రతిఘటన ఉండవచ్చు. పాకిస్తాన్ గడ్డపై వన్డేసిరీస్‌గెలిచిన ఉత్సాహంలో ఆజట్టు భారత్‌లో అడుగుపెట్టింది. టి20 ప్రపంచకప్ అయ్యాకభారత జట్టు అటునుంచి అటే కివీస్‌పర్యటనకు వెళ్లింది. ఆపర్యటనకు వర్షం ఆటంకం కలిగించింది. టి20ల్లో టీమిండియా 1:0తేడాతో గెలిస్తే వన్డేసిరీస్‌ను కివీస్‌గెలిచింది. ఇపుడు హైదరాబాద్ వన్డేలో గెలవడంద్వారా పట్టుసాధించేందుకు భారత్ భావిస్తోంది.ఇరుజట్లమధ్య రెండో వన్డే రాయ్‌పూర్‌లోను, మూడో మ్యాచ్ ఇండోర్‌లోను జరగనున్నాయి. తర్వాత మూడు టి20ల సిరీస్ ఉంటుంది. ఉప్పల్‌స్టేడియంలో ఇప్పటికే ప్రాక్టీస్‌లో టీమిండియా తలమునకలవుతోంది. కివీస్‌జట్టుకు టామ్ లాథమ్ నాయకత్వం వహిస్తున్నాడు.

# ఐసిసి టెస్ట్‌ర్యాంకింగ్స్‌లో వెబ్‌సైట్ తప్పులు!

**ముంబయి:** ఐసిసి టెస్టుర్యాంకింగ్స్‌లో టీమిండియా అగ్రస్థానానికి చేరింది. వారం పదిరోజులవరకూ ఆస్ట్రేలియానే మొదటిస్థానంలో ఉండేది. ఈ గ్యాప్‌లోటెస్ట్‌క్రికెట్ ఆడకుండానే ఆసీస్‌ను భారత్ ఎలా వెనక్కినెట్టిందనేది ఆశ్చర్యంగా ఉంది. ఐసిసి వెబ్‌సైట్‌లో తప్పులవల్ల ఇలాజరిగింది. వాస్తవా నికి 126 పాయింట్లతో ఆసీస్ అగ్రస్థానంలో ఉంది. కానీ ఐసిసి వెబ్‌సైట్ లోమాత్రం భారత్ 115 పాయింట్లతో నంబర్‌వన్‌గా ఉందని ఆస్ట్రేలియా 111 పాయింట్లతోరెండోస్థానంలో ఉన్నట్లు వెల్లడించింది. కొద్దిసేపటికే తప్పును గుర్తించిన ఐసిసి సరిచేసింది. కానీ అప్పటికే స్క్రీన్‌షాట్లు తీసిన క్రికెటర్లు అంతర్జాతీయ మండలితప్పులగురించి మీడియాలో పోస్టులుపెట్టేసారు. సొంతగడ్డపై ఆసీస్‌తో నాలుగుటెస్టుల సిరీస్ ఆడుతున్న భారత్ ఆసీస్‌ను ఓడిస్తే నంబర్‌వన్‌స్థానానికి చేరే ఛాన్స్ ఉంది. ఐసిసి మరో తప్పుఏమిటంటే టెస్టుర్యాంకింగ్స్‌లో పాకిస్థాన్ 88 పాయింట్లు ఆరోస్థా నంలో ఉంటే వెస్టిండీస్ 79 పాయింట్లతో 8వ స్థానంలో ఉన్నాయి. కానీ ఐసిసి వెబ్‌సైట్‌లో తప్పుదొర్లినసమయంలో పాకిస్థాన్‌కంటే వెస్టిండీస్‌ముం దున్నట్లు కనిపించింది.ఈనెల 8న టెస్టుటీమ్‌ర్యాంకింగ్స్‌లో ఆసీస్ 126 పాయింట్లతో నంబర్‌వన్‌గా ఉంటే భారత్ 115 పాయింట్లతో రెండోప్లేస్‌లో ఉంది. తర్వాత ఆసీస్‌టెస్టుమ్యాచ్‌లు ఆడలేదు. కానీ భారత్ 115 పాయిం ట్లతో అగ్రస్థానంలో ఉంటేఆసీస్111 పాయింట్లతోరెండోస్థానానికి పడిపోయిం ది. ఆసీస్ ఆడకుండానే 15 పాయింట్లను ఎలా కోల్పోయిందంటూ ప్రశ్నలు వేసారు. ఈతప్పులు పక్కనపెటిటే మూడు ఫార్మాట్లలోనూ నంబర్‌వన్‌గా నిలిచే ఛాన్స్ భారత్‌కు ఉంది. టి20ల్లో ఇప్పటికే నంబర్‌వన్‌గా ఉన్న టీమిండియా కివీస్‌తో వన్డేసిరీస్‌ను క్లీన్‌స్వీప్‌చేస్తే వన్డేల్లో అగ్రస్థానానికి చేరుకుంటుంది. ఆస్ట్రేలియాతో జరిగే టెస్టుసిరీస్‌లో విజయం సాధిస్తే లాంగ్‌ఫార్మాట్‌లోనూ టీమిండియా నంబర్‌వన్‌గా నిలుస్తుంది.

# నేడు ఉప్పల్‌స్టేడియంలో కివీస్‌తో తొలిమ్యాచ్



**ముంబయి:** శ్రీలంకపై వన్డే, టి20 సిరీస్‌ను గెలిచిన జోష్‌మీదున్న టీమిండియా ఇపుడు న్యూజిలాండ్‌తో పోటీకి సై అంటోంది. పాకిస్థాన్‌పై మూడు వన్డేల సిరీస్‌ను 2:1తేడాతో చేజిక్కించుకుని జోష్‌మీదున్న కివీస్‌జట్టుకూడా ఇపుడు భారత్‌పై ఫోకస్‌పెట్టింది.

బుధవారం నుంచి మూడు వన్డేలసిరీస్ 27నుంచి మూడు టి20ల సిరీస్‌ప్రారంభం కానుంది. వన్డేసిరీస్‌కు రెగ్యులర్‌కెప్టెన్ రోహిత్‌శర్మ సారథ్యం వహిస్తుండగా టి20 సిరీస్‌కు హార్ధిక్ పాండ్య నాయకత్వ బాధ్యతలుచేపడుతున్నాడు. మరి ఏమ్యాచ్, ఎప్పుడు ఎక్కడ జరగనుం ది. ఎలా వీక్షించాలి. ఇరుజట్లమధ్య గత రికార్డులు ఎలా ఉన్నాయో ఓసారి పరిశీలించాలి. వన్డేసిరీస్ ఉప్పల్‌స్టేడియంలోను, రెండో వన్డే రాయ్‌పూర్‌లో ఈనెల 21వ తేదీ, మూడో వన్డే ఇండోర్‌లో ఈనెల 24వ తేదీ జరుగుతుంది. మూడు మ్యాచ్‌లు మధ్యాహ్నం 1.30 గంటలకు ప్రారంభం అవుతాయి. ఇక టి20 సిరీస్‌షెడ్యూలు తొలి టి20 ఈనెల 27వ తేదీ జార్ఖండ్‌లోని రాంచిలో రాత్రి ఏడుగంటలకు ప్రారంభం అవుతుంది. రెండో టి20 29వ తేదీ లక్నోలోను, మూడో టి20 ఫిబ్రవరి ఒకటవ తేదీ అహ్మదాబాద్‌లో రాత్రి ఏడుగ ంటలకు జరుగుతుంది. వన్డేల్లో న్యూజిలాండ్‌పై భారత్‌కు మంచి రికార్డే ఉంది. ఇప్పటివరకూ ఇరుజట్లమధ్య 113 మ్యాచ్‌లు జరిగితే 55 మ్యాచ్‌ల్లో భారత్‌గెలిచింది. 50 మ్యాచ్‌ల్లో కివీస్ నెగ్గింది. ఒకమ్యాచ్‌టైకాగా, ఏడు మ్యాచ్‌ల్లో ఫలితాలురాలేదు. టి20ల్లోను భారత్ ఆధిపత్యంతో ఉంది. 22 మ్యాచ్‌లు జరిగితే భారత్ 12, న్యూజిలాండ్ తొమ్మిది మ్యాచ్‌ల్లో నెగ్గాయి. ఒక మ్యాచ్ టైగా ముగిసింది.

# బలమైన టీమ్‌తో ఉన్నాం..

## శక్తినంతా ఉపయోగిస్తాం: రోహిత్‌శర్మ



**హైదరాబాద్:** టీమిండియా న్యూజిలాండ్ జట్లమధ్య బుధవాం ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియం వేదికగా తొలిమ్యాచ్‌జరుగనున్నసంగతి తెలిసిందే. మ్యాచ్‌కుముందునిర్వహించిన మీడియా సమావేశంలో టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ గేమ్‌ప్లాన్ వ్యూహాలు తెలిపాడు. బలమైన టీమ్‌తో ఆడుతున్నామని, మాశక్తిసామర్థ్యాలుపరీక్షించుకోడానికి ఇదేమాకు మంచి అవకాశం అని గత సీరీస్ ఆడని ఇషాన్‌కిషన్‌కు ఈసారిమిడిల్ ఆర్డర్‌లో అవకాశం ఇస్తాం. వన్డే వరల్డ్‌కప్‌వరకూ బలమైన జట్టును తయారుచేయడమే లక్ష్యంగా ఉందని, ఇక మహ్మద్‌సిరాజ్‌కు ఉప్పల్‌స్టేడియం హోంగ్రౌండ్ తొలిసారి హోమ్‌గ్రౌండ్‌లో వన్డే మాచ్ ఆడుతున్న సిరాజ్‌కు ఆల్‌దిబెస్ట్ అని చెప్పాడు. గడచిన రెండేళ్లుగా సూప ర్‌గ్రాఫ్‌తో ఉన్న సిరాజ్ అంతకంతకూ గ్రాఫ్ పెంచుకుంటూనే ఉన్నాడు. కొత్తబం తితో వికెట్లుతీస్తూ టీమిండియాకు బూస్టప్ ఇచ్చాడు. వరల్డ్‌కప్ దగ్గరపడుతుం డటంతో ఆతనిపై వర్క్‌లోడ్‌కాస్త ఎక్కువగా ఉంది. బుమ్రా గైర్హాజరీతో సిరాజ్ జట్టులో ప్రధాన బౌలర్‌గా ఉన్నాడు. కచ్చితంగా రానున్న వన్డేవరల్డ్‌కప్‌లో అతడు కీలకం అవుతాడు. బుధవారం వన్డేలో జట్టు ఎలా ఆడాలనే అంశంపై ఫోకస్‌పెట్టా మని, ప్రత్యర్థి జట్టు ఎంత బలంగా ఉందన్న అంశం ఆలోచించడంలేదని, మాశక్తియుక్తులపైనే మ్యాచ్ విజయం ఆధారపడి ఉటుందని అన్నాడు.

# ఆసియా దేశాల్లో భారీగా వేతనాలు..

**న్యూఢిల్లీ, జనవరి 17:** ఒక పక్క పెరుగుతున్న ద్రవ్యోల్బణం చాలా ప్రమాదకర స్థాయిలకు చేరుకుంది. దీంతో అమెరికా, యూరప్ వంటి దేశాలు కూడా అతలాకుతలం అవుతు న్నాయి. అయితే ఈ సమయంలో ఉద్యోగులకు జీతాల పెంపు అనే వార్త వినడానికి ఎంతో ఆనందాన్ని కలిగిస్తోంది. ఆసియా ప్రాంతంలోని దేశాల్లో జీతాల పెరుగుదల ఎలా ఉంటుందనేది అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ప్రస్తుత మాంద్యం సమయం లో ప్రపంచంలోని కేవలం 37 శాతం దేశాల్లో మాత్రమే ఉద్యోగులకు జీతాల పెరుగుదల ఉంటుందని ఒక సర్వేలో వెల్లడైంది. కానీ చాలా దేశాల్లో ఉన్న జీతాలను తగ్గించడం వంటి చర్యలకు కంపెనీలు ప్లాన్ చేస్తున్నాయి. దీనికి అంతర్జాతీయంగా ఉన్న అనేక పరిస్థి తులు ప్రధానంగా నిలుస్తున్నాయి. వర్క్‌ఫోర్స్ కన్సల్టెన్సీ ఇసిఎ ఇంటర్నేషనల్ ప్రకారం అత్యంత నష్టపోయిన ప్రాంతం యూరప్‌లో ఉండే అవకాశం ఉందని వెల్లడైంది. ఈ ప్రాంతాల్లో నామమాత్రపు వేతన పెంపులు ఉంటాయని తెలుస్తోంది. యూకేలోని ప్రజలు ఈ యేడాది అత్యంత ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటారని తెలుస్తోంది. 2వేల సంవత్సరం తర్వాత ఇది అత్యంత స్వల్పమని తెలుస్తోంది. సగటు నామమాత్రపు వేతన పెంపు 3.5శాతంగా ఉంటుందని పేర్కొంది. రియల్ టైం జీతాల పెరుగుదలను గమనించినట్లయితే ఆసియా ప్రాంతాల్లో టాప్-10 దేశాల్లో ఎనిమిదింటిలో మాత్రమే వేతనాల పెంపు ఉంటుందని వెల్లడైంది. భారతదేశంలో 4.6శాతం, వియత్నాంలో 4శాతం, చైనాలో 3.8శాతం మేర జీతాలు పెరుగుదతాయని నివేదిక చెబుతోంది. దీని తర్వాత బ్రెజిల్‌లో 3.4శాతం, సౌదీ అరేబియా లో 2.3 శాతం మేర పెరుగుతాయని తాజా సర్వేలో వెల్లడైంది. ఇక జీతాలు పెరిగే ఇతర దేశాల జాబితాను గమనించినట్ల యితే మలేసియా 2.2 శాతం, కంబోడియా 2.2 శాతం, థాయిలాండ్ 2.2 శాతం, ఒమన్2శాతం,రష్యా 1.9శాతం జీతాలను పెంచే టాప్ దేశాల జాబితాలో నిలిచాయి. ఇక దిగువన ఉన్న దేశాల జాబితాను గమ నిస్తే పాకిస్థాన్, ఘనా, టర్కీ, శ్రీలకం, అర్జెంటీనా వంటి దేశాలు దిగువన ఉన్నాయి. మొత్తానికి 2023లో జీతాలు అత్యధికంగా పెరిగే దేశాల జాబితాలో ఇండియా మొదటి స్థానంలో నిలి చింది.





# రియాల్టీలో హైదరాబాద్ రికార్డ్: అనరాక్

**హైదరాబాద్, జనవరి 17:** దేశంలోని రియాల్టీ రంగం లో హైదరాబాద్ ప్రస్తుతం సంచ నంగా మారిం ది. దేశంలో ఢిల్లీ, ముంబై, గురుగావ్ వంటి నగరాలకు ఏ మాత్రం తీసి పోకుండా ముం దుకు సాగు తోంది. ఈ క్రమంలో గతం లో ఎన్నడూ చూడని రికార్డు లను మూట కట్టుకుంటోంది. 2022 సంవ త్సరంలో హైద రాబాద్‌తో పాటు ఏడు నగరాల్లో రికార్డుస్థాయిలో హౌసింగ్ అమ్మకాలు, కొత్త లాంచ్‌లు జరిగా యని తాజా నివేదికలు చెబుతున్నాయి. గడచిన ఐదేళ్లుగా నిర్మాణాలను సకాలంలో పూర్తిచేసే విషయంలోనూ హైదరాబాద్ అగ్ర స్థానంలో ఉన్నట్లు అనరాక్ తన తాజా నివేదికలో వెల్లడించింది. 2022లో ఏకంగా 4.02 లక్షల గృహాలు ఈ మహానగరంలో అమ్ముడయ్యాయి. దీనికి ముందు 2021లో పూర్తయిన 2.79 లక్షల ఇళ్లతో పోలి స్తే ఇది దాదాపుగా 44శాతం ఎక్కువని తేలింది. 2022లో పూర్తయిన ఇళ్లలో అత్యధికంగా ముంబైలో సుమారు 1.26 లక్షలయూనిట్ల నిర్మాణంపూర్తైంది. ఇది 2021లోని 70,500 యూనిట్ల కంటే దాదాపు 80శాతం ఎక్కువని అనరాక్ వెల్లడిం చింది. ఇక ఎన్‌సిఆర్‌లో 2022లో దాదాపు 86,300 యూనిట్లు పూర్తయ్యాయి. 2021లో కూడా దాదాపు అదేస్థాయిలో ఉంది. బెంగళూరు, హైదరాబాద్, చెన్నై నగరాల్లో మొత్తంగా 2022లో 81,580 యూనిట్లు పూర్తయ్యాయి. 2021లో 63,870 యూనిట్లు పూర్తయ్యాయి. పుణెలో 2022లో 84,200 యూనిట్లు పూర్తవగా, 2021లో 46,080 యూనిట్ల నిర్మాణం జరిగింది. ఇక 2022లో కోల్‌కతాలో 23,16,020 యూనిట్లు పూర్తయ్యాయి. 2022లో భారత రియాల్టీ రంగంలో భారీ గానే క్రయవిక్రయాలు జరిగాయి. ఇదే స్థాయిలో డెవలపర్లు కూడా కొత్త ప్రాజెక్టులను పూర్తి చేయడంపై దృష్టిపెట్టాయి.





# వెకేషన్ పాలసీని సడలించిన మైక్రోసాఫ్ట్

**వాషింగ్టన్, జనవరి 17:** మారు తున్న జీవన ప్రమాణాలకు అనుగు ణంగా తమ వెకేషన్ పాలసీని మరింత సరళీ కరించినట్లు మైక్రోసాఫ్ట్ చీఫ్ పీపుల్ ఆఫీసర్ కాత్లీన్ హొగన్ తెలిపారు. అమెరికాకు చెందిన తమ ఉద్యోగు లకు అపరిమిత సెలవుల పాలసీ అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఇప్ప టికే కంపెనీ తన ఉద్యోగులకు ఇ-మెయిల్ ద్వారా విషయం తెలియచేసింది. ఎలా, ఎప్పుడు, ఎక్కడ ఉద్యోగం చేయాలి అనే విషయం మన విచక్షణ కు సంబంధించిన విషయం. అందుకను గుణంగా మా వెకేషన్ పాలసీని ఆధునీ కరించినట్లు చెప్పారు. కొత్త ఉద్యోగులు కూడా వెకేషన్ కోసం వేచి ఉండాల్సిన అవసరం లేదు. 10 కార్పొరేట్ సెలవులు, అనారోగ్యం, మానసిక ఆరోగ్య సమస్యలు, ఇతర అవసరాల కోసం అపరిమిత సెలవులను అందించడానికి నిర్ణయించాం. వినియోగించుకోని వెకేషన్ లీవ్ బ్యాలెన్స్‌కు ప్రతిగా ఏప్రిల్‌లో ఒక పర్యాయం చెల్లింపును పొందవచ్చు. అయితే ఈ కొత్త విధానం కేవలం జీతాలు తీసుకునే ఉద్యోగులకు మాత్రమే, కాంట్రాక్టు కార్మికులకు వర్తించదు అని వెర్జ్ నివేదిక పేర్కొంది. ఉద్యోగులు శాశ్వతంగా ఇంటి నుంచి పనిచేయడానికి 2020లో మైక్రో సాఫ్ట్ అనుమతించింది. వారంలో సగభాగం స్వేచ్ఛగా ఇంటి నుంచి పని చేసుకోవడానికి అవకాశం కల్పించింది. మైక్రోసాఫ్ట్ మాత్రమే కాకుండా నెట్‌ఫ్లిక్స్, ఒరాకిల్, సేల్స్‌ఫోర్స్, లింక్డ్‌ఇన్ కూడా ఇదే తరహా పాలసీలను అందిం చనున్నట్లు సమాచారం.




# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 17:** సాను కూల అంతర్జాతీయ సంకేతా ల మధ్య దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయం ట్రేడింగ్‌ను స్తబ్దుగా ప్రారంభించిన మార్కెట్లు కాసేపటికే లాభాల్లోకి మళ్లాయి. అదేధోరణి రోజంతా కనబరచాయి. చివరికిసెన్సెక్స్ 562.75 పాయింట్లు పుంజుకొని 60,655.72 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 158.45 పాయింట్లు పెరిగి 18,053.30 పాయింట్ల వద్ద నిలిచింది. ఎల్‌అండ్‌టి, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, రిలయన్స్ ఇండ స్ట్రీస్, టిసిఎస్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, భారతీఎయిర్‌టెల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎస్‌బిఐ, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండస్ ఇండ్ బ్యాంకు, విప్రో, బజాజ్ ఫైనాన్స్, సన్‌ఫార్మా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.75 వద్ద నిలిచింది. గత కొన్ని రోజులుగా ర్యాలీ అవుతున్న ఫెడరల్ బ్యాంకు షేర్లలో మంగళవారం లాభాల స్వీకరణ కనిపించింది. దీంతో ఈ షేరు 1.10 శాతం క్షీణించి రూ.138.75 వద్ద నిలిచింది.



# 12% తగ్గిన ఎగుమతులు

**న్యూఢిల్లీ, జనవరి 17:** గతేడాది డిసెంబర్‌తో పోలిస్తే భారత్ ఎగుమతులు క్షీణించాయి. 2022 డిసెంబర్‌లో రూ.2.81 లక్షల కోట్ల విలువైన ఎగుమతులు నమోదయ్యాయి. అంతకుముందు యేడాది ఇదే నెలలో రూ.3.20 లక్షల కోట్లతో పోలిస్తే ఈసారి 12.22 శాతం పడిపోయాయి. అంత ర్జాతీయంగా భౌగోళిక రాజకీయ పరిస్థితులు, ఇతర కారణాలతో ఎగుమతులపై ప్రభావం కనబ డిందని కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. సమీక్షించిన నెలలో దిగుమతులు స్వల్పంగా 3శాతంతగ్గి రూ.4.77 లక్షల కోట్లకు చేరాయి. 2021, డిసెంబర్‌లో దిగుమతులు రూ.4.92 లక్షల కోట్లుగా ఉన్నాయి. దీంతో గత నెలలో వాణిజ్య లోటు రూ.1.95 లక్షల కోట్లకు చేరాయి. అంతకుముందు యేడాది ఇదే నెలలో వాణిజ్య లోటు రూ.1.72 లక్షల కోట్లుగా ఉన్నాయి. నవంబర్, డిసెంబర్ నెలల్లో వాణిజ్య లోటులో పెద్దగా మార్పేమీ లేదు. ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-డిసెంబర్ మధ్య కాలంలో భారత్ ఎగుమతులు 9శాతం పెరిగి రూ.27.16 లక్షల కోట్లకు చేరాయి. దిగుమతులు 24.96 శాతం ఎక్కువగా రూ.45 లక్షల కోలుగా నమోదయ్యాయి. అంతర్జాతీయంగా ప్రతికూల పరిస్థితుల మధ్య భారత్ ఎగుమతులు మెరుగ్గా నమోదయ్యాయని కేంద్ర వాణిజ్య శాఖ కార్యదర్శి సునీల్ అన్నారు.

## వాణిజ్యం


# 60వేలకు చేరువగా పసిడి

**ముంబై, జనవరి 17:** రోజురోజుకు పెరుగుతున్న బంగారం ధరలు పసిడి ప్రియులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఈ సంవత్సరం ప్రారంభం నుంచి బంగారం ధరలు పెరుగుతున్న తీరు పసిడి ప్రేమికులకు షాక్ అనే చెప్పాలి. 60వేలకు చేరువగా వెళ్తున్న బంగారం ధరలు కొనుగోలుదారులకు ఆందోళన కలిగిస్తున్నాయి. అంతర్జాతీయంగా ప్రతికూల పరిస్థితుల నేపథ్యం లో బంగారం ధరలకు రెక్కలు వచ్చాయి. అంత ర్జాతీయంగా స్పాట్ గోల్డ్ రేట్ ఔన్స్‌కు 1917 డాలర్లపైన ట్రేడ్ అవుతోంది. ఇక స్పాట్ సిల్వర్ రేటు ఔన్స్‌కు 24.36డాలర్ల వద్ద ట్రేడ వుతోంది. బంగారం, వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని తాజా పరిణామాలతో నిపుణులు అంచనా వేస్తు న్నారు. త్వరలో బంగారం ధర 60వేల కు చేరుతుందని భావిస్తున్నారు. మంగళ వారం 22 క్యారెట్ల ధర రూ.190 పెరిగింది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.52,200లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.210 మేర పెరిగి రూ.56,950గా ఉంది. గత నెలతో పోలిస్తే ఇప్పటివరకు ఏకంగా రూ.3450లుగా పెరిగింది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో కూడా బంగారం ధరలు చుక్కలను తాకు తున్నాయి. ఢిల్లీలో22 క్యారెట్ల ధర రూ.52,350గా ఉండగా, 24 క్యారెట్లు రూ.57,100గా ఉంది. అదేవిధంగా ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.52,200లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.56,950గా నమోదైంది. మొత్తంగా చూస్తే అమెరికాలో ద్రవ్యోల్బణ పరిస్థితుల కారణంగా బంగారం ధరలలో విపరీతమైన మార్పు కనిపి స్తుంది. బంగారంధరల దూకుడు ముందు ముం దు మరింత కొనసాగే అవకాశమున్నట్లుగా తెలు స్తోంది.



# 70%నికి 5జి స్మార్ట్‌ఫోన్ మార్కెట్!

**న్యూఢిల్లీ, జనవరి 17:** ప్రస్తుత యేడాది చివరి నాటికి దేశ వ్యాప్తంగా 5జి స్మార్ట్‌ఫోన్ మార్కెట్ 70శాతానికి పెరగనుందని ఓ నివేదిక తెలిపింది. అలాగే 2020 ప్రారంభం నుంచి ఇప్పటి వరకు 5జి స్మార్ట్‌ఫోన్‌ల అమ్మకాలు 13 రెట్లు పెరిగా యని వెల్లడించింది. ప్రముఖ సైబర్‌మీడియా రీసెర్చ్ (సిఎంఆర్)కు చెందిన మేనకా కుమారి అన్నారు. 2020లో కేవలం 4శాతంగా ఉన్న 5జి మార్కెట్ వాటా ఈ యేడాది చివర్లో 45శాతం కంటే ఎక్కువగా ఉండనుందని సిఎంఆర్ నివేదిక అభిప్రాయపడింది. గతేడాది దాదాపు 100 వరకు 5జి స్మార్ట్‌ఫోన్ మోడళ్లు దేశీయ మార్కెట్లో విడుదలయ్యాయి. ఇదే క్రమంలో 2023లో విడుదల కానున్న కొత్త స్మార్ట్‌ఫోన్‌లలో సుమారు 75శాతం 5జి సామర్థ్యం కలిగినవే ఉంటాయని నివేదిక అంచనా వేస్తోంది. గతేడాది విడుదలైన వాటిలో అత్యధికంగా శాంసంగ్, వన్‌ప్లస్, వివో బ్రాండ్లు ఉండగా, సరసమైన ధరల విభాగంలో షావోమీ, రియల్‌మీ బ్రాండ్లు ఉన్నాయి. ఈ నేపథ్యంలో వినియోగదారుల నుంచి పెరుగుతున్న డిమాండ్, టెలికం కంపెనీల దూకుడుతో 5జి స్మార్ట్‌ఫోన్ వాటా గణనీయంగా పెరుగుతుందని సిఎంఆర్‌కు చెందిన శిప్రా సిన్హా అన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.